ninadam.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

ఆదివారం, ఆగస్టు 17, 2025 | సంపుటి - 21 | సంచిక 333 | వెల - 7 | పేజీలు - 12 - 8

Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam




### అలాస్కా వేదికగా
## అగ్రదేశాల భేటీ

సరదాగా మాట్లాడుకున్న ట్రంప్,పుతిన్

సైనిక దర్పంతో ప్రదర్శించిన ట్రంప్

ఉక్రెయిన్ యుద్ధాన్ని ముగించడమే లక్ష్యంగా రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో భేటీ అయ్యారు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్. అలాస్కా వేదికగా జరిగిన ఈ అరుదైన సమావేశం యావత్ ప్రపంచం దృష్టిని ఆకర్షించింది. ఇద్దరు నేతల వాగ్దాటి దృష్ట్యా ఈ భేటీ వాడీవేడిగా సాగుతుందని అంతా భావించారు. కానీ, అందుకు భిన్నంగా ట్రంప్-పుతిన్ చాలా ఆత్మీయంగా కన్పించారు. ఈ సందర్భంగా అమెరికా అధ్యక్షుడి 'పవర్ ప్లే' చూసి పుతిన్ ఒకింత ఆశ్చర్యానికి లోనయ్యారు.

6 వివరాలు

### సరోగసి పేరుతో
## శిశు విక్రయాలు

పేద మహిళలకు డబ్బులు ఆశ చూపి పిల్లల సేకరణ

డాక్టర్ నమ్రత నేరాంగీకార పత్రంలో పోలీసులు వెల్లడి




దేశ వ్యాప్తంగా కలకలం సృష్టించిన సృష్టి ఫెర్టిలిటీ- సెంటర్ కేసుకు సంబంధించి కీలక పరిణామం చోటుచేసుకుంది. డాక్టర్ నమ్రత నేరం అంగీకరించినట్లు కన్ఫెషన్ రిపోర్ట్‌లో పోలీసులు పేర్కొన్నారు. సికింద్రాబాద్ సృష్టి ఫెర్టిలిటీ కేసులో పోలీసుల దర్యాప్తు కొనసాగుతోంది. ఈ కేసులో నిందితురాలు డాక్టర్ నమ్రత నేరాంగీకార పత్రంలో కీలక అంశాలు నమోదు చేశారు. నమ్రత నేరాన్ని అంగీకరించినట్లు- పోలీసులు పేర్కొన్నారు. నేరాంగీకార పత్రంలోని వివరాల ప్రకారం.. విజయవాడ, సికింద్రాబాద్, విశాఖలో ఫెర్టిలిటీ- సెంటర్లు నడిపారు.

6 వివరాలు

### కంగనా రనౌత్
## ద్విపాత్రాభినయం

అటురాజకీయం ..ఇటు సినిమా రంగం

ఆడవారి నెలసరి బాధలపై హాట్ కామెంట్స్



నటి, ఎంపి కంగనా రనౌత్ ఏ విషయంలో అయినా ముక్కుసూటిగా ఉంటారు. ఎంపిగా ఆమె హిమాచల్ మండి నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. నెలసరి సమయంలో ఉండే బాధ, ఇబ్బందులు సామాన్య మహిళలకే కాదు.. సెలబ్రిటీలకు తప్పవన్నారు నటి, ఎంపీ కంగనా రనౌత్. వారు కూడా ఈ సమస్యలకు అతీతం కాదన్నారు. సినీరంగం నుంచి రాజకీయ రంగ ప్రవేశం చేసిన కంగనా తాజాగా ఈ రెండు రంగాలను పోలుస్తూ మహిళగా తాను ఎదుర్కొంటున్న సమస్యను పంచుకున్నారు.

6 వివరాలు

### యువతకు వల వేసిన
## బీహార్ సీఎం

కోటి ఉద్యోగాల ఆశ చూపెడుతూ ప్రకటన

మరోమారు అధికారమే లక్ష్యంగా కొత్త ఎత్తుగడ



2 వివరాలు

బీహార్ సీఎం నితీష్‌కుమార్‌శనివారం బీహార్‌లోని కోటి మంది యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించనున్నట్లు ప్రకటించారు. ఆ రాష్ట్రంలోని పరిశ్రమలను ప్రోత్సహించడానికి, యువత భవిష్యత్తు భద్రత కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ఆర్థిక ప్యాకేజీని నిర్ణయించినట్లు- నితీష్‌కుమార్ తెలిపారు.

## 321 పాక్ వరద మృతులు



2

**లాహోర్, నినాదం:**

పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌ల్లోని పలు ప్రాంతాల్లో వరదలకు మృతి చెందిన వారి సంఖ్య 321కు చేరుకుంది. ఈ విషయాన్నిఅక్కడి అధికారులు వెల్లడిరచారు. గల్లంతయిన వారి కోసం గాలిస్తున్నారు. గత మూడు రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి.

# భారీ వర్షాలతో అప్రమత్తం

- వాగులు వంకలు పొంగే ప్రమాదం ఉంది
- కలెక్టర్లు క్షేత్రస్థాయికి వెళ్లి సమాచారం సేకరించాలి
- సహాయ బృందాలతో సమన్వయం చేసుకోవాలి
- అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశం
- తెలంగాణకు భారీ వర్షసూచన
- ఆదిలాబాద్ జిల్లాలో దంచికొడుతున్న వానలు
- సింగూరు గేట్లు ఎత్తడంతో మూసుకున్న వనదుర్గామాత ఆలయం

2



**హైదరాబాద్,ఆగస్టు16(నినాదం):**

తెలంగాణ రాష్ట్రంలోని నాలుగు జిల్లాలకు భారత వాతావరణ విభాగం ఐఎండీ రెడ్ అలెర్ట్ జారీ చేసింది. అతి భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. తెలంగాణలో భారీవర్షాలు కురుస్తున్నాయి. వారం రోజులుగా కురిసిన వర్షాలకు వాగులు.. వంకలు పొంగి ప్రవహిస్తున్నాయి. భారీ వర్షాల నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు, సిబ్బంది మరింత అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశించారు. వాతావరణ శాఖ సమాచారం ప్రకారం.. జగిత్యాల మినహా 15 జిల్లాల్లో అధిక వర్షపాతం, మిగతా జిల్లాల్లో సాధారణ వర్షపాతం నమోదైందని సీఎం తెలిపారు. నిజామాబాద్, సంగారెడ్డి, మెదక్, వికారాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందనే వాతావరణ శాఖ సూచనల నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం ఉదయం ఉన్నతాధికారులతో మాట్లాడారు. వర్షాల ప్రభావం ఎక్కువగా ఉండే జిల్లాల్లో ఎస్‌డీఆర్‌ఎఫ్, ఎన్‌డీఆర్‌ఎఫ్ బృందాలను ముందుగానే మోహరించామని, వారు కలెక్టర్లతో సమన్వయం చేసుకుంటూ సహాయక చర్యలు చేపడతారని సీఎం తెలిపారు.

## వర్ష నష్టాలు జరక్కుండా చూడండి

- కల్వర్టుల, కాజ్‌వేల వద్ద అప్రమత్తం
- ఆర్ అండ్ బి అధికారులకు సూచన
- అధికారులతో సమీక్షించిన మంత్రి కోమటిరెడ్డి

2



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలంలో ప్రవహిస్తున్న వాగు..

### ఉద్యమకారులు అనుకొనే వాళ్లకు
## వేలకోట్లు ఎక్కడివి?

- అసలైన ఉద్యమకారులు తాము ఉద్యమకారులమని చెప్పుకోలే
- కొందరు గాలి ప్రణాళికలతో దేశాన్ని ఏలాలని చూశారు
- వ్యక్తిగత కక్షలకోసం రాజకీయాలు వాడుకునే స్థాయిలో లేను
- అందెశ్రీ హసిత భాష్యాలు పుస్తక ఆవిష్కరణలో సిఎం రేవంత్

2 వివరాలు

### నక్సల్స్‌తో చర్చలు జరిపి
## మీరేం సాధించారు

- తూపాకీపట్టి అమాయకులను చంపుతుంటే చూస్తూ ఊర్కోవాలా
- బాక్సైట్ తవ్వకాల కోసమే 'ఆపరేషన్ కగార్' అని ప్రచారం చేయడం దుర్మార్గం
- నక్సలైట్ల ఏరివేతను కొనసాగిస్తాం
- 2026 మార్చినాటికి నక్సలిజాన్ని నిర్మూలించి తీరుతాం
- నక్సల్స్ చేతిలో బలైన ఏబీవీపీ విద్యార్థులకు నివాళి అర్పించిన బండి సంజయ్
- కరీంనగర్ లో నక్సల్స్ నరమేధంమేధోమథనం' చర్చలో పాల్గొన్న కేంద్ర మంత్రి



### గ్రామ స్వరాజ్య స్థాపనకు తపించిన క్రుషీవలుడు

- ప్రజాస్వామ్య ఫలాలను పేదలకు అందించిన మహనీయుడు వాజ్ పేయి
- ప్రతిపక్షమంటే ప్రజల పక్షమని నిరూపించిన గొప్ప నేత
- వాజ్ పేయి బాటలో నడుస్తూ భారత్ ను 'విశ్వగురు గా తీర్చిదిద్దుతున్న మోదీ
- వాజ్‌పేయి వర్ధంతి సందర్భంగా నివాళి అర్పించిన సంజయ్

2లో..

## పోలవరంను కూలవరం అనగలరా?

అక్కడో నీతి..ఇక్కడో నీతా

కాళేశ్వరంను ఎందుకు రిపేర్ చేయరు

బిజెపి, కాంగ్రెస్‌ల తీరుపై మండిపడ్డ కెటిఆర్



### స్థానిక పాలనకు
# ఎన్నికల గ్రహణం

**గడువు ముగిసి ఏడాదిన్నర దాటినా పట్టింపు కరువు**

## నిర్వహణపై ప్రభుత్వం ఉదాసీనత

- ప్రజాస్వామ్య వ్యవస్థకు ప్రమాదం
- పడకేసిన పారిశుద్ధ్యం పనులు,
- లోపించిన మౌళిక సదుపాయాలు
- అభివృద్ధికి నోచుకోని గ్రామాలు, పట్టణాలు

2లో..

స్థానిక సంస్థల నాయకుల పదవీ కాలం 2024 జనవరిలో పూర్తయింది. నేటికి ఏడాదిన్నర గడచినా వాటికి ఎన్నికలు నిర్వహించక పోవడం విడ్డూరంగా ఉంది. స్థానిక సంస్థలపై ఉదాసీన వైఖరి అవలంభించడంతో వాటి పరిస్థితి అగమ్యగోచరంగా తయారైంది. ఇలా బాధ్యతగల ప్రభుత్వాలే ఇలాంటి వైఖరి ప్రదర్శిస్తే వాటి భవిష్యత్తు ఏంటని స్థానిక నాయకుల్లో, ప్రజల్లో ఆందోళన కలుగుతోంది.

**కరీంనగర్ బ్యూరో, ఆగస్టు16(నినాదం) :**

స్థానిక సంస్థల అభివ ద్దే ప్రజాస్వామ్య వ్యవస్థకు పట్టుకొమ్మలు. వాటికి స్వయం ప్రతిపత్తి కల్పించినపుడే ప్రజాస్వామ్యం విజయవంతం అవుతుందని గాంధీ మహాత్ముడు ఏనాడో చెప్పారు. అందుకే స్థానిక సంస్థలకు పూర్తి అధికారాలు కల్పిస్తూ 1992లో రాజ్యాంగాన్ని సవరణ చేసి సవరణ 73 ప్రకారం పంచాయతీ రాజ్, సవరణ 74 ప్రకారం మున్సిపల్ వ్యవస్థకు అధికారాలను కట్టబెడుతూ స్వయం ప్రతిపత్తి కల్పించారు. దీని ప్రకారం స్థానిక పరిపాలనలో ఏ ఇతర నాయకుల ప్రమేయం ఉండకుండా స్థానిక అభివ ద్ధిలో పూర్తి అధికారాలు వారికే ఉంటాయి. అంతే కాకుండా ▸▸తరువాయి2లో..






## లాపతా ఓట్ అంటూ రాహుల్ పోస్ట్

- నిమిషం నిడివితో ఎక్స్‌లో వీడియో
- నేటినుంచి బీహార్‌లో ఓట్ అధికార్ యాత్ర
- సెప్టెంబర్ 1 వరకు బీహార్ అంతటా రాహుల్ పర్యటన

ఓట్ చోరీకి పాల్పడుతోందంటూ ఎన్నికల కమిషన్‌పై వరుస విమర్శలు గుప్పిస్తున్న కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ మరోసారి ఓట్ల చౌర్యంపై వ్యంగ్యాస్త్రాల్రు సంధించారు. హాస్యం, వ్యంగ్యం మేళవించిన స్పూఫ్ వీడియోను శనివారంనాడు సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

2లో..

## రాహుల్ విమర్శలకు స్పందించనున్న ఈసీ

మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించే ఛాన్స్

రాహుల్ విమర్శలకు చెక్ పెట్టేందుకు కేంద్ర ఎన్నికల సంఘం సిద్ధం అవుతోంది. కర్ణాటక, బిహార్ సహా దేశంలో అనేక చోట్ల ఓటర్ల జాబితాలో అవకతవకలు జరిగాయంటూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సహా విపక్ష నేతలు ఎన్నికల సంఘాన్ని లక్ష్యంగా చేసుకున్న విషయం తెలిసిందే. ఈ విమర్శలకు చెక్ పెట్టేందుకు ఈసీ సిద్ధమైనట్లు- తెలుస్తోంది. ఓట్ల చోరీ ఆరోపణల వేళ.. ఆదివారం సమావేశం నిర్వహించనున్నట్లు- సమాచారం.

2లో..



# యువతకు వల వేసిన బీహార్ సిఎం

**పాట్నా, నినాదం:**

బీహార్‌లో త్వరలోనే అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్నాయి. ఈసారి కూడా తానే ముఖ్యమంత్రి అవ్వాలని, తమ పార్టీనే మరోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు-చేయాలని నితీష్‌కుమార్ ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నారు. ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ఇప్పటికే కొన్ని కీలక హామీను ఆయన ప్రకటించారు. తాజాగా ఆయన శనివారం బీహార్‌లోని కోటి మంది యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించనున్నట్లు ప్రకటించారు. ఆ రాష్ట్రంలోని పరిశ్రమలను ప్రోత్సహించడానికి, యువత భవిష్యత్తు భద్రత కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ఆర్థిక ప్యాకేజీని నిర్ణయించినట్లు- నితీష్‌కుమార్ తెలిపారు. ఈ మేరకు ఆయన శనివారం ఎక్స్‌లో పోస్టు చేశారు. ఆయన 2020లో ఇచ్చిన ఏడు హామీల్లో.. యువతకు ఉపాధి కల్పించడం కూడా ఉంది. గతంలో 50 లక్షల మంది యువతకు ఉపాధి కల్పిస్తామని, ప్రభుత్వ ఉద్యోగాలు అందిస్తామని ఇచ్చిన హామీని తమ ప్రభుత్వం నెరవేర్చిందని నితీష్ ఈ సందర్భంగా ప్రస్తావించారు. 'మేము మరోసారి అధికారంలోకి వస్తే.. కోటి మందికి ఉద్యోగాలు, ఉపాధిని కల్పించాలని లక్ష్యంగా పెట్టు-కున్నాం. రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటు-కు, స్వయం ఉపాధి పొందేవారికి ప్రభుత్వం వివిధ సౌకర్యాలను అందించడం ద్వారా ప్రోత్సహిస్తుంది. అలాగే కొత్తగా పరిశ్రమలు స్థాపించడానికి, ప్రైవేట్ రంగాలను ప్రోత్సహించడానికి ప్రత్యేక ఆర్థిక ప్యాకేజీని అందివ్వడం జరుగుతుంది. ప్రత్యేకించి పరిశ్రమలను ప్రోత్సహించడానికి వాటి కందించే మూలధన సబ్సిడీ, వడ్డీ సబ్సిడీ, జిఎస్‌టి కోసం అందించే ప్రోత్సాహక మొత్తాన్ని రెట్టింపు చేస్తాం. పరిశ్రమల స్థాపనకు అన్ని జిల్లాల్లో భూమిని అందిస్తాం. అలాగే ఎక్కువ మందికి ఉపాధి కల్పించే పరిశ్రమలకు భూమిని ఉచితంగా అందిస్తాం అని నితీష్ కుమార్ తెలిపారు. బీహార్ యువత ఎంతో నైపుణ్యం కలిగినవారు. వారికి ఉపాధి అవకాశాలు కల్పించడం.. వారి భవిష్యత్తు భద్రత కోసం చర్యలు తీసుకోవడం అవసరం అని నితీష్ కుమార్ పేర్కొన్నారు.

# 321 పాక్ వరద మృతులు

**మొదటిపేజీ తరువాయి**

ఆకస్మిక వరదల కారణంగా రెండు రోజుల్లోనే 321 మంది మరణించినట్లు- అధికారులు వెల్లడిరచారు. ఖైబర్‌పఖ్తుంఖ్వా ప్రావిన్స్‌లోనే 307 మంది చనిపోయినట్లు- ఆ రాష్ట్ర విపత్తు నిర్వహణ విభాగం పేర్కొంది. ఖైబర్‌పఖ్తుంఖ్వా ప్రావిన్స్‌లోని లోయర్ దిర్, బజౌర్, అబోటాబాద్, జబ్రారీతో సహా పలు ప్రాంతాల్లో ఆకస్మిక వరదలు, కొండచరియలు విరిగిపడటంతో భారీ విధ్వంసం చోటు-చేసుకుంది. వరదల కారణంగా పదుల సంఖ్యలో భవనాలు, పాఠశాలలు దెబ్బతిన్నాయి. పలు వంతెనలు కూడా కొట్టు-కుపోయాయి. అనేక రహదారులు జలదిగ్బంధమయ్యాయి. వరదల్లో అనేక మంది గల్లంతైనట్లు- అధికారులు వెల్లడిరచారు. వీరికోసం ముమ్మర గాలింపు చేపట్టారు. శిథిలాల కింద చిక్కుకున్న వారిని వెలికి తీసేందుకు దాదాపు 2వేల మందితో ఆపరేషన్ కొనసాగుతున్నట్లు- అధికారులు వెల్లడిరచారు. మరోవైపు పాక్‌లోని మరిన్ని ప్రాంతాలకు భారీ వర్ష ముప్పు ఉన్నట్లు- స్థానిక వాతావరణ విభాగం హెచ్చరికలు జారీ చేసింది.

# లాపతా ఓట్... రాహుల్ పోస్ట్

**న్యూఢిల్లీ/పాట్నా, నినాదం:**

ఓట్ చోరీకి పాల్పడుతోందంటూ ఎన్నికల కమిషన్‌పై వరుస విమర్శలు గుప్పిస్తున్న కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ మరోసారి ఓట్ల చౌర్యంపై వ్యంగ్యాస్త్రాలు సంధించారు. హాస్యం, వ్యంగ్యం మేళవించిన స్పూఫ్ వీడియోను శనివారంనాడు సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ఎన్నికల సంఘం బీహార్‌లో చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణకు వ్యతిరేకంగా, ప్రజల ఓటు- హక్కుపై జరుగుతున్న దాడికి వ్యతిరేకంగా లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ ఆదివారం 'ఓటు- అధికార్ యాత్ర'ను చేపట్టనున్నట్లు కాంగ్రెస్ సీనియర్ నేత అఖిలేష్ ప్రసాద్ సింగ్ తెలిపారు. ఆయన శనివారం పాట్నాలో జరిగిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. బీహార్‌లో ఓటు- అధికార్ యాత్రను ససారం నుంచి రాహుల్ గాంధీ ప్రారంభించనున్నారు. ఈ యాత్ర బహుశా సెప్టెంబర్ 1న ముగియనుంది. ఈ యాత్ర ముగిసేవరకు రాహుల్ రాష్ట్రంలోనే ఉండనున్నారు. ఈ యాత్ర కోసం ముందుగానే అనుమతులు తీసుకున్నాము. ఈ యాత్ర రాష్ట్రంలోని 25 జిల్లాలను కవర్ చేస్తుంది. ఆగస్టు 20, 25, 31 తేదీల్లో యాత్రకు విరామం. సెప్టెంబర్ 1 పాట్నాలో జరిగే ర్యాలీతో ఈ యాత్ర ముగుస్తుంది. ఈ యాత్రలో బీహార్ అసెంబ్లీ ప్రతిపక్షనేత తేజస్వియాదవ్ పాల్గొంటారు. మీ ఓటు- చోరీ అయితే మీ ప్రాథమిక హక్కు చోరీ అయినట్లే అని పేర్కొన్నారు.

# రాహుల్ విమర్శలకు స్పందించనున్న ఇసి

రాహుల్ విమర్శలకు చెక్ పెట్టేందుకు కేంద్ర ఎన్నికల సంఘం సిద్ధం అవుతోంది. కర్ణాటక, బిహార్ సహా దేశంలో అనేక చోట్ల ఓటర్ల జాబితాలో అవకతవకలు జరిగాయంటూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సహా విపక్ష నేతలు ఎన్నికల సంఘాన్ని లక్ష్యంగా చేసుకున్న విషయం తెలిసిందే. ఈ విమర్శలకు చెక్ పెట్టేందుకు ఈసీ సిద్ధమైనట్లు- తెలుస్తోంది. ఓట్ల చోరీ ఆరోపణల వేళ.. ఆదివారం సమావేశం నిర్వహించనున్నట్లు- సమాచారం. బిహార్‌లో రాహుల్ గాంధీ 'ఓటు- అధికార యాత్ర'ను ప్రారంభించనున్న రోజే ఈ సమావేశం ఏర్పాటుకు ముందుకు రావడం గమనార్హం. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించే సమయంలో తప్ప.. ఇతర అంశాలపై ఎన్నికల సంఘం అధికారికంగా విలేకరుల సమావేశం నిర్వహించడం చాలా అరుదు. ఆదివారం నిర్వహించనున్న మీడియా సమావేశం వెనుక అసలు కారణాన్ని వెల్లడిరచనప్పటికీ.. కొంతకాలంగా ఈసీపై వెల్లువెత్తుతున్న ఆరోపణలకు సంబంధించినదని అధికారులు తెలిపారు. ప్రతిపక్షాలు 'ఓటు- చోరీ' అనే పదాన్ని పదే పదే వినియోగించడాన్ని ఈసీ ఇప్పటికే తప్పుపట్టింది. తప్పుడు కథనాలకు కారణమయ్యే ప్రచారాన్ని చేసే బదులు ఆధారాలు చూపించాలని పేర్కొంది.

# పోలవరంను కూలవరం అనగలరా?

**హైదరాబాద్, నినాదం:**

కాళేశ్వరం ప్రాజెక్టుకు ఒక నీతి.. పోలవరం ప్రాజెక్టుకు మరో నీతా? అని బిఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ప్రశ్నించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ఆయన పలు ప్రశ్నలు సంధించారు. ఎన్నికల వేళ అనుమానాస్పదంగా కుంగిన మేడిగడ్డ పిల్లర్లపై విమర్శలు చేస్తున్నారు. 24 గంటల్లో భాజపా నేతలు ఎన్డీఎస్ఏను దించి భారత రాష్ట్ర సమితిపై బురదజల్లారు. కొట్టుకుపోయిన పోలవరం కాఫర్ డ్యామ్‌పై భాజపా నేతలు మౌనంగా ఉన్నారు. పోలవరం కాఫర్ డ్యామ్ రెండోసారి కొట్టుకుపోయినా ఎన్డీఎస్ఏకు కనిపించట్లేదా అని ప్రశ్నించారు. మేడిగడ్డలో 2 పిల్లర్లకు పగుళ్లు వస్తే కూలేశ్వరం అని విమర్శిస్తున్నారు. కాంగ్రెస్, భాజపా నేతలకు పోలవరాన్ని కూలవరం అనే ధైర్యం ఉందా అని కేటీఆర్ ప్రశ్నంచారు.జాతీయ హోదా ఇచ్చి మరీ.. సాక్షాత్తూ ఎన్డీఏ ప్రభుత్వం నిర్మిస్తున్న పోలవరం కాఫర్ డ్యామ్, రెండో సారి కొట్టుకుపోయినా ఎన్డీఎస్ఏకు కనిపించడం లేదా అని కేటీఆర్ ప్రశ్నించారు. కాళేశ్వరంలోని మేడిగడ్డలో రెండు పిల్లర్లకు పగుళ్లు వస్తే కూలేశ్వరం అని కారుకూతలు కూసిన కాంగ్రెస్, బీజేపీ నేతలకు 'పోలవరంను.. కూలవరం' అనే దమ్ము ధైర్యం ఉందా..? అని అడిగారు.తెలంగాణకు వరప్రదాయిని అయిన కాళేశ్వరం ప్రాజెక్టుకు ఒక నీతి.. పోలవరం ప్రాజెక్టుకు మరో నీతా..? అని ప్రశ్నించారు. ఏకంగా 10 అడుగుల వెడల్పు.. 7 నుంచి 8 అడుగుల లోతుకు కుంగిన పోలవరం కాఫర్ డ్యామ్‌ను గుట్టుచప్పుడు కాకుండా ఏపీలో యుద్ధప్రాతిపదికన రిపేర్ చేస్తుంటే.. తెలంగాణలో మాత్రం 20 నెలలు కావస్తున్నా మేడిగడ్డ బ్యారేజీ వద్ద తట్టెడు సిమెంట్‌కు దిక్కులేకపోవడానికి ప్రధాన కారణం ముఖ్యమంత్రి మూర్ఖత్వమే అని కేటీఆర్ మండిపడ్డారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలు సాగిస్తున్న మూకుమ్మడి కుట్రలను కాలరాస్తాం.. జీవనాడి అయిన కాళేశ్వరం ప్రాజెక్టును కంటికి రెప్పలా కాపాడుకుంటాం అని కేటీఆర్ స్పష్టం చేశారు.

# ఉద్యమకారులనుకనే వాళ్లకు వేలకోట్లు ఎక్కడివి?

**హైదరాబాద్, నినాదం:**

తెలంగాణ ఉద్యమంలో ఆనాటి నుంచినేటి వరకు ...అసలైన ఉద్యమకారులు ఎవరు కూడా తాము ఉద్యమకారుణ్ణి అని చెప్పుకోలేదని, కొద్ది మంది ఉద్యమకారులని చెప్పుకునే వాళ్లకి టీవీలు, పేపర్లు, వేల కోట్లు ఎక్కడి నుంచి వచ్చాయో తనకు అర్థం కావడం లేదని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. కొందరు గాలికి అనుకూలంగా ప్రణాళికలు వేసుకుని, దేశానికి నాయకత్వం వహించాలనే దురాశతో తెలంగాణ పేరు, పేగు బంధాన్ని తెంచుకున్నారని పరోక్షంగా కెసిఆర్‌ను ఉద్దేశించి అన్నారు. తాను ఎవరిని కూడా శత్రువుగా చూడనని, తాను శత్రువుగా చూడాలంటే వాళ్లకు స్థాయి ఉండాలని అన్నారు. 2040 వరకు క్రియాశీలక రాజకీయాల్లో ఉంటానని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రముఖ కవి అందేశ్రీ రచించిన హసిత భాష్పాలు పుస్తకాన్ని సీఎం రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ సమాజం కవులకు, పోరాటానికి స్ఫూర్తినిచ్చిన గడ్డ అని అన్నారు. ఉద్యమంలో ప్రజలకు స్ఫూర్తిగా గూడ అంజన్న, దాశరథి, కాళోజీ, అందెశ్రీ, గద్దర్, గోరెటి వెంకన్న లాంటి కవులు నిలిచారని గుర్తు చేశారు. తనపై తనకు సంపూర్ణ నమ్మకం కలిగించి, కార్యోన్ముకిన్ని చేసి యుద్ధ రంగానికి సిద్ధం చేసిన వ్యక్తి శ్రీకృష్ణుడు అని అన్నారు. తాను కొంచెం ఓపెన్‌గా మాట్లాడు తానని, ఎక్కువ టైమ్ రాజకీయ కార్యక్రమాలకు ఇస్తానని, ఎందుకుంటే అక్కడ తాము మాట్లాడేదే ఫైనల్ ఉంటుందని అన్నారు. అందాల పోటీల్లపుడు 109 దేశాల సుందరీమణులతో జయ జయహే తెలంగాణ పాటను పాడిరచామని, వాళ్లను తెలంగాణ తల్లి ముందు మొకరించామని అన్నారు. తాను కర్మ సిద్ధాంతాన్ని నమ్ముతానన్న సీఎం రేవంత్.. ఎవడి పాపాలకు వాడే బలైపోతారని చెప్పారు. .తనకు అన్ని చట్ట సభల్లో పనిచేసిన అనుభవం ఉందన్నారు. అద్దాల మేడలు అభివృద్ధి కాదని.. సంక్షేమ పథకాలు ప్రతి పేదవాడికి చేరినప్పుడే అసలైన విజయం అని అన్నారు. నిజమైన ఉద్యమకారులెవరూ ఉద్యమకారుడినని చెప్పుకోరని..సర్వం కోల్పోయినా లక్ష్యం వైపు వెళ్తారని చెప్పారు రేవంత్. ఉద్యమకారులని



చెప్పుకునే వాళ్లకు అన్ని వేల కోట్లు- ఎలా వచ్చాయని ప్రశ్నించారు. తెలంగాణతో పేగు బంధం,పేరు బంధం అన్ని తెంచుకున్నారని విమర్శించారు. దేశానికి నాయకత్వం వహించాలనే దురాశతో అన్నీ కోల్పోయారని అన్నారు.

# వర్ష నష్టాలు జరక్కుండా చూడండి


హైదరాబాద్ : తెలంగాణ వ్యాప్తంగా మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయన్న వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో ఆర్‌అండ్‌బీ అధికారులు అప్రమత్తంగా ఉండాలని రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆదేశించారు. అధిక వర్షాలు, వరదల వల్ల దెబ్బతిన్న రోడ్లు, కల్వర్టులు, వంతెనల వివరాలపై ప్రభుత్వ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్, ఇతర ఉన్నతాధికారులతో మంత్రి సమీక్షించారు. వరద ప్రవాహాలకు రాష్ట్ర వ్యాప్తంగా 454 చోట్ల ఆర్ అండ్ బీ రోడ్లు దెబ్బతిన్నాయని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. 629 కిలో మీటర్ల రోడ్డు దెబ్బతిన్నట్లు- అధికారులు నివేదిక ఇచ్చినట్లు- చెప్పారు. రోడ్ల మరమ్మత్తులపై పనులు ప్రారంభించినట్లు- పేర్కొన్నారు. గత ప్రభుత్వం వేసిన నాణ్యతా రహిత రోడ్ల వల్లే ఇలాంటి పరిస్థితులు ఏర్పాడ్డాయని ఆరోపించారు. భారీ వర్షాల కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన రోడ్ల డ్యామేజీపై అధికారులతో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు..భారీ వర్షాల కారణంగా 22 చోట్ల రోడ్లు తెగిపోతే వెంటనే 4 చోట్ల తాత్కాలిక పునరుద్ధరణ చేసినట్లు- మంత్రి వెంకట్ రెడ్డి చెప్పుకొచ్చారు.

# భారీ వర్షాలతో అప్రమత్తం

వాగులు, వంకలు పొంగే ప్రమాదం ఉన్నందున జిల్లా అధికారులు అప్రమత్తంగా ఉండాలని, లోతట్టు- ప్రాంతాల్లోని కుటుంబాలను సహాయక శిబిరాలకు తరలించాలని సీఎం ఆదేశించారు. నీటి పారుదల శాఖ అధికారులు, సిబ్బంది రిజర్వాయర్లు, చెరువులు, కుంటల నీటి మట్టాన్ని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ నీటి విడుదలపై ముందుగానే కలెక్టర్లు, క్షేత్ర స్థాయి సిబ్బందికి సమాచారం ఇవ్వాలని పేర్కొన్నారు. పూర్తిగా నిండిన చెరువులు, రిజర్వాయర్ల వద్ద ఇసుక బస్తాలను ముందుగానే సిద్ధంగా ఉంచాలని సీఎం ఆదేశించారు. రోడ్లపై నీరు నిలిచిన ప్రాంతాల్లో, లోలెవల్ బ్రిడ్జిలు, కాజ్‌వేలపై నుంచి రాకపోకలు పూర్తిగా నిషేధించాలని.... పోలీసులు, రెవెన్యూ అధికారులు వాటి సమీపంలో బారికేడ్లు ఏర్పాటు- చేసి పర్యవేక్షణ చేయాలన్నారు. నిరంతరాయంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో వర్షపు నీరు నిల్వ ఉండి దోమలు, ఇతర క్రిమికీటకాలు విజృంభించి అంటు-వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉన్నందున నగర, పురపాలక, గ్రామ పారిశుద్ధ్య సిబ్బంది ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య పనులు చేపట్టాలని సీఎం ఆదేశించారు. వైద్యారోగ్య శాఖ తగినంత మందులు అందుబాటు-లో ఉంచుకోవాలని... అవసరమైన చోట్ల వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని సీఎం సూచించారు.

# స్థానిక పాలనకు ఎన్నికల గ్రహణం





పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ లో పేరుకుపోయిన డ్రయినేజి

**మొదటిపేజీ తరువాయి**

ఈ చట్టం ప్రకారం ప్రజాప్రతినిధుల పదవీ కాలం పూర్తయినా, లేదా ఖాళీ అయినా 6 నెలల్లోపు ఎన్నికలు నిర్వహించి సీట్లను భర్తీ చేయాలి. ఏదైనా విపత్తులు ఎదురైతే తప్ప సాదారణ సమయంలో తప్పనిసరి ఎన్నికలు నిర్వహించాలి. కాని ప్రస్తుత ప్రభుత్వాలు వాటి పట్ల ఉదాసీన వైఖరి అవలంభిస్తున్నాయి.

**మౌళిక సదుపాయాలు లేక ప్రజల ఇబ్బందులు..**

స్థానికంగా నాయకుల పదవులు పూర్తి కావడంతో సర్పంచ్‌లు,ఎంపీటీసీలు, ఎంపీపీలు, జెడ్పీటీసీలు,జెడ్పీచైర్మన్‌ల సీట్లు ఖాళీగా ఉన్నాయి.దీంతో స్థానిక పరిపాలన పూర్తిగా పడకేసినట్లయింది.ఇక్కడి పరిపాలనా బాధ్యతలన్నీ పూర్తిగా అధికారుల చేతుల్లోకి వెళ్లిపోయాయి.ఇక వారిని అడిగే వారు లేక గ్రామాల్లో, పట్టణాల్లో మౌళిక సదుపాయాల కల్పన,పారిశుద్ధ్యం పనులు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా మారాయి.అంతే కాకుండా ప్రస్తుతం వర్షాకాలం కావడంతో మురుగు నీరు రోడ్లపై పారడం, డ్రైనేజీ సమస్య,వీధి దీపాలు సరిగా నిర్వహణ లేకపోవడం, అంటు వ్యాధులు ప్రభలడం లాంటివి ప్రమాద కరంగా మారిపోయాయి.

**పట్టించుకోని అధికారులు..**

స్థానికంగా ప్రజాప్రతినిధులు లేకపోవడంతో అడిగేవారు లేరని అధికారులు సైతం ప్రజల సమస్యలను పూర్తి స్థాయిలో పట్టించుకోవడం లేదు. చాలా గ్రామాల్లో వీధి దీపాలు వెలగడం లేదు ప్రజలు చీకట్లో జీవనం కొనసాగిస్తున్నారు. అలాగే రోజు వారి నీటి సౌకర్యం గ్రామాల్లో తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోంది. అంతే కాకుండా వర్షాకాలం కావడంతో మురుగు నీరు రోడ్లపైనే పారుతోంది.బ్లీచింగ్ పౌడర్ చల్లడం, ఫాగింగ్ నిర్వహణ.. ఇలా మౌళిక సౌకర్యాలు కరువయ్యాయని ప్రజలు వాపోతున్నారు. ఇక అధికారులు వాటి నిర్వహణ తూ. తూ.. మంత్రంగా కొనసాగించడంతో సామాన్య ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

**అభివృద్ధికి ఆటంకం..**

స్థానికంగా ప్రజాప్రతినిధులు లేకపోవడంతో గ్రామాల్లో, పట్టణాల్లో ఎలాంటి అభివ ద్ధి పనులు జరగడం లేదు. ఏదైనా గ్రామంలో అభివ ద్ధి జరగాలంటే ప్రజాప్రతినిధులు చొరవ తీసుకుని నిధుల మంజూరుకు ప్రయత్నించే వారు.రోడ్ల మరమ్మతలు, కొత్త రోడ్ల ఏర్పాటు, నీటి సౌకర్యాల ఏర్పాటు లాంటివి జరగకుండా ఎక్కడి పనులు అక్కడే ఆగిపోయాయి. పాలన అంతా అధికారుల చేతుల్లోకి వేళ్లేసరికి తాము ప్రజాస్వామ్య వ్యవస్థలోనే ఉన్నామా అన్నట్లుగా ప్రజలు ఆలోచనలో పడుతున్నారు.

**భవిష్యత్ ప్రమాదం..**

స్థానిక సంస్థలపై ప్రస్తుత ప్రభుత్వాలు ఉదాసీన వైఖరి అవలంభించడం అనేది రాబోయే రోజుల్లో ప్రజాస్వామ్య వ్యవస్థకు స్థానిక సంస్థల అభివ ద్ధికి ప్రమాదకరంగా మారనుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ప్రజాస్వామ్యం ప్రశ్నార్థకంగా మారే పరిస్థితి సైతం ఎదురవుతుందని వారు పేర్కొంటున్నారు.

# గ్రామ స్వరాజ్య స్థాపనకు తపించిన క్రుషీవలుడు

**వాజ్‌పేయి వర్ధంతి సందర్భంగా నివాళి అర్పించిన కేంద్రమంత్రి**

**కరీంనగర్, ఆగస్టు 16(నినాదం)**

ప్రజాస్వామ్య ఫలాలను అట్టడుగునున్న పేద వాడి వరకు తీసుకెళ్లాలనే శ్యామా ప్రసాద్ ముఖర్జీ, పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ఆలోచనలను, సిద్ధాంతాలను తూచ. తప్పకుండా అమలు చేసిన గొప్ప నాయకుడు, మానవతావాది, భరతమాత ముద్దుబిడ్డ వాజ్ పేయి అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కొనియాడారు. స్వార్థ ప్రయోజనాల కోసం చిల్లర రాజకీయాలు చేస్తూ ప్రభుత్వ విధానాలను గుడ్డిగా వ్యతిరేకిస్తున్న ప్రతిపక్షాలున్న ఈరోజుల్లో... అందుకు భిన్నంగా ప్రతిపక్షమంటే ప్రజల పక్షమని నిరూపిస్తూ దేశ ప్రయోజనాల విషయంలో రాజకీయాలను పక్కనపెట్టి పాలక పక్షానికి సహకరించిన చరిత్ర వాజ్ పేయిదేనని పేర్కొన్నారు. భారత మాజీ ప్రధానమంత్రి, భారత రత్న అటల్ బిహారీ వాజ్ పేయి వర్ధంతి సందర్భంగా ఈరోజు కరీంనగర్‌లోని ఎంపీ కార్యాలయంలో బీజేపీ నేతలతో కలిసి వాజ్ పేయి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం బండి సంజయ్ మీడియాకు ప్రకటన విడుదల చేశారు. నమ్మిన సిద్ధాంతం కోసం, విలువల కోసం కేంద్ర మంత్రి, ప్రధానమంత్రి వంటి అత్యున్నత పదవులనే త్రుణ ప్రాయంగా వదిలేసుకున్న మహా నాయకుడు వాజ్ పేయి అని కొనియాడారు. వాజ్ పేయి ఆలోచనలకు అనుగుణంగా నడుస్తూ భారత్ ను విశ్వగురుగా తీర్చిదిద్దుతున్న నాయకుడు ప్రధానమంత్రి నరేంద్రమోదీ అని పేర్కొన్నారు. 'ఆనాడు వాజ్ పేయి హయాంలో వీరోచిత కార్గిల్ పోరాటం చేస్తే మోదీ హయాంలో సర్జికల్ స్ట్రయిక్స్, ఆపరేషన్ సింధూర్ తో పాక్ వెన్నులో వణుకు పుట్టించారు. స్వర్ణ చతుర్భుజీతో జాతీయ రహదారుల విస్తరణకు వాజ్ పేయి నాంది పలికితే.. వాటిని పరిపూర్ణం చేసిన మహానేత మోదీ. గత పాలకుల హయాంలో లబ్దిదారులకు రూపాయి విడుదల చేస్తే అందులో 15 పైసలు మాత్రమే అందుతోందని, మిగిలిన పైసలు దళారుల చేతుల్లోకి వెళుతున్న సమయంలో జీరో బ్యాలెన్స్ తో కొట్ల పేదలకు బ్యాంకు అకౌంట్లను తెరిపించి సంక్షేమ ఫలాల నగదును దళారుల ప్రమేయం లేకుండా జమ చేస్తున్న గొప్ప నాయకుడు మోదీ అని ప్రధానిని కొనియాడారు.

# నక్సల్స్‌తో చర్చలు జరిపి మీరేం సాధించారు

**కరీంనగర్, ఆగస్టు 16(నినాదం):**

పేదరికం ఉన్నంత కాలం నక్సలిజం ఉంటుందని, ఆపరేషన్ కగార్ ను ఆపి నక్సలైట్లతో చర్చలు జరపాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మాజీ సీఎం కేసీఆర్ చెప్పడం హాస్యాస్పదమని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. నక్సలైట్లతో గతంలో చర్చలు జరిపిన కాంగ్రెస్ ఏం సాధించిందని ప్రశ్నించారు. అధికారంలో ఉన్నంత కాలం నక్సలైట్ల నిషేధం విధించిన కేసీఆర్ అధికారం పోగానే చర్చలంటూ సన్నాయి నొక్కులు నొక్కుతున్నారని మండిపడ్డారు. నక్సలైట్ల సమస్య సామాజిక కోణంగా చూడాలని మాట్లాడుతున్న పౌర హక్కులు, మానవ హక్కుల సంఘం నేతలు మాట్లాడటం సిగ్గు చేటన్నారు. నక్సలైట్ల చేతిలో వేలాది మంది అమాయక ప్రజలు చనిపోయినప్పుడు సామాజిక కోణం గుర్తుకురాలేదా? అని ప్రశ్నించారు. నక్సల్స్ దురాగతాలవల్ల దాదాపు 50 వేల మంది చనిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. దాదాపు 9 వేల మంది పోలీసులు నక్సల్స్ తూటాలకు బలయ్యారని వాపోయారు. ఆపరేషన్ కగార్ ను ఆపే ప్రసక్తే లేదని, నక్సలైట్లను ఏరిపారేసే కార్యక్రమం కొనసాగుతుందని స్పష్టం చేశారు. 2026 మార్చి నాటికి దేశంలో నక్సలిజాన్ని పూర్తిగా నిర్మూలించి 'నక్సల్ ముక్త్ భారత్' గా మార్చి తీరుతామని ఉద్ఘాటించారు. రాజకీయాల్లోకి రాకుండా ఏబీవీపీలో ఫుల్ టైమర్ గా ఉంటూ సేవలందించాలని గతంలో భావించానని, విద్యార్థి సమస్యలపై పోరాడుతున్న తనపై అనేక కేసులుండటంతోనే రాజకీయాల్లోకి వచ్చి పోరాటాలు చేయాల్సి వచ్చిందన్నారు. కరీంనగర్‌లో ఈరోజు సాయంత్రం ఏబీవీపీ కరీంనగర్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు 'నక్సల్స్ నరమేధం-మేధోమథనం' చర్చలో కేంద్ర మంత్రి బండి సంజయ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఏబీవీపీ ప్రాంత ప్రముఖ్ మాదాసి బాబూరావు, విభాగ్ ఇంఛార్జ్ అన్నల్ దాస్ మురళి, సంయుక్త కార్యదర్శి ముత్యాల రాకేశ్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా నక్సల్స్ చేతిలో బలైన ఏబీవీపీ విద్యార్థులకు నివాళి అర్పించిన బండి సంజయ్ అనంతరం చేసిన ప్రసంగం వివరాలిలా ఉన్నాయి.2026 మార్చి నాటికి నక్సలిజాన్ని నిర్మూలించి తీరుతామని ప్రియతమ ప్రధాని నరేంద్రమోదీ నాయకత్వంలో హోంమంత్రి అమిత్ షా ప్రకటించి "ఆపరేషన్ కగార్" పేరుతో ఆ దిశగా యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకుంటున్నారు. అదే సమయంలో నక్సలిజం సామాజిక సమస్య. పేదరికం ఉన్నంత కాలం నక్సలిజం ఉంటుందని, నక్సల్స్ తో చర్చలు జరపాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నరు. ఆపరేషన్ కగార్ ను వెంటనే నిలిపివేయాలని, చర్చలే పరిష్కారమని ప్రధాన ప్రతిపక్ష నేత కేసీఆర్ చెబుతున్నడు. ఈ నేపథ్యంలో 'నక్సల్స్ నరమేధం..మేధో మథనం' పేరుతో ABVP ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చర్చా కార్యక్రమం నిర్వహించడం అభినందించదగ్గ విషయం. యూపీఏ హయాంలో 200 జిల్లాలకు విస్తరించిన నక్సలిజం.. మోదీ హయాంలో 12 జిల్లాలకే పరిమితమైంది. నక్సలిజం ఆవిర్భించినప్పటి నుండి నేటి వరకు దాదాపు 50 వేల మందిని నక్సల్స్ పొట్టన పెట్టుకున్నారు. దాదాపు 9 వేల మంది పోలీసులు నక్సల్స్ తూటాలకు బలయ్యారు. భారీ ఎత్తున మౌలిక వసతుల విధ్వంసం జరిగింది. ఆర్థిక కార్యకలాపాలకు అనేక అడ్డంకులు ఏర్పడినయ్. అభివృద్ధి కుంటుపడింది. నక్సలిజం నరమేథంతో ప్రజాస్వామ్య విలువలపట్ల ప్రజలకు విశ్వాసం సన్నగిల్లింది. విద్య, ఆరోగ్యం, టెలికం, రవాణా రంగాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. పేద ప్రజల కోసం పోరాడుతున్నామని తుపాకీ పట్టిన నక్సలైట్లవల్ల ఆ పేదలకే అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందకుండా చేశారు. పంద్రాగస్టునాడు జాతీయ పతాకాన్ని కూడా ఎగరనీయని నక్సలైట్లు ఈ దేశ భక్తులు? దీనిని దృష్టిలో ఉంచుకునే నరేంద్రమోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం నక్సలిజం నిర్మూలనకు కంకణం కట్టుకుంది. దేశం కోసం, నక్సలిజానికి వ్యతిరేకంగా ఏబీవీపీ చేసిన పోరాటాలు అసామాన్యం. ఎంతో మంది బలిదానం చేశారు. దేశం కోసమే తప్ప ఏనాడూ స్వలాభం కోసం పనిచేయలేదు చంపుతామని నక్సలైట్లు వార్నింగ్ ఇచ్చినా వెరవకుండా జాతీయవాదం కోసం, విద్యారంగ సమస్యలపై పోరాడి బలిదానమయ్యారు. నమ్మిన సిద్ధాంతం కోసం పనిచేసిన ఏబీవీపీ త్యాగాలు వెలకట్టలేనివి.మేం బ్యాలెట్ తోనే సమాధానం చెప్పాలంటున్నం.. వాళ్లు మాత్రం బుల్లెట్ తో జవాబిస్తమంటున్నరు. ప్రజాస్వామ్యమనే ఒరలో బ్యాలెట్, బుల్లెట్ ఒకేచోట ఇమడలేవు? తుపాకీ వీడితేనే చర్చలైనా, పరిష్కారాలైనా చూపేది. ప్రజాస్వామ్యంలో తుపాకీ ఒక్కరే పట్టాలి. అది పోలీసోడే కావాలి. ఆ పోలీసోడు పట్టిన తుపాకీ ప్రజలకు రక్షణ కవచం కావాలి. అంతే తప్ప ఎవరు పడితే వాళ్లు తుపాకీ పట్టి మనుషులను చంపుతామంటే చూస్తూ ఊరుకునే ప్రసక్తే లేదు. ఏరిపారేసి తీరుతాం. అన్నారు.

# ఓటు చోరీ ప్రజాస్వామ్యానికి పెద్ద ముప్పు

## ఓటు చోరీపై నిరసన జ్వాలలు
## శంకర్ పల్లి లో కొవ్వొత్తుల ర్యాలీ

**చేవెళ్ల, ఆగస్టు 16(నినాదం):**

ప్రజాస్వామ్యానికి ఓటే పునాది! అలాంటి 'ఓటు చోరీ, ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు అని రంగారెడ్డి జిల్లా. జిల్లా అధ్యక్షులు చల్ల నరసింహారెడ్డి జిల్లా ఇన్చార్జి శివసేనారెడ్డి, పార్లమెంటు ఇంచార్జ్ రామ్మోహన్ చైర్మన్ జ్ఞానేశ్వర్ మండిపడ్డారు.ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే టీపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు శనివారం రంగా రెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గం శంకర్పల్లి మున్సిపల్ పట్టణ కేంద్రంలో నియోజకవర్గం ఇంచార్జ్ పామేన భీమరత్ ఆధ్వర్యంలో, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు చల్ల నరసింహారెడ్డి అధ్యక్షతన ఓట్ చోర్, ఘడి చోర్, భారీ కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా రంగా రెడ్డి జిల్లా ఇన్చార్జ్ శివ సేన రెడ్డి చేవెళ్ళ పార్లమెంట్ ఇన్చార్జ్ రామ్మోహన్ చైర్మన్ జ్ఞానేశ్వర్ , పార్లమెంట్ జనరల్ సెక్రటరీ కిషన్, పి సి సి వైస్ చైర్మన్ వేణు, జిల్లా చైర్పర్సన్ తీగల అనిత హరినాథ్ రెడ్డి రంగా రెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు జ్యోతి భీమ్ భరత్,పారిజాతం నరసింహ రెడ్డి పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో వారు మాట్లాడుతూ..ప్రజాస్వామ్యం అంటే "ప్రజల చేత, ప్రజల కోసం ఏర్పాటు చేసుకున్న ప్రభుత్వం" కానీ అలాంటి ప్రభుత్వాలే, ఓటు చోరీ చేసే చర్య ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు! ప్రజాస్వామ్యాన్ని అణిచివేయడమే! అలాంటి ఓటు చోరీ కేవలం ఒక నేరం మాత్రమే కాదు,సమాజ న్యాయాన్ని, ప్రజల విశ్వాసాన్ని ధ్వంసం చేసే ఘోర చర్య అని మండిపడ్డారు. ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య. దేశం మనది, ప్రజాస్వామ్య దేశంలో ఓటుకు అత్యంత విలువ ఉందని, అలాంటివి ఓటును దొంగలించడం అంటే, హక్కులను దొంగలించడమేనని అన్నారు. పార్టనెంట్ సభ్యుడు రాహుల్ గాంధీ దేశవ్యాప్తంగా ఓటు చోరీపై చేస్తున్న పోరాటంలో ఒకరి ఓటు దొంగలించడం అంటే ఒకరి హక్కులను దొంగలించడమే అన్నారు.మోడీ ఓటు చోరీ చేయడం అనేది ప్రజాస్వామ్యానికి, రాజ్యాంగానికి చేసిన ద్రోహం అని, ప్రజాస్వామ్యాన్ని రక్షించు కోవడం ప్రతి పౌరుడి కర్తవ్యం



అని అన్నారు. ఓటు చోరీ ఘటనపై రాహుల్ గాంధీ దేశవ్యాప్తంగా పర్యటించి, ప్రజాస్వామ్య పరిరక్షణ కూనిగా ఓటు హక్కు పై ప్రజలను జాగృతం చేయనున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో వీరితో పాటుగా పాల్గొన్న రాష్ట్ర అధికార ప్రతినిధి గౌరి సతీష్ శంకర్పల్లి మండల అధ్యక్షులు జనార్దన్ రెడ్డి, మొయినాబాద్ మండలం అధ్యక్షులు మానయ్య, నవాబ్ పెట్ మండల అధ్యక్షులు వెంకటయ్య షా బాద్ మండలం వర్కింగ్ ప్రెసిడెంట్ చెన్నయ్య, నర్సింలు చేవెళ్ళ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీకాంత్ రెడ్డి , ప్రస్తుత యూత్ కాంగ్రెస్ అన్ని మండలాల అధ్యక్షులు , చేవెళ్ళ నియోజక వర్గం మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రమ్య గారు , మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ , సీనియర్ నాయకులు కార్యకర్తలు. డివిజన్ పార్టీ అధ్యక్షులు, ఏ బ్లాక్, బి బ్లాక్ అధ్యక్షులు, మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు, యువజన కాంగ్రెస్ నాయకులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు ,ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ, మాజీ సర్పంచ్ లు , మాజీ ఎంపీటీసీ లు సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE cum JUDICIAL MAGISTRATE OF FIRST CLASS
: AT : MALKAJGIRI

O.S.No.932 O F 2022

BETWEEN :
UNION BANK OF INDIA, Dr.A.S.RAO NAGAR BRANCH, HDYERABAD
...PLAINTIFF
AND
M/s.SNS LEATHER AND LUGGAGE and another
...DEFENDANTS

1. M/s.SNS LEATHER AND LUGGAGE, Shop No.LIG-A1, Beside Good Luck Café, Dr.A.S.Rao Nagar, HYDERABAD-062.

2.BODDU CHAKRAPANI, S/o.Yesu, Shop No.LIG-A1, Beside Good Luck Café, Dr.A.S.Rao Nagar, HYDERABAD-062.

The Plaintiff above named filed the above suit for recovery of money against the Defendants and the matter now posted to 03.09.2025 for your appearance. If you fail to appear before the Honorable Court on 03.09.2025 at 10.30 A.M. either in person or through Counsel the matter will be decided in your absence.

//BY ORDER OF THE COURT//
JAYANTH MAKTHAL
V.PRAMOD KUMAR and
N.SUJATHA
ADVOCATES
H.No.1-18-8, Sri Ramnagar Colony
Trimulghery Post, Alwal
SECUNDERABAD-500 015.
Mobile No. 7702399993,
88864 06555

## వాగులు, వంకలు పొంగి పొర్లుతున్నయ్..

**విస్తారంగా వర్షాలు**
**ఉధృతంగా ప్రవహిస్తున్న గోదావరి**
**పొంగినవాగులు, వంకలు**
**రవాణా అస్తవ్యస్తం**
**అటవీ గ్రామాలకు**
**రాకపోకలు బంద్**
**అప్రమత్తమైన**
**అధికార యంత్రాంగం**





**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** రాత్రి నుంచి రాష్ట్ర వ్యాప్తంగా విస్తారంగా కురిసిన వర్షాలతో వాగులు, వంకలు పొంగి పొర్లుతున్నాయి. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం మూలంగా కురుస్తున్న వర్షాలు జయశంకర్ భూపాలపల్లి జిల్లా వాసులను అతలా కుతలం చేస్తున్నాయి. శుక్రవారం రాత్రి కురిసిన భారీ వర్షంతో ఇటు గోదావరినది, అటు వాగులు వంకల్లోకి భారీగా వరదనీరు చేరుతుంది. ఇప్పటికే జిల్లాలోని అనేక ప్రాంతాల్లో వాగులు ఉప్పొంగి ప్రవహిస్తుండటంతో రవాణా వ్యవస్థ అస్తవ్యస్తమైంది. దీనికి తోడు గోదావరినది సైతం ఉధృతంగా ప్రవహిస్తుండటంతో అధికార యంత్రాంగం అప్రమత్తమైంది.

**ఉధృతంగా ప్రవహిస్తున్న గోదావరి నది...**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలం కాళేశ్వరంలోని గోదావరినది ఉధృతంగా ప్రవహిస్తోంది. భారీ వర్షాలతో ఎగువ నుంచి వరద నీరు చేరుతుండటంతో ఉధృతి పెరుగుతోంది. ఈక్రమంలో నదిలోని స్నానాలు ఆచరించేందుకు భక్తులు ఎవరూ వెళ్లవద్దంటూ అధికారులు హెచ్చరికలు జారీ చేస్తున్నారు. గోదావరినది ఒడ్డునే స్నానాలు ఆచరించాలని పోలీసులు, దేవాదాయ శాఖ అధికారులు సూచిస్తున్నారు. విస్తారంగా వర్షాలు కురుస్తుండటంతో గోదావరినదిలోకి భారీగా వరద నీరు చేరుతుంది. ఇప్పటికే మేడిగడ్డ, అన్నారం బరాజ్ గేట్లు పూర్తిగా ఎత్తివేసి ఉంచడంతో ఎగువ నుంచి వస్తున్న వరదనీటిని దిగువకు వదిలేస్తున్నారు. అలాగే లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేస్తూ సురక్షిత ప్రాంతాలకు తరలించే ఏర్పాట్లలో అధికారులు నిమగ్నమయ్యారు.

**నిలిచిన బొగ్గు ఉత్పత్తి...**

భారీ వర్షాల కారణంగా జిల్లాలోని భూపాలపల్లి, తాడిచర్ల ఓసీపీల్లో బొగ్గు ఉత్పత్తి నిలిచిపోయింది. రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలతో ఓసీపీల్లోకి వరద నీరు చేరి బొగ్గు ఉత్పత్తికి ఆటంకం ఏర్పడింది. దీంతో సింగరేణి సంస్థకు రోజుకు రూ.2కోట్లకు పైగానే నష్టం జరుగుతోందని అధికార వర్గాలు వెల్లడించాయి.

**ఉప్పొంగుతున్న వాగులు...**

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని అటవీ గ్రామాల్లో ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. మహా ముత్తారం మండలం పెగడపల్లి కేశవాపూర్ గ్రామాల మధ్య పెద్ద వాగు పొంగి ప్రవహించడంతో మేడారం వైపు రాకపోకలు నిలిచిపోయాయి. పెగడపల్లి నుంచి మహాముత్తారం మండల కేంద్రానికి రవాణా సౌకర్యం నిలిచి పోయింది. కోనంపేట అలుగు వాగు పొంగిపొర్లడంతో మహాముత్తారం రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. గ్రామాల్లో చిన్న చిన్న వాగులు ఉధృతంగా ప్రవహిస్తుండటంతో సుమారు 20 గ్రామాలకు రాకపోకలు పూర్తిగా నిలిచిపోయింది. దీంతో వర్షానికి పల్లె ప్రజలు బయటికి వెళ్లకుండా ఇంట్లోనే ఉండిపోవాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి.



**ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**

భారీ వర్షాలు, వరదల ఉధృతితో పాటు పలు ప్రాంతాల్లో పొంగుతున్న వాగులు వంకల దృష్ట్యా ప్రజలు, అధికారులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ రాహుల్ శర్మ సూచించారు. శనివారం మొరంచపల్లి వాగు ఉధృతిని ఇరిగేషన్ అధికారులతో కలిసి పరిశీలించారు. అత్యవసర పరిస్థితులు తలెత్తినట్లు తక్షణమే స్పందించి రక్షణ చర్యలు చేపట్టాలని సంబంధిత శాఖలకు ఆదేశించారు. వాతావరణ శాఖ సూచన మేరకు జిల్లాకు ఆదివారం వరకు రెడ్ అలర్ట్ జారీ చేసిన నేపథ్యంలో యంత్రాంగం, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సిబ్బంది కార్యస్థానాల్లో అందుబాటులో ఉండి రక్షణ చర్యలు పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. భారీ వర్షాల దృష్ట్యా ప్రజలు, పశువుల ప్రాణరక్షణలో తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ముంపు ప్రాంతాలను గుర్తించి ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అత్యవసర సేవలకు ప్రజలు కలెక్టర్ కార్యాలయంలో 24 గంటలు పనిచేసే విధంగా ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ నంబర్ కు కాల్ చేయాలని సూచించారు. 9030632608 ద్వారా వచ్చిన ఫిర్యాదులకు స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలనిఅధికారులను ఆదేశించారు.

### దశదినకర్మలో పాల్గొన్న గ్రంథాలయ చైర్మన్

**మహాదేవపూర్ ఆగస్టు 16, (నినాదం):** రాష్ట్ర ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్, జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఐత ప్రకాష్ రెడ్డి మాతృమూర్తి దశదిన కర్మలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ కోటరాజబాబు, మహాదేవపూర్ పిఎసిఎస్ చైర్మన్ చల్లా తిరుపతిరెడ్డి పాల్గొన్నారు. మృతురాలి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. వారి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల గోల్‌మాల్.. నిందితుల అరెస్టు

**నిందితుల వివరాలు మీడియా ముందు వెల్లడించిన ఎస్పీ**
**నిందితుల్లో మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ పీఏలు**
**ఆరుగురు నిందితుల నుండి**
**రూ.9.30 లక్షలు నగదు, 6 చెక్కులు స్వాధీనం**



**కోదాడ,ఆగస్టు 16 (నినాదం):** ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల గోల్ మాల్ వ్యవహారంలో నిందితులను కోదాడ పోలీసులు అరెస్టు చేశారు. నిందితుల వివరాలను జిల్లా ఎస్పీ కార్యాలయంలో శనివారం ఎస్పీ కె.నరసింహా వెల్లడించారు. చింతలపాలెం మండలం దొండపాడుకు చెందిన చెడపంగు నరేష్, మేళ్లచెరువు మండలం వేపల మాదారం గ్రామానికి చెందిన మరల వీరబాబు, మోతె మండలం సర్వారంకు చెందిన ఉప్పుల మధు, మునగాల మండలం నారాయణ గూడెంకు చెందిన సురగాని రాంబాబు గౌడ్, వరంగల్ జిల్లా రంగసాయిపేటకు చెందిన గుంటుక సందీప్, మేళ్లచెరువు మండలం రామాపురం గ్రామానికి చెందిన రంగిశెట్టి వెంకటరావులు ఆరుగురు ఒక ముఠాగా ఏర్పడి ఈ వ్యవహారం నడిపినట్లు తెలిపారు. వీరిలో కోదాడ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ క్యాంప్ ఆఫీసులో సోషల్ మీడియా కోఆర్డినేటర్ గా పనిచేసిన చెడపంగు నరేష్ తో పాటు పిఏలుగా పనిచేసిన మరల వీరబాబు, ఉప్పల మధులు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పక్కదారి పట్టించేందుకు పథకం వేశారన్నారు. 2023 నవంబర్ నెలలో జనరల్ ఎలక్షన్ కోడ్ వస్తుందని వారి వెంట తిరిగే సురగాని రాంబాబుతో కలిసి వివిధ పేర్లతో ఉన్న 44 సీఎంఆర్ ఎఫ్ చెక్కులను (విలువ రూ.15,83,500) పక్కన పెట్టారన్నారు. తదుపరి అట్టి చెక్కులను రీవాల్యుయేషన్ చేయించుకొని అదే పేర్లతో ఉన్న వేరే వ్యక్తులను చూసి వారి అకౌంట్లో డబ్బులు జమ చేయించి తీసుకోవాలని పథకం పన్నారన్నారు. శాసనమండలిలో కంప్యూటర్ ఆపరేటర్ గా పని చేస్తున్న గుంటుక సందీప్ వ్యక్తి ద్వారా రివల్యూషన్ చేయించి అదే పేర్లతో ఉన్న వేరే వ్యక్తుల అకౌంట్లో చెక్కులు జమ చేయించి అట్టి డబ్బులను అసలైన లబ్దిదారులకు చెందకుండా వారు ఏర్పాటు చేసుకున్న వ్యక్తుల అకౌంట్ ల నుండి డ్రా చేసుకొని అందరూ కలిసి డబ్బులు పంచుకున్నట్లు వెల్లడించారు. ఈ వ్యవహారంలో గుంటుక సందీప్ నుండి డ్రా చేయని ఆరు చెక్కులు నేరానికి వాడిన ఐదు సెల్ ఫోన్ లు, అకౌంట్ ల నుండి డ్రా చేసిన నగదులో వారి ఖర్చులు పోను మిగిలిన రూ.9.30 లక్షల నగదును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు వీరు ఈ బ్యాంక్ ల నుండి డ్రా చేసిన 36 చెక్కుల మొత్తం నగదు రూ.13.63 లక్షలు ఉండగా, అలాగే విత్ డ్రా కాని 8 చెక్కుల విలువ రూ.2.20,500 ఉన్నదన్నారు. మాజీ ఎమ్మెల్యేకు తెలియకుండా స్వార్థపూరితంగా ఈ నేరానికి పాల్పడినట్లు ఎస్పీ వెల్లడించారు.

ఈ కేసును త్వరితగతిన ఛేదించడానికి పర్యవేక్షణ చేసిన డిఎస్పి శ్రీధర్ రెడ్డి, చాకచక్యం ప్రదర్శించిన కోదాడ టౌన్ సిఐ శివశంకర్, ఎస్సై హనుమాన్ నాయక్, సిసిఎస్ ఇన్స్పెక్టర్ శివకుమార్, హరికృష్ణ, హెడ్ కానిస్టేబుల్ కరుణాకర్, శ్రీనివాసు సైదులు, ఆనంద్, మల్లేష్ , సతీష్, శివకృష్ణ, ప్రభాకర్, హెడ్ కానిస్టేబుల్ బాల్తు శ్రీనివాస్, కానిస్టేబుల్స్ ఎల్లారెడ్డి, సతీష్ నాయుడు, రాంబాబులను ఎస్పీ అభినందించి రివార్డులను అందజేశారు. కాగా మాజీ ఎమ్మెల్యే వద్ద అన్నీ తామై చేసిన ఇద్దరు పీఏలు ఈ ఘటనలో భాగస్వాములుగా ఉండగా ఇతరుల పాత్ర లేదనడం పట్ల పలువురు అనుమానాలను వ్యక్తం చేస్తున్నట్లు స్థానికుల ద్వారా తెలుస్తుంది.

### ప్రజలకు మౌలిక వసతుల కల్పనే ప్రధాన లక్షం

**పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ**



**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం న్యూస్):** ప్రజలకు మౌలిక వసతుల కల్పనే ప్రధాన లక్షమని, కాలనీలలో సీసీ రోడ్లు, డ్రైనేజీ నెట్‌వర్క్, ప్రతి ఇంటికి మంచినీటి సౌకర్యం, ప్రతి వీదిలో వీదిదీపాలను ఏర్పాటు చేసి ప్రజలకు కావల్సిన అన్ని రకాల మౌలిక వసతులను కల్పించడమే ప్రధాన లక్షమని పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ అన్నారు. శనివారం ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని నవోదయ కాలనీ వాసులు పలు సమస్యలపై అలాగే చేపట్టవలసిన పలు అభివృద్ధి పనులపై పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీని వివేకానంద నగర్ లోని వారి కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా నవోదయ కాలనీ వాసులు మాట్లాడుతూ కాలనీలో మౌలిక వసతులు కలిపించినందుకు కృతజ్ఞతలు తెలియచేస్తున్నామని, అదేవిధంగా నవోదయ కాలనీ ప్రధాన రహదారిని పునరుద్ధరించాలని, కాలనీలో అంపూర్తిగా మిగిలిపోయిన రోడ్ల ను పూర్తి చేయాలని వినతి పత్రం అందించి కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలోనే నవోదయ కాలనీలో పర్యటించి, నవోదయ కాలనీలో గల ప్రధాన రహదారిని పునరుద్ధరిస్తామన్నారు. త్వరలోనే రోడ్డు పనులను ప్రారంభిస్తామని, కాలనీలో నెలకొన్న అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్లను, త్వరితగతిన పరిష్కరిస్తామని తెలిపారు. అవసరమున్న చోట రోడ్లను, యూజీడీ పైప్ లైన్ లు ఏర్పాటు చేస్తామని, డ్రైనేజి వ్యవస్థను మెరుగుపరుస్తామని అన్నారు. కాలనీలో అన్ని రకాల మౌలిక వసతులు కల్పించామని, ప్రజలకు ఇబ్బంది లేకుండా సుఖవంతమైన ప్రయాణానికి బాటలు వేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నవోదయ కాలనీ వాసులు రాజిరెడ్డి, శర్మ, సిద్దార్థ, గణేష్, మదన్, లక్ష్మణ్, భార్గవ్, శివ శంకర్, వాసుదేవరావు, శ్రీనివాస్, సురేష్, రాజేంద్ర, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

### వనదేవతలను దర్శించుకున్న
## చత్తీస్‌ఘడ్ బీజేపీ నేతలు



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** ములుగు జిల్లా మేడారంలోని వనదేవతలైన శ్రీ సమ్మక్క సారలమ్మలను చత్తీస్‌ఘడ్ రాష్ట్రానికి చెందిన బీజేపీ నేతలు దర్శించుకున్నారు. శనివారం బీజాపూర్ జిల్లా మాజీ అధ్యక్షుడు, బస్తర్ బిజెపి ఇన్‌ఛార్జి గుజ్జ వెంకట్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన సందర్భంగా బీజాపూర్ జిల్లా కమలం శ్రేణులు భారీ వాహన శ్రేణితో తల్లులను దర్శించుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. బీజాపూర్ బిజెపి జిల్లా అధ్యక్షుడు ఘాసి రామ్ నాగ్ , మాజీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరావు ముద్దియార్, పంచాయతీ అధ్యక్షురాలు జానకి కోర్సా , బిజెపి జిల్లా, మండల నాయకులు, యువ మోర్చా కార్యకర్తలు పెద్ద సంఖ్యలో అమ్మవార్లను దర్శించుకున్నారు.

### ఘనంగా ఎమ్మార్పీఎస్ నేత కృష్ణమాదిగ జన్మదిన వేడుకలు



**చింతపల్లి, ఆగస్టు 16(నినాదం):** ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వింజమూరు కృష్ణ మాదిగ జన్మదిన వేడుకలను మండల కేంద్రంలోని ఎక్స్ రోడ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం ముందు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పలువురికి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వర్కాల మాజీ సర్పంచ్, బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి వింజమూరు రవి, అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు ఎర్ర వెంకటయ్య, వింజమూరు అబ్బయ్య, ధైర్యపురి తండా మాజీ సర్పంచ్ బాల్ సింగ్, కలకొండ యాదయ్య,వి. లక్ష్మయ్య, వి. శంకర్, వింజమూరు మురళి, ఆదిరాల విజయ్ కుమార్ , కొమ్ము ఉదయ్ కుమార్, సిద్ధ కృష్ణయ్య, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు గోవింద్ రవి, కొప్పుల శ్రీనివాస్, ఎండి. హజార్,ఎండీ. అదిల్, ఎండి. జావిద్, వింజమూర్ సత్యనారాయణ, ఇతమోని ధనరాజ్, తదితరులు పాల్గొన్నారు.

## వాజ్ పేయి వర్ధంతి సందర్భంగా నివాళి



**కోదాడ ,ఆగస్టు 16(నినాదం):** భారతరత్న అవార్డు గ్రహీత మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్ పేయి వర్ధంతి సందర్భంగా బిజెపి నాయకులు మల్లెబోయిన అంజి యాదవ్ నివాసం నందు ఏర్పాటు చేసినటువంటి వర్ధంతి వేడుకలను బిజెపి నాయకులు వాచ్ పేయి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ. అటల్ బిహారీ వాజ్ పేయి భారతదేశ మాజీ ప్రధానమంత్రిగా రాజకీయ నాయకుడిగా కవిగా రచయితగా వక్తగా దేశ చరిత్రలో తనదైన ముద్ర వేసుకున్న అసాధారణ వ్యక్తి. ఆయన భారతీయ జనతా పార్టీ బిజెపి స్థాపక సభ్యుల్లో ఒకరు. రాజనీతిజ్ఞుడిగానే కాకుండా రాజకీయాల్లోనూ అజాత శత్రువని గుర్తింపు దక్కించుకున్న అతికొద్ది మందిలో ఆయన ఒకరు. దాదాపు ఆరేళ్లపాటు ప్రధానిగా భారతదేశాన్ని పరిపాలించారని అన్నారు.ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ కనగాల నారాయణ రావు, రాష్ట్ర నాయకురాలు నూనె సులోచన, రాష్ట్ర నాయకులు బోలిశెట్టి కృష్ణయ్య, కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకులు చిట్టిబాబు, జిల్లా నాయకులు కట్కోజు నాగేంద్ర చారి, ఓరుగంటి పురుషోత్తం, మండల అధ్యక్షులు సతీష్, జిల్లా నాయకులు రాధాకృష్ణ, జల్లా జనార్దన్ రావు, సుధాకర్ రెడ్డి, చిలుకూరు మండలం ప్రధాన కార్యదర్శి కొండ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### లో లెవెల్ బ్రిడ్జితో తప్పని తిప్పలు

**వర్షం తగ్గినా.. వాగు తగ్గలే**



**హుజూర్‌నగర్, ఆగష్టు 16 (నినాదం):** గరిడేపల్లి మండలం పొనుగోడు గ్రామంలో గత మూడు రోజుల నుండి వర్షం కారణంగా ఊర చెరువు వాగు ఉధృతంగా ప్రవహించడంతో బ్రిడ్జి లో లెవెల్‌గా ఉండడం వల్ల అందులో వచ్చిన చెట్లు చిక్కుకొనిపోయి జమ్ము,చెత్త అగడంతో వర్షం ఆగిన వాగు తగ్గకపోవడంతో ప్రజలు ఊళ్లోకి వెళ్లడానికి ఇబ్బంది పడుతున్నారు గ్రామపంచాయతీ సిబ్బంది గత రెండు రోజులుగా తమ పనులు చేస్తున్న ఎప్పటికప్పుడు వచ్చిన చెత్త బ్రిడ్జ్ లో ఇరుక్కు పోవడంతో మరల బ్రిడ్జి పైకి నీరు వస్తూనే ఉంది అధికారంలో ఉండి గత ఐదు సంవత్సరాలుగా కోట్ల రూపాయల పనులు చేశామని మా బిల్లులు పెండింగ్లో ఉన్నాయని ఎన్నోసార్లు తెలిపారు అన్ని పనులు చేసిన ఊర్లోకి వెళ్లడానికి లో లెవెల్ బ్రిడ్జి ప్రధాన మార్గమైన పట్టించుకోలేదని ప్రధాన సమస్యలపై దృష్టి పెట్టలేదని పలువురు గ్రామస్తులు అభిప్రాయం వ్యక్తం చేశారు.

### శ్రీకృష్ణ, గోపిక వేషధారణలో సందడి చేసిన చిన్నారులు



**కోదాడ,ఆగస్టు 16(నినాదం):** కృష్ణాష్టమి జన్మదిన వేడుకలను అనంతగిరి మండల వ్యాప్తంగా శనివారం ఘనంగా నిర్వహించారు. శ్రీకృష్ణుడు విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పలు పాఠశాలలో ఉట్టికొట్టే కార్యక్రమం నిర్వహించారు. మండల పరిధిలోని పాలవరం గ్రామానికి చెందిన గుడిమెట్ల నివేద,నివాన్స్ శ్రీకృష్ణ, గోపిక వేషధారణలో అలంకరించి తల్లిదండ్రులు మురిసారు. ధర్మరక్షణలో శ్రీకృష్ణుడు సాధించిన విజయాల ను ఉపాధ్యాయులు, విద్యార్థులకు వివరించారు.

**SMFG ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్**
SMFG Grihashakti
Nayi Asha. Naya Vishwas.
**కార్పొరేట్ కార్యాలయం :** 503 & 504, 5వ అంతస్తు, జి-బ్లాక్, ఇన్‌స్పైర్ బికెసి, బికెసి మెయిన్ రోడ్, బాంద్ర కుర్లా కాంప్లెక్స్, బాంద్ర (ఇ), ముంబయి- 400051. **రిజిస్టర్డ్ కార్యాలయం :** కమ్మర్‌జోన్ ఐటి పార్క్, టవర్ బి, 1వ అంతస్తు, నెం.111, మౌంట్ పూనమల్లి రోడ్, పొరూర్, చెన్నై-600116, టిఎన్.

**స్థిరాస్తి కొరకు స్వాధీనతా ప్రకటన** [(అనుబంధం-IV) (రూల్-8(1)]

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (2002 యొక్క 54) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ **SMFG ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్** ఒక హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ (నేషనల్ హౌసింగ్ బ్యాంక్ (ఆర్‌బిఐ ద్వారా పూర్తి యాజమాన్య క్రింద) వద్ద తగువిధముగా నమోదైనది (ఇక ముందు "SMHFC"గా వ్యవహరించబడును) యొక్క అధీకృత అధికారి అయిన ఈ క్రింది సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద రుణగ్రహీతలకు (పేర్లు క్రింద తెలుపబడమైనది) జారీచేసిన డిమాండ్ నోటీసు ప్రకారము సదరు నోటీసులో తెలిపిన బకాయి మొత్తము మరియు దానిపై వడ్డీతో సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి **60 రోజులలోగా** తిరిగి చెల్లించమని కోరడమైనది. కానీ సదరు రుణగ్రహీతలు క్రింద తెలిపిన మొత్తమును చెల్లించుటలో విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8తో చదువబడు సదరు చట్టంలోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (4) క్రింద నాకు సంక్రమించిన అధికారములు వినియోగించుకొనుచూ దిగువ తెలిపిన ఆస్తిని క్రింది సంతకందారు **స్వాధీనము** చేసుకోవడమైనదని దిగువ తెలిపిన రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది. కావున ప్రత్యేకించి దిగువ తెలిపిన రుణగ్రహీతలను మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తులతో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదని ఒకవేళ జరిపినట్లయితే **"SMHFC"** వారికి చెందవలసిన బకాయి మొత్తము మరియు దానిపై వడ్డీ క్రింద వర్తించును.

| క్ర. సం. | రుణగ్రహీత(లు)/ హామీదారు(ల) పేరు, రుణ ఖాతా నెం. | సెక్యూర్డ్ ఆస్తుల (స్థిరాస్తి) వివరణ | డిమాండ్ నోటీసు తేది & మొత్తం | స్వాధీనతా తేది |
|---|---|---|---|---|
| 1 | LAN :- 606107510258096 1) కొత్త ప్రదీప్ తండ్రి కొత్త సత్యనారాయణ 2) కొత్త అంజమ్మ భర్త కొత్త సత్యనారాయణ 3) ప్రదీప్ కిరాణ & జనరల్ స్టోర్ మరియు రైస్ డిపో, యజమాని 4) కొత్త శివ కుమార్ తండ్రి సత్యనారాయణ | తెలంగాణ రాష్ట్రం, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా, మేడ్చల్, ఉప్పల్ జిహెచ్ఎంసి సర్కిల్ క్రింద ఉప్పల్ మండలం, రామంతాపూర్ గ్రామం, వెంకట్ రెడ్డి నగర్ వద్ద సర్వే నెం. 200 నుండి 202లో 200.00 చ.అ.ల ప్లింత్ ఏరియాతో గల 125.00 చ.గ.ల విస్తీర్ణంలో 104 చ.మీ.లకు విస్తీర్ణం సమానమైన ప్లాట్ నెం.279తో ఆర్‌సిసి ఇం.నెం. 3-16-106/5/1 యావదాస్తి. **సరిహద్దులు : ఉత్తరం :** 18' వెడల్పు రోడ్, **దక్షిణం :** ఇతరుల గృహము, **తూర్పు :** ప్లాట్ నెం.80, **పడమర :** ప్లాట్ నెం.278. | 13.05.2025 10.05.2025 నాటికి రూ.21,40,550.19 (రూపాయలు ఇరవై ఒక్క లక్షల నలభై వేల ఐదు వందల యాభై మరియు పైసలు పంతొమ్మిది మాత్రమే) | 14.08.2025 |

సం/-
అధీకృత అధికారి,
SMFG ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్
ప్రదేశం: మేడ్చల్-మల్కాజిగిరి, తెలంగాణ
తేది : 14.08.2025

**హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్**
HINDUJA HOUSING FINANCE
కార్పొరేట్ ఆఫీస్: 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట్, చెన్నై-600015
**అనుబంధము-IV స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)**

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధన 2002లోని నిబంధన 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలు వినియోగించుకుంటూ **హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (హెచ్‌హెచ్‌ఎఫ్ఎల్)** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకముదారు దిగువ తెలిపిన రుణగ్రహీత(లు)/హామీదారు(లు)కు డిమాండ్ నోటీసును(లు) జారీచేసి, బకాయి మొత్తమును సదరు నోటీసు స్వీకరణ తేదీ నుంచి 60 రోజులలోపుగా తిరిగి చెల్లించమని వారిని కోరడమైనది. సదరు రుణగ్రహీత బకాయి మొత్తం చెల్లించుటలో విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూల్ 8తో చదవబడు సదరు చట్టంలోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ ఈ క్రింద తెలిపిన ఆస్తిని క్రింది సంతకముదారు స్వాధీనం చేసుకోవడమైనదని రుణగ్రహీత(లు)కు/హామీదారు(లు)కు మరియు సాధారణ ప్రజానీకానికి తెలిజేయడమైనది. మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల లభ్యతకు సంబంధించి సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (8) నిబంధనలు గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది. కావున ప్రత్యేకించి రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తులతో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు, ఒకవేళ జరిపినట్లయితే హెచ్‌హెచ్‌ఎఫ్ఎల్ వారికి చెందవలసినబకాయి మొత్తం మరియు వడ్డీ క్రింద వర్తించును.

| క్ర. సం. | రుణగ్రహీత(లు)/హామీదారు(లు) పేరు | డిమాండ్ నోటీసు తేది మరియు మొత్తం | స్వాధీనతా తేది |
|---|---|---|---|
| 1 | 1. శ్రీ మంద సాయిలు, నివాసం: ఇం.నెం. 2-131, వేణుగోపాలస్వామి దేవాలయం లేన్, నార్కెట్‌పల్లి, నల్గొండ జిల్లా, తెలంగాణ, ఇండియా-508001. రుణ నెం. AP/HDB/NLGD/A000000138. | 31/07/2024 & రూ. 6,32,676/- | 12.08.2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): ఆర్‌ఓ నల్గొండ పరిధిలో తెలంగాణ, నల్గొండ జిల్లా, వేణుగోపాల స్వామి దేవాలయం లేన్, నార్కెట్‌పల్లి గ్రా॥ & మం॥లోని నివాస ఏరియా వద్ద 57 చ॥గ॥ల విస్తీర్ణములోని 100 చ॥అ॥ల ఆర్‌సిసి స్లాబ్‌తో కూడిన ఇంటి నెం. 2-131 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: 4 అడుగుల వెడల్పు రోడ్డు, దక్షిణం: కొప్పు అంజన్ ఇల్లు, తూర్పు: 6 అడుగుల వెడల్పు రోడ్డు, పడమర: ముద్రబోయిన రవి ఇల్లు. | | |
| 2 | 1. శ్రీ శ్రీకాంత్ కొల్లూరి, శ్రీమతి ఉమ అంధే, ఇరువురి నివాసం: 10-49, మెయిన్ రోడ్, వీధి 11, మోతకొండూర్, యాదగిరిగుట్ట, తెలంగాణ, ఇండియా-508286. రుణ నెం. AP/HDB/LBNG/A000000647. | 29-04-2025 & రూ. 7,79,403/- | 13.08.2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): గ్రామ కంతంలోని జెడ్.పి.పి. యాదాద్రి భువనగిరి, ఎం.పి.పి. మోతకొండూర్, రిజిస్ట్రేషన్ జిల్లా నల్గొండ, రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా యాదగిరిగుట్ట, యాదాద్రి భువనగిరి జిల్లా, మోతకొండూర్ మం॥, మోతకొండూర్ రెవెన్యూ గ్రా॥, ఆరెగూడెం గ్రామపంచాయతీ వద్ద 240 చ॥గ॥ల లేదా దానికి సమానమైన 200.64 చ॥మీ॥ల విస్తీర్ణములోని ఆర్.సి.సి. రూఫ్ ప్లింత్ ఏరియా 1274 చ॥అ॥లతో సగం పూర్తైన (పునాది స్థాయి వరకు) నివాస ఇం.నెం. 1-113, అసెస్‌మెంట్ నెం. 182 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: సి.సి. రోడ్డు, దక్షిణం: కొల్లూరి స్వామి ఇల్లు, తూర్పు: కొల్లూరి నర్సింహులు ఇల్లు, పడమర: సి.సి. రోడ్డు. | | |
| 3 | 1. శ్రీమతి కల్లూరి జ్యోతి భర్త శ్రీనివాస్, 2. శ్రీ కల్లూరి శ్రీనివాస్ తండ్రి మల్లయ్య, ఇరువురి నివాసం: ఇం.నెం. 246, ఎల్లారెడ్డిగూడ, నల్గొండ, దేవరకొండ, తెలంగాణ, ఇండియా-508001. రుణ నెం. AP/HDB/NLGD/A000000110. | 25/03/2025 & రూ. 6,18,500/- | 12.08.2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): ఎస్ఆర్‌ఓ నల్గొండ పరిధిలో ఇండియా-508254, తెలంగాణ, నల్గొండ జిల్లా, నార్కెట్‌పల్లి మం॥, ఎల్లారెడ్డిగూడెం గ్రా॥ వద్ద సర్వే నెం. 888, నివాస జోన్ లోపల ప్రణాళిక ప్రకారం మొత్తం ఏరియా 196 చ॥గ॥లు = 163.88 చ॥మీ॥లు కలిగిన ప్లాట్ నెం. 53లోని భూమి మరియు భవనము యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నెంలు. 49 & 55, దక్షిణం: 30 అడుగుల వెడల్పు రోడ్డు, తూర్పు: ప్లాట్ నెం. 54, పడమర: ప్లాట్ నెం. 48. | | |

ప్రదేశం: తెలంగాణ, తేది: 17.08.2025, సం/- అధీకృత అధికారి, హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

**క్రోమ్ సిలికాన్ లిమిటెడ్**
(పూర్వపు విబిసి ఫెర్రో అల్లాయిస్ లిమిటెడ్)
రిజిస్టర్డ్ ఆఫీస్: 6-2-913/914, 3వ అంతస్తు, ప్రొగ్రెసివ్ టవర్స్, ఖైరతాబాద్, హైదరాబాద్-500004.
CIN: L27101TG1981PLC003223, Website: www.chromesilicon.com, E-mail: vbcfalhyd@gmail.com

**30 జూన్, 2025తో ముగిసిన త్రైమాసికపు ఆడిట్ కాని ఆర్థిక ఫలితాలు**

(రూ. లక్షలలో )

| క్ర. సం. | వివరములు | త్రైమాసికపు ముగింపు 30.06.2025 ఆడిట్ కానివి | త్రైమాసికపు ముగింపు 31.03.2025 ఆడిట్‌అయినవి | త్రైమాసికపు ముగింపు 30.06.2024 ఆడిట్ కానివి | సంవత్సర ముగింపు 31.03.2025 ఆడిట్‌అయినవి |
|---|---|---|---|---|---|
| 1. | నిర్వహణల నుండి మొత్తము ఆదాయము | 23.75 | 504.38 | 3,508.77 | 7,340.06 |
| 2. | ప్రస్తుత కాలానికి నికర లాభం/(నష్టం) (పన్ను, మినహాయించిన మరియు/లేదా అసాధారణ ఐటమ్స్‌కు ముందు) | -214.50 | -7,478.14 | -657.00 | -8,594.16 |
| 3. | ప్రస్తుత కాలానికి నికర లాభం/(నష్టం) పన్నుకు ముందు (మినహాయించిన మరియు/లేదా అసాధారణ ఐటమ్స్‌కు తరువాత) | -214.50 | -7,478.14 | -657.00 | -8,594.16 |
| 4. | ప్రస్తుత కాలానికి నికర లాభం/(నష్టం) పన్ను తర్వాత (మినహాయించిన మరియు /లేదా అసాధారణ ఐటమ్స్ తర్వాత) | -214.50 | -7,478.14 | -657.00 | -8,594.16 |
| 5. | ప్రస్తుత కాలానికి మొత్తం సమగ్ర ఆదాయం (ప్రస్తుత కాలానికి లాభం/(నష్టం) (పన్ను తర్వాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తర్వాత) కలిగివుంటాయి) | -214.50 | -7,701.38 | -657.00 | -8,817.40 |
| 6. | చెల్లించిన ఈక్విటీ వాటా మూలధనం | 1639.50 | 1639.50 | 1639.50 | 1639.50 |
| 7. | రిజర్వులు (రివాల్యుయేషన్ రిజర్వు మినహాయించి) మునుపటి సంవత్సరం ఆడిట్ చేయబడిన బ్యాలెన్స్ షీటులో చూపిన విధంగా | -12,515.35 | -12,300.85 | -4,140.45 | -12,300.85 |
| 8 | నికర విలువ | 2,288.11 | 2,502.61 | 10,663.02 | 2,502.61 |
| 9 | డెట్ ఈక్విటీ రేషియో | NA | NA | NA | NA |
| 10 | ఒక్కొక్క షేరుకు ఆదాయములు (ఒక్కొక్కటి రూ. 10/- విలువ కలది) (కొనసాగుతున్న మరియు నిలిపివేసిన నిర్వహణల కొరకు) | | | | |
| | 1. బేసిక్: | -1.31 | -46.97 | -4.01 | -53.78 |
| | 2. డైల్యూటెడ్: | -1.31 | -46.97 | -4.01 | -53.78 |
| 11 | డెట్ సర్వీస్ కవరేజ్ రేషియో | NA | NA | NA | NA |
| 12 | ఇంటరెస్ట్ సర్వీస్ కవరేజ్ రేషియో | NA | NA | NA | NA |

గమనికలు:
1) సెబి (లిస్టింగ్ మరియు ఇతర డిస్క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్ 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద త్రైమాసికపు మరియు సంవత్సరపు ఆర్థిక ఫలితాల పైన తెలిపిన వివరణాత్మక నమూనా సారాంశంను స్టాక్ ఎక్స్ఛేంజ్‌లలో దాఖలు చేయడమైనది. పైన తెలిపిన త్రైమాసికపు ఆర్థిక ఫలితాల పూర్తి నమూనా స్టాక్ ఎక్స్ఛేంజ్ వెబ్‌సైట్ మరియు కంపెనీల వెబ్‌సైట్ **www.chromesilicon.com** వద్ద కూడా లభ్యమగును.
2) పైన తెలిపిన స్వతంత్ర ఆర్థిక ఫలితాలు ఆడిట్ కమిటీచే సమీక్షించబడినది మరియు డైరెక్టర్ల బోర్డుచే 14.08.2025న జరిగిన సమావేశంలో ఆమోదించబడినవి.

బోర్డు ఆదేశానుసారం
క్రోమ్ సిలికాన్ లిమిటెడ్ కొరకు
సం/- (పి.వి. రావ్)
పూర్తి కాలపు డైరెక్టర్
DIN : 00149599
తేది: 14.08.2025
ప్రదేశము: హైదరాబాద్

### నిరుపేదల ఆరోగ్యానికి అండగా నిలుస్తున్న ఎమ్మెల్యే మేఘారెడ్డి

**జులైలో 29 ఎల్‌ఓసిలు, 239 సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు**



**వనపర్తి ప్రతినిధి, ఆగస్టు 16 (నినాదం):** వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి నియోజకవర్గ పరిధిలోని నిరుపేదల ఆరోగ్యానికి అండగా నిలుస్తున్నారు.ఆర్థిక స్తోమత లేక తాము మెరుగైన వైద్యం చేయించుకోలేకపోతున్నామని తనను ఆశ్రయించిన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం తరపున వారి చికిత్సకు సరిపోయేంత ఎల్‌ఓసి లను మంజూరు చేయించి తన మానవత్వాన్ని చాటుకుంటున్నారు. జూలై నెల 30 రోజుల్లో 29 ఎల్‌ఓసి లను మంజూరు చేయించారు. అదే నెలలో రూ.68 లక్షల 80 వేల విలువగల 239 సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే మంజూరు చేయించారు. రేవల్లి మండలం నాగపూర్ గ్రామానికి చెందిన కల్వకోలు సత్యం కు మెరుగైన వైద్యం చేయించుకునేందుకు రూ.5లక్షలు, ప్రస్తుతం మరో రూ.3 లక్షలు మొత్తం రూ.8 లక్షల విలువగల ఎల్‌ఓసిని ఎమ్మెల్యే బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. పార్టీలకతీతంగా తన, మన బేధం లేకుండా ఆపదలో ఉన్నానంటే ఆయన ఆలోచించకుండా అపన్న హస్తం అందిస్తూ వస్తున్నారు. నిరుపేదల ఆరోగ్యానికి ఎమ్మెల్యే మేఘారెడ్డి ఎంతో తోడ్పాటును అందిస్తున్నారని నియోజకవర్గ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

### గీత కేవలం ఆధ్యాత్మిక బోధనాలకే పరిమితం కాదు..
## అదొక విజ్ఞాన భాండాగారం

**పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ**



**శేరిలింగంపల్లి ప్రతినిధి, (నినాదం) :** ద్వాపర యుగంలో జన్మించిన శ్రీకృష్ణుని మహోన్నత వ్యక్తిత్వం, జీవన విధానం నేటి కలియుగంలోను మనకు గొప్ప ప్రేరణ అని, శ్రీకృష్ణుడు ప్రవచించిన గీత కేవలం ఆధ్యాత్మిక బోధనాలకే పరిమితం కాదనీ అదొక విజ్ఞాన భాండాగారమనీ పిఏసి చైర్మన్ ఆరెక పూడి గాంధీ అన్నారు. శనివారం శ్రీ కృష్ణాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని కొండాపూర్ డివిజన్ పరిధిలోని కావూరి హిల్స్ లో గల శ్రీ మల్లన్న దేవాలయంలో శనివారం శ్రీ కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుష్ట శిక్షణ, శిష్ట రక్షణ కోసం ఈ భుమి మీద అవతరించిన అవతార పురుషుడు శ్రీ కృష్ణ భగవానుడి జన్మదినం సందర్భంగా ప్రజలందరికీ కృష్ణాష్టమి పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్ , కిట్టు యాదవ్, ఐలేష్ యాదవ్, మనీష్ యాదవ్, సాయి యాదవ్, అహ్మద్ ఖాన్, కాజా, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# దుర్గాదేవి ఆలయానికి అన్నివిధాల సహకరిస్తాం

### అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ




**నిజామాబాద్ ప్రతినిధి, ఆగస్టు 16 (నినాదం) :** మాట్లాడుతూ దుర్గాదేవి ఆలయ అభివృద్ధికి అన్ని విధాలుగా సహకరిస్తానని అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ అన్నారు. నగరంలోని గుమస్తా కాలనీలో దుర్గాదేవి ఆలయ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ, నూడా చైర్మన్ కేశ వేణు, బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ పటేల్ కులాచారి, 16వ డివిజన్ స్థానిక కార్పొరేటర్ పంచ రెడ్డి ప్రవలిక శ్రీధర్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ మాట్లాడుతూ దుర్గాదేవి ఆలయ అభివృద్ధికి అన్ని విధాలుగా సహకరిస్తానని, ఎమ్మెల్యే నిధుల నుండి రూ.5 లక్షలు, నా ట్రస్ట్ ద్వారా మరో రూ.1 లక్ష ఆలయానికి అందజేస్తానని హామీ ఇచ్చారు. ఆలయంలో నిత్యపూజా కార్యక్రమాలు కొనసాగించాలన్నారు. రాబోయే నవరాత్రులలో అమ్మవారి కార్యక్రమాల బ్రహ్మాండంగా జరగాలన్నారు. ఈ అమ్మవారు చాలా మహిమగలదన్నారు నగర ప్రజలు ఒకసారి అమ్మవారి ఆశీర్వాదం తీసుకోవాలని కోరారు. చైర్మన్ కేశ వేణు మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి తన పూర్తి సహకారం ఉంటుందని పేర్కొన్నారు. అభివృద్ధి విషయంలో కమిటీ సభ్యుల నిర్ణయాలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వం నుంచి ఎటువంటి అవసరం ఉన్న నా వంతుగా ప్రయత్నం చేసి ఆలయ అభివృద్ధిలో భాగస్వామి అవుతానని పేర్కొన్నారు బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ పటేల్ కులాచారి మాట్లాడుతూ ఇంత గొప్ప ఆలయం మన ఇందూరు నగరంలో ఉండటం అదృష్టమని, కొత్త కమిటీ సనాతన ధర్మ పరిరక్షణలో భాగస్వాములై ఆలయాభివృద్ధికి కృషి చేయాలన్నారు. నూతన కమిటీ అధ్యక్షుడు అమందు విజయ్ కృష్ణ మాట్లాడుతూ కమిటీ బాధ్యత నాకు అప్పగించిన గుమస్తా సంఘ సభ్యులకు ధన్యవాదాలని, అమ్మవారి ఆశీస్సులతో ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.

అభివృద్ధి విషయంలో అందరిని కలుపుకొని ముందుకు నడుస్తాను అని అన్నారు ఇందూరు ప్రజలు ఒక్కసారి అమ్మవారిని దర్శించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి బోడికే బాబురావు, కోశాధికారి ధాత్రిక వేణుగోపాల్, లవంగ సదాశివ, గౌరవాధ్యక్షులు జై మల్లేష్ యాదవ్, ఆకుల సందీప్, ఉపాధ్యక్షులు మదూరి కిషన్, గంగోని సంతోష్, గంగోని అనిల్, కార్యదర్శులు అమందు వెంకటేష్, అమందు రాజేష్, కార్యవర్గ సభ్యులు అజ్జన్ దుబ్బయ్య, నిచ్చెంగా దానాజీ, గంగోని ఉషాన్న, గంగోని సంతోష్, గంగోని శ్రీనివాస్, ధాత్రిక ప్రవీణ్, మైపాల్ రెడ్డి, పంద్రావీసం హరీష్, గౌరవ సలహాదారులు ధాత్రిక రాజేందర్, ధాత్రిక భీమన్న తదితరులు ప్రమాణ స్వీకారం చేశారు.

## కృష్ణుడు నడిచిన ధర్మ మార్గం సమస్త మానవాళికి ఆదర్శం

### అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్



**నిజామాబాద్ ప్రతినిధి, ఆగస్టు 16 (నినాదం) :** శ్రీ కృష్ణ జన్మాష్టమి సందర్భంగా నగరంలో దుబ్బ శ్రీకృష్ణ దేవాలయంలో అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా పాల్గొన్నారు ప్రతేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన అర్బన్ ఎమ్మెల్యే మాట్లాడుతూ ధర్మసంస్థపన కొరకు శ్రీ మహా విష్ణువు ఒక్కొక్క యుగంలో ఒక్కో అవతారం ఎత్తుతారని ద్వాపర యుగంలో ఎనిమిదో అవతారంగా శ్రీ శ్రీకృష్ణుడు జన్మించాడని ప్రపంచాన్ని ధర్మ మార్గంలో నడిపించడానికి, ధర్మసంస్థపన కొరకు శ్రీ కృష్ణుడు నడిచిన ధర్మామార్గం సమస్త మానవాళికి నిదర్శమన్నారు. మహాభారతం, భగవత్ గీత మొత్తం శ్రీ కృష్ణుని జీవిత వృతంషామే అన్నారు. ముఖ్యంగా భారతదేశం అంటేనే సంస్కృతి, సంప్రదాయాలకు నిలయం అని చిన్నారుల దగ్గర నుండి యువతి యువకులు శ్రీ కృష్ణ, గోపిక వేశాధారణలో ఉట్టి కొట్టె కార్యక్రమాన్ని సంబరంగా జరుపుకోవడం జరుగుతుందన్నారు. నేడు ప్రపంచ దేశాలలో కూడా కృష్ణాష్టమిని పెద్ద ఉత్సవంగా జరుపుకోవడం గర్వకారణం అన్నారు. ధర్మో రక్షతి రక్షితః అంటే ధర్మాన్ని రక్షిస్తే ధర్మం మనల్ని రక్షిస్తుందన్నారు. గోవుని దేవతగా పూజించే హిందువులు హిందువుల ఆరాధ్య దైవం అయినా గోవులని రక్షించాలని ప్రతి హిందూ కుటుంబం గోవులను సంరక్షించుకోవాలని ఇంటికో గోమాతను పెంచుకోవాలని సూచించారు. ప్రభుత్వాలు గోవుల సంరక్షణకు కఠినమైన చట్టాలు తీసుకురావడమే కాకుండా వాటిని అమలు చేయాలన్నారు. దేశం ధర్మ మార్గం వైపు నడవడానికి ఆ కృష్ణుడి ఆశీర్వాదం దేశ ప్రజలందరి పై ఉండాలని, ప్రజలంతా సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని కోరుకున్నట్లు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో నూడా చైర్మన్ కేశ వేణు, మాజీ కార్పొరేటర్ పంచారెడ్డి ప్రవలిక, శ్రీధర్, నాయకులు ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## దొంగల కోటయ్య చిత్రపటానికి నివాళులు



**ఖమ్మం, ఆగష్టు 16(నినాదం):** దొంగల కోటయ్య చిత్రపటానికి శనివారం పలువురు నివాళులర్పించారు. ఖమ్మం సిపిఎం నాయకులు దొంగల కోటయ్య గారు గుండెపోటుతో ఇటీవల మరణించగా వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ వ్యక్తిగత సహాయకులు రవికిరణ్,మాజీ సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్ వారి కుమారుడు దొంగల తిరుపతి రావు ను పరామర్శించారు. వారివెంట కార్పొరేటర్ దొంగల సత్యనారాయణ,దొంగల తిరుపతి రావు,దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

## వాజ్‌పేయి సేవలు మరువలేనివి

### మండల బిజెపి పార్టీ అధ్యక్షురాలు లీలావతి భయానంద్



**చేవెళ్ల ఆగస్టు 16( నినాదం):** భారతరత్న, పద్మ విభూషణ్, మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజపేయి 7వ వర్ధంతి పురస్కరించుకొని శనివారం చేవెళ్ల శంకర్‌పల్లి మండల కేంద్రంలో బీజేపీ మండల పార్టీ అధ్యక్షురాలు లీలావతి బయానంద్ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా లీలావతి భయానంద్ మాట్లాడుతూ సూర్యచంద్రులు ఉన్నంతవరకు అటల్ బిహారీ వాజపేయి పేరు నిలిచే ఉంటుంది. పరిణతి చెందిన రాజకీయ నైపుణ్యం, విప్లవాత్మక నిర్ణయాలతో దేశాన్ని అభివృద్ధి వైపు నడిపించిన మహానాయకుడు ఆయన" అని పేర్కొన్నారు. ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు బసగళ్ళ రాములు గౌడ్ మాట్లాడుతూ వాజపేయి నిజమైన దేశభక్తుడు. ఆయన మనసులో ఎల్లప్పుడూ పేదల పట్ల ప్రేమ, సేవ ఉండేది. మంచితనమే ఆయన శక్తి. కష్టమైన సమస్యలు వచ్చినా శాంతంగా, సహనంతో పరిష్కరించేవారు. మంచి పాలన ఎలా ఉండాలో చూపించిన నాయకుడు ఆయన. అందుకే అందరూ ఆయనను ఇష్టపడ్డారు, గౌరవించారు" అని అన్నారు. కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యుడు వాసుదేవ్ కన్నా, మున్సిపల్ అధ్యక్షుడు దయాకర్ రెడ్డి, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# లోతట్టు ప్రాంతాల్లో పర్యటించిన కలెక్టర్





### అప్రమత్తంగా ఉండాలని అధికారులకు ఆదేశం

**నిజామాబాద్ ప్రతినిధి, ఆగస్టు 16 (నినాదం) :** ఎడతెరపి లేకుండా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి శనివారం క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ పరిస్థితిని స్వయంగా సమీక్షించారు. నిజామాబాద్ నగరంతో పాటు బోధన్ పట్టణంలోని లోతట్టు ప్రాంతాలతో పాటు వర్ని మండలం జలాల్పూర్ తదితర ప్రాంతాలలో కలెక్టర్ పర్యటించారు. జలాల్పూర్ వద్ద లోలెవెల్ వంతెనపై నుంచి ప్రవహిస్తున్న వరద జలాలను పరిశీలించారు. ప్రమాదాలకు ఆస్కారం లేకుండా జలాల్పూర్ – బడాపహాడ్ మార్గంలో రాకపోకలను నిలిపి వేయించాలని అధికారులకు సూచించారు. ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా ట్రాఫిక్ ను దారి మళ్లించాలని అన్నారు. చెరువులు, కాల్వలు, కుంటలు, వాగులలోకి ఎవరు కూడా చేపల వేటకు,ఈత కోసం వెళ్లకుండా కట్టడి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రధాన రహదారులపై నుండి వరద జలాలు ప్రవహిస్తున్న చోట ఇరువైపులా పోలీసు బందోబస్తు నిర్వహించాలన్నారు. జిల్లాలో ఎక్కడ కూడా ప్రాణ నష్టం సంభవించడం, ప్రజలు, పశువులు వరదలో చిక్కుకోవడం వంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తుగానే అప్రమత్తతతో కూడిన చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. రెండు రోజుల పాటు జిల్లాలో భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ హెచ్చరికలు చేసినందున అధికారులు అందరూ తమతమ కార్యస్థానాలలో ఉంటూ పరిస్థితులను నిశితంగా పర్యవేక్షించాలని హితవు పలికారు. భారీ వర్షాల కారణంగా ఎక్కడైనా ఇబ్బందులు ఏర్పడితే, వెంటనే సహాయక చర్యలు చేపట్టేలా సన్నద్ధమై ఉండాలన్నారు.

## సిపిఐ జిల్లా కార్యవర్గంలో గంటిసురేష్‌కు చోటు



**కొడంగల్, ఆగష్టు 16 (నినాదం):** సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యునిగా కొడంగల్ కి గంటిసురేష్ కి అవకాశం దక్కినట్లు తాను తెలిపారు. తాండూరు పట్టణంలో నిర్వహించిన మహాసభల ముగింపు సభలో తనను జిల్లా కార్యవర్గ సభ్యుడిగా ప్రకటించినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో ఆపార్టీ జిల్లా కార్యదర్శి విజయలక్ష్మి పండిట్, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు జాతీయ కార్యవర్గ సభ్యురాలు పష్య పద్మ పాల్గొన్నారు.

# దేశం గర్వించదగ్గ నాయకుడు అటల్ బిహారి వాజ్‌పేయి

### అర్బన్ శాసనసభ్యులు ధన్‌పాల్ సూర్యనారాయణ



**నిజామాబాద్ ప్రతినిధి, ఆగస్టు 16 (నినాదం) :** స్వాతంత్ర్య సమరయోధులుగా,క్విట్ ఇండియా ఉద్యమంలో కీలక పాత్ర వహించిన వ్యక్తి భారతరత్న అటల్ జీ దేశం గర్వించదగ్గ నాయకుడని అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ అన్నారు. భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో శనివారం అటల్ బిహారీ వాజపేయి వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి ధన్ పాల్ పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జాతీయ పునః నిర్మాణం కోసం దేశభక్తి పెంపొందించే రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ లో క్రియాశీలకంగా పని చేసారన్నారు. రాజకీయంగా ప్రజల్లో చైతన్యం తీసుకురావడం కోసం దేశ అభివృద్దే లక్ష్యంగా ప్రజా సేవే మార్గంగా ఏర్పాటు చేసిన జన్ సంఘ పార్టీ అధ్యక్షులుగా తరువాత భారతీయ జనతా పార్టీ ఏర్పాటులో కీలక పాత్ర పోషించి పార్టీ అధ్యక్షులుగా పని చేసారన్నారు. మొదట రెండు ఎంపీ స్థానాలకె పరిమితం ఉన్న పార్టీని ప్రభుత్వం స్వాతహాగా ఏర్పాటు చేసేలాగా కృషి చేసిన గొప్ప రాజనీతి పరుడు అటల్ జీ కొనియాడారు. 3 సార్లు భారత ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేసి సూపరిపాలన అందించి చరిత్రలో ఎక్కిన నాయకుడని రాజకీయ భీష్మ పితామహుడుగా అటల్ జీ. రాజకీయ పార్టీలకు అతితంగా అందరు మెచ్చిన నాయకుడని అన్నారు. అటల్ జీ నాయకత్వంలోనే భారతదేశంలో విద్య, వైద్యం మౌలిక సదుపాయాల కల్పనకు బాటలు వేసారన్నారు. ప్రభుత్వాలు, అధికారం వస్తుంటాయి పోతుంటాయి దేశమే మాకు ప్రధానం అన్న అటల్ జీ వ్యాఖ్యలు రాజకీయ నాయకులను ఎంతగానో ప్రేరేపిస్తాయన్నారు. నేటి యువ తరం, రాజకీయ నాయకులు అందరు అటల్ జీ ని ఆదర్శంగా తీసుకొని వారి అడుగుజాడల్లో నడిచి అటల్ జి కలలు కన్నా జాతీయ పునః నిర్మాణం కోసం అందరు కలిసి పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు నాగోళ్ళ లక్ష్మి నారాయణ, బిజెపి నాయకులు మల్లేష్ యాదవ్, మాస్టర్ శంకర్, ప్రభాకర్, కోడూరు నాగరాజు, పుట్టవీరేందర్, హరీష్ రెడ్డి, పంచ రెడ్డి శ్రీధర్ ,మట్టం పవన్, పవన్ ముందడ, తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ గంజాయి మత్తు పదార్థాలను నిర్మూలించాలి





### మండల కేంద్రంలో పివైఎల్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ
### యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలి
### బెల్ట్ షాపులను నిర్మూలించాలని డిమాండ్

**గుండాల, ఆగస్టు 16 (నినాదం):** మండల కేంద్రంలో ప్రగతిశీల యువజన సంఘం పి వై ఎల్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా డాగ్స్ గంజాయి మత్తు పదార్థాలు నిర్మూలించి యువత భవిష్యత్తును కాపాడాలని డిమాండ్ చేస్తూ మండలం కేంద్రంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కార్యాలయం సెంటర్ నుండి పోలీస్ స్టేషన్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేకపోవడంతో యువత డ్రగ్స్ గంజాయి మత్తు పదార్థాలు సేవిస్తూ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని, గుండాల మండల పోలీస్ శాఖ ఎస్సై సైద్ రాఫుఫ్ తో గంజాయి డ్రగ్స్ తొ కూడిన పోస్టర్ ఆవిష్కరించడం జరిగింది. పి.వై.ఎల్ జిల్లా అధ్యక్షులు పూనెం మంగయ్య, పి వై ఎల్ మండల అధ్యక్షులు వుకే శ్రవణ్‌లు ఈ సందర్భంగా మాట్లాడుతూ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేకపోవడం వలనే యువత పక్కదారులు పడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు ప్రభుత్వం పట్టి పట్టనట్లు ఉందన్నారు. చెడు వ్యసనాలకు డ్రగ్స్ గంజాయి బెట్టింగ్ బానిసలై జీవితాలను నాశనం చేసుకుంటున్నారని వారన్నారు, గ్రామాలలో పట్నాలలో విచ్చలవిడిగా పుట్టగొడుగుల పుట్టుకొస్తున్న బెల్టు షాపులు ప్రభుత్వం అధికార యంత్రాంగం ఏమి చేస్తుందని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో బెల్ట్ షాపులను లేకుంటా చేస్తానని అన్నదని గుర్తు చేశారు. రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు ఎన్నికల సమయంలో నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని యువకులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని, చెడు వ్యసనాలను బెట్టింగ్ యాప్స్ ను బెల్టు షాపులను నిర్మూలించాలని వారు డిమాండ్ చేశారు. లేనియెడల పి వై ఎల్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్దఎత్తున పోరాడుతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పివైఎల్ మండల నాయకులు. ధారావత్ మోహన్, కొమరం సమ్మయ్య, పూణెం కృష్ణ, కుంజ నరేష్, వాగబోయిన మోహన్ రావు, పూనెం ప్రభాకర్, గోగ్గెల వసంతరావు. పూనెం సుధాకర్, పూనెం అలివేందర్, పూనెం సతీష్, నునావత్ శంకర్ పాల్గొన్నారు.

# 24న వురిమళ్ల ఫౌండేషన్ వార్షికోత్సవం

### భోగోజు సముద్రమ్మ-పురుషోత్తం స్మారక పురస్కారం అందుకోనున్న ప్రముఖ కవి మాల్యాశ్రీ




**ఖమ్మం ప్రతినిధి, ఆగస్టు 16 (నినాదం):** ఈ నెల 24న ఖమ్మంలోని బివికె హాల్‌లో వురిమళ్ల ఫౌండేషన్ వార్షికోత్సవ మహోత్సవాన్ని నిర్వహించనున్నట్లు వ్యవస్థాపకులు భోగోజు ఉపేందర్‌రావు, వురిమళ్ల సునంద(భోగోజు) తెలిపారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో శనివారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో వురిమళ్ల సునంద మాట్లాడుతూ సమాజంలో తనకు గుర్తింపు తెచ్చిన అక్షరం రుణం తీర్చుకునేందుకు 2019లో వురిమళ్ల ఫౌండేషన్‌ను ప్రారంభించామన్నారు. మా తాత నేర్పిన విలువలతో నా జీవితం సాగింది. సోదరి లాగా కాకుండా అమ్మ తర్వాత అమ్మగా సేవలు చేసిన నా సోదరి అత్త, భర్తల రాక్షసత్వానికి బలైంది. వారిద్దరి జీవితాలను ఈ సమాజానికి గుర్తు చేసేందుకు వారి పేరు మీదన కథల, కవితల పోటీలు నిర్వహిస్తూ నగదు పురస్కారాలు అందచేస్తున్నాం. మా వారిని, వారి కుటుంబ సభ్యులను ఎంతో ఉన్నతంగా తీర్చిదిద్దిన మా అత్త, మామ పేరు మీద ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఎనలేని సాహిత్య సేవ చేస్తున్న సాహితీ మూర్తులకు భోగోజు సముద్రమ్మ-పురుషోత్తం స్మారక సాహిత్య పురస్కారం అందచేస్తున్నామని తెలిపారు. అంతేగాకుండా ప్రతి ఏడాది అంతర్జాతీయ స్థాయిలో వర్ధమాన రచయితలతో పాటు బాలలకూ కథలు, కవితల పోటీలు నిర్వహిస్తూ పురస్కారాలను అందచేస్తున్నామన్నారు.

**భోగోజు సముద్రమ్మ - పురుషోత్తం పురస్కారం అందజేత..**

ప్రతి ఏడాది ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని లబ్ధప్రతిష్టులైన సాహితీవేత్తలకు భోగోజు సముద్రమ్మ - పురుషోత్తం పురస్కారంతో పాటు పది వేల నగదు బహుమతిని అందచేస్తున్నామని సునంద తెలిపారు. ఈ ఏడాది ప్రముఖ కవి మాల్యాశ్రీకి ఈ పురస్కారాన్ని అందచేయనున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు భోగోజు సముద్రమ్మ-పురుషోత్తం స్మారక పురస్కారాన్ని 2019లో ఉమ్మడి ఖమ్మం జిల్లా అభినవ మొల్ల చక్రవర్తుల లక్ష్మీ నర్సమ్మకి, 2020లో ప్రముఖ సాహితీ వేత్త, ఆంగ్ల అధ్యాపకులు కీ.శే పొత్తూరి వేంకట సుబ్బారావుకు, 2021లో ప్రముఖ కవి, రచయిత, అధ్యాపకులు డాక్టర్ దిలావర్‌కి, 2022 లో ప్రముఖ కవయిత్రి, తెలంగాణ గజల్ రచయిత్రి కీ.శే భైరి ఇందిరకి, 2023లో ప్రముఖ రచయిత, నంది అవార్డు గ్రహీత తాటికొండాల నర్సింహారావుకు, 2024లో ప్రముఖ కథా రచయిత్రి సమ్మెట ఉమాదేవికి అందచేశామని తెలిపారు. ఈ సమావేశంలో అక్షరాల తోవ నిర్వాహకులు నామా పురుషోత్తం, దాసరోజు శ్రీనివాస్, రాచమళ్ల ఉపేందర్ పాల్గొన్నారు.

# జాతి మరువని మహానేత అటల్ బిహారీ వాజ్‌పేయి

### మాజీ ఎమ్మెల్యే రత్నం
### భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఘన నివాళులు




**చేవెళ్ల ఆగస్టు 16(నినాదం):** జాతి మరువని మహానేత రాజకీయ చరిత్రలో అజరామరమైన నాయకుడిగా నిలిచిన మాజీ ప్రధానమంత్రి, భారతరత్న శ్రీ అటల్ బిహారీ వాజ్‌పేయి అని మాజీ ఎమ్మెల్యే రత్నం అన్నారు. దివంగత నేత మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్ పెయ్ వర్ధంతిని పురస్కరించుకొని చేవెళ్ల పట్టణ కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాజ్‌పేయి గారు భారత ప్రజాస్వామ్యాన్ని మరింత బలపరిచిన దూరదృష్టి గల నాయకుడు. ఆయన దేశభక్తి, కవిత్వం, ప్రసంగాల లోతు ప్రజలకు ఎప్పటికీ ప్రేరణ. దేశ అభివృద్ధి, సుశాసనానికి ఆయన చేసిన కృషి చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుంది. ప్రధానిగా ఉన్న సమయంలో తీసుకున్న అనేక నిర్ణయాలు, సుస్థిర ఆర్థిక విధానాలు, అంతర్జాతీయ వేదికలపై భారత ప్రతిష్టను పెంచిన ఆయన కృషి మరువలేనిది. శాంతి–ప్రగతి–ఐక్యత పట్ల ఆయన చూపిన కట్టుబాటు, నేటి తరానికి ఒక ఆదర్శం. ఈ సందర్భంగా ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తూ, ఆయన చూపిన మార్గంలో నడిచి దేశ అభ్యున్నతికి కృషి చేయడం మనందరి బాధ్యతగా గుర్తుచేసుకుంటున్నాం.

ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు అత్తెల్లి అనంత్ రెడ్డి కుంచం శ్రీనివాస్ జై శంకర్ పతి సత్యనారాయణ కృష్ణ రెడ్డి అశోక్ రాజు శ్రీకాంత్ రెడ్డి ప్రవీణ్ రెడ్డి గణేష్ భార్గవ్ రెడ్డి ప్రకాష్ కరుణాకర్ పాగా వెంకటేష్ చాకలి శ్రీనివాస్ రవి లక్ష్మీనారాయణ చంద్రశేఖర్ రెడ్డి జయసింహ రెడ్డి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ జెండాను అవమానించిన..
# మున్సిపల్ కమిషనర్‌ను సస్పెండ్ చేయాలి

### సీపీఎం మొయినాబాద్ మండల కన్వీనర్ సిహెచ్ ప్రవీణ్‌కుమార్



**చేవెళ్ల, ఆగస్టు 16 (నినాదం):** జాతీయ జెండాను అవమానించిన మున్సిపల్ కమిషనర్‌ను సస్పెండ్ చేయాలని సిపిఎం మొయినాబాద్ మండల కన్వీనర్ సిహెచ్ ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు. శుక్రవారం స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని, చేవెళ్ల నియోజకవర్గం మొయినా బాద్ మున్సిపల్ పరిధిలోని చిలుకూరు వార్డులో 12 గంటలకు జాతీయ జెండాను ఎగురవేయడాన్ని సీపీఎం పార్టీ తీవ్రంగా ఖండించింది. సీపీఎం పార్టీ మొయినాబాద్ మండల కన్వీనర్ సిహెచ్ ప్రవీణ్ కుమార్ రాష్ట్ర మున్సిపల్ డైరెక్టర్ జిల్లా కలెక్టర్ డిమాండ్ చేశారు. భారతదేశంలో పుట్టి ప్రభుత్వ అధికారి అయ్యుండి జాతీయ జెండాను అవమాన పరుస్తూ 12 గంటలకు జాతీయ జెండాను ఎగరవేయడం మున్సిపల్ కమిషనర్ జాతీయ జెండాను అవమా నించడమే అన్నారు జాతీయ జెండాను ఆఫ్ట్రాల్ జెండా అని ఎలా సంబోధిస్తారు ఈ దేశంలో పుట్టి ప్రజల పన్నులతో జీతాలు తీసుకుంటున్న కమిషనర్ అహంకార ధోరణికి ఇది నిదర్శనం అని అన్నారు. స్వతంత్ర దినోత్సవం నాడు జరిగిన ఘటనపై మున్సిపల్ ఉన్నతాధికారులు,జిల్లా కలెక్టర్ విచారణ జరిపి మున్సిపల్ కమిషనర్ను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో మున్సిపల్ ఆఫీస్ ముందు సీపీఎం ఆధ్వర్యంలో ధర్నా చేపడతామని హెచ్చరించారు. కమిషనర్‌పై చర్యలు తీసుకోకపోతే మున్సిపల్ ఉన్నతాధికారులకు, మున్సిపల్ శాఖ మంత్రి కి ఫిర్యాదు చేస్తామని అన్నారు.

# తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లలకు ఆర్థికసాయం



**కొడంగల్, ఆగష్టు 16 (నినాదం):** బొంరాస్ పేట్ మండలంలోని నాగిరెడ్డి పల్లి గ్రామానికి చెందిన వెంకటయ్య-లక్ష్మీ దంపతులు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందారు. దంపతులిద్దరూ మృతిచెందడంతో అనాథలుగా మిగిలిన మృతదంపతుల సంతానానికి బొంరాస్ పేట్ మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసించిన 2003-04 టెన్త్ బ్యాచ్ మిత్రులు రూ"51,200లు ఆర్థికసాయం అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ, చిన్నవయసులో తల్లిదండ్రులను కోల్పోవడం బాధాకరం అని, వారిని పెంచిపోషించే వారికి భారం కాకూడదని, పిల్లల భవిష్యత్ గురించి ఆలోచించి, పిల్లల చదువుల కోసం మిత్రులందరూ కలిసి తమవంతు ఆర్థిక సాయం అందించేందుకు ముందుకు వచ్చినట్లు ధాతలు తెలిపారు. పిల్లల చదువుల కోసం ఆర్థిక సాయం అందించేందుకు ముందుకు వచ్చి, ఆర్థిక సాయం అందించిన వారిని వారి మిత్రులు అభినందించారు.

## పోరాట యోధులను విస్మరించిన మోడీ

**స్వాతంత్ర్య ఉద్యమంలో ఆర్ఎస్ఎస్ పాత్ర లేదు**

**సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ**

**విజయవాడ, ఆగస్టు 16 (నినాదం) :** స్వాతంత్ర్య సంగ్రామంలో ప్రాణాల ర్పించిన ఆజాద్ చంద్రశేఖర్, భగత్ సింగ్, అల్లూరి సీతారామరాజు పేర్లు ప్రధాన ప్రస్తావించకపోవడం శోచనీయం అని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ అన్నారు. స్వాతంత్ర్య సంగ్రామంలో కాంగ్రెస్, సీపీఐదీ తిరుగు లేని పాత్ర.. ఆర్ఎస్ఎస్ కు స్వాతంత్ర్య సంగ్రామంతో ఎలాంటి సంబంధం లేదని తేల్చి చెప్పారు. ఆర్ఎస్ఎస్ ను ప్రధాన మంత్రి మోడీ ప్రశంసించడం సీపీఐ ఖండిస్తోంది.. దేశంలో పేదరికం తగ్గిందని ప్రధాని ప్రస్తావించారు.. అయితే, 50 కోట్ల మంది వరకు బియ్యం, గోధుమలు, ఉచిత రేషన్ కార్డుల ద్వారా ఎందుకు పంపిణీ చేస్తున్నారు అని ప్రశ్నించారు. పోలవరం ప్రాజెక్టు ఎత్తు 47.72 అడుగుల మేర కేంద్ర ప్రభుత్వం నిర్మించాలి అని డిమాండ్ చేశారు. 196 టీ-ఎంసీల నీరు నిల్వ చేయాలి.. పోలవరం నిర్వాసితులకు పరిహారం పంపిణీ, ఇళ్ల నిర్మాణం త్వరగా పూర్తి చేయాలి అని సీపీఐ రామకృష్ణ కోరారు. ఇక, పోలవరం- బనకచర్ల ప్రాజెక్టులో ప్రైవేట్ వ్యక్తుల జోక్యం చేసుకుంటే సీపీఐ చూస్తూ ఊరుకోదు అని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ తేల్చి చెప్పారు. పోలవరం- బనకచర్ల ప్రాజెక్టు ఒక అంబక్ ప్రాజెక్ట్.. మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం పథకం ప్రారంభించడం సీపీఐ స్వాగతిస్తోంది.. ఆర్టీసీలో 3 వేల బస్సులు కొనుగోలు చేసి మహిళలకు ఉచిత ప్రయాణం సాఫీగా సాగేలా చేయాలి అని కోరారు. రాష్ట్రంలో ప్రసిద్ధిగాంచిన ప్రభుత్వ రంగ విశ్వవిద్యాలయాలను బలోపేతం చేయాలి.. అలాగే, ప్రభుత్వ ఆధ్వర్యంలోని కళాశాలలో నాణ్యమైన విద్య బోధించేలా చర్యలు తీసుకోవాలి సీపీఐ రామకృష్ణ డిమాండ్ చేశారు.

## ఉచిత బస్సు టికెట్‌తో సెల్ఫీ పంపండి : లోకేశ్



**అమరావతి, ఆగస్టు 16 (నినాదం) :** రాష్ట్రంలో మహిళా సాధికారత ఎలా ఉందో ప్రపంచానికి చాటుదామని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ పిలుపునిచ్చారు. ఉచిత బస్సు టికెట్‌తో సెల్ఫీ దిగి ట్యాగ్ చేయాలని మహిళలను కోరారు. సురక్షితంగా.. గౌరవంతో కూడిన ఉచిత బస్సు ప్రయాణాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతీ మహిళకు కల్పిస్తోందని వెల్లడించారు. మహిళలకు కల్పిస్తున్న ప్రతి ఉచిత బస్సు టికెట్ ఆశ, స్వేచ్ఛ, గౌరవంతో కూడినదని వ్యాఖ్యానించారు. ఇది స్వాతంత్ర్యం, సమానత్వంతో కల్పించిన అవకాశం అని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం స్త్రీ శక్తి, ఉచిత బస్సు ప్రయాణ పథకంతో మహిళలకు సాధికారత కల్పించడం గర్వంగా ఉందని మంత్రి లోకేశ్ అన్నారు.

## బలహీనపడ్డ అల్పపీడనం

**విశాఖపట్నం, ఆగస్టు 16 (నినాదం) :** అల్పపీడనం బలహీనపడడంతో ఆంధ్రాలో పలుచోట్ల వర్షాలు కురుస్తాయి. దీంతో జాగ్రత్తగా ఉండాలని అధికారులు సూచించారు. ఒడిశా, ఉత్తరాంధ్ర ప్రాంతాల మధ్య అల్పపీడనం బలహీనపడిందని విశాఖ వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు. విశాఖ మీదుగా తూర్పు మధ్య బంగాళాఖాతంలో రుతుపవనాల ద్రోణి కొనసాగుతోందని పేర్కొన్నారు. దీని ప్రభావంతో ఆదివారం ఉత్తర కోస్తా, దక్షిణ కోస్తాలో చాలా చోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశముందని పేర్కొన్నారు. గంటకు 40 నుంచి 50 కి.మీ వేగంతో ఈదురు గాలులు వీస్తాయని తెలిపారు. ఉత్తరాంధ్రలోని అన్ని పోర్టుల్లో మూడో నంబరు ప్రమాద హెచ్చరిక జారీ చేసినట్టు- చెప్పారు. పార్వతీపు రం మన్యం జిల్లాకు ఆరెంజ్ అలెర్ట్, ఆదివారం విశాఖ, అనకా పల్లి, అల్లూరి, కాకినాడ జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ జారీ చేయనున్నట్లు విశాఖ వాతావరణ కేంద్రం అధికారి తెలిపారు.


**హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్**

HINDUJA HOUSING FINANCE

CIN U65922TN2015PLC10093,

ప్రధాన కార్యాలయం: నెం. 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట, చెన్నై- 600015, www.hindujahousingfinanace.com

**అనుబంధం-4 (రూల్ 8(1)) స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)**

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్ 2002 (యాక్ట్ 54 ఆఫ్ 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని సెక్షన్ 13(12)తో పాటు రూల్ 3 క్రింద హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు అధికారాలను వినియోగించుకుంటూ, దిగువ తెలిపిన రుణగ్రహీత/లకు/హామీదారు/ల/కు డిమాండ్ నోటీసును జారీ చేసినారు. సదరు నోటీసు అందిన తేదీ నుండి 60 రోజుల తర్వాత రుణగ్రహీత(లు) / హామీదారు(లు) మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, దిగువ సంతకందారుడు సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ నియమాలు, 2002లోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (4)తో పాటు చదవబడిన నియమం 8 కింద అతనికి ఇవ్వబడిన అధికారాలను ఉపయోగించి క్రింద వివరించిన ఆస్తిని **భౌతికముగా** స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీత/లకు/హామీదారు/ల/కు మరియు సాధారణ ప్రజలకు తెలియజేయడమైనది.

| క్ర. సం. | దరఖాస్తు నెం. రుణగ్రహీత మరియు సహ రుణగ్రహీతలు పేరు మరియు చిరునామా | డిమాండ్ నోటీస్ తేది మరియు మొత్తం | తేది నాటికి బకాయి మొత్తం | భౌతిక స్వాధీనత తేది |
|---|---|---|---|---|
| 1 | 1. శ్రీ గౌతమ్ చిటిపిరాళ్ల తండ్రి చెన్నకేశవులు రెడ్డి, 2. శ్రీ చెన్నకేశవులు రెడ్డి చిటిపిరాళ్ల తండ్రి మునిరత్నం రెడ్డి, నివాసం: డోర్ నెం: 9-18, చిటిపిరాళ్ల పాకాల, చిటిపిరాళ్ల, పూతలపట్టు, చిత్తూరు బై పాస్ రోడ్, చిత్తూరు, చిత్తూరు జిల్లా, ఆం.ప్ర.- 517112. LAN NO: AP/NLR/VERN/A000000255. | 13.07.2023 రూ. 26,78,402 /- (రూపాయలు ఇరవై ఆరు లక్షల డెబ్బై ఎనిమిది వేల నాలుగు వందల రెండు మాత్రమే) | 28-05-2024 | 12-08-2025 |
| | **సెక్యూర్డ్ ఆస్తి వివరణ. (స్థిరాస్తి):-** శ్రీ బాలాజీ రిజిస్ట్రేషన్ జిల్లా, పాకాల ఉప జిల్లా, పాకాల మండలం, బైనపల్లి గ్రామ పంచాయతీ, ఆదేనపల్లి గ్రామం మజారా, దాసల్లపల్లి, సర్వే నెం. 62-3 లో 0.25 సెంట్ల భూమి మరియు దానిలో డోర్ నెం. 9-18 ఉన్న మోల్డింగ్ ఇల్లు. **సరిహద్దులు: తూర్పు:** కార్యనిర్వాహకుడి భూమి మరియు రోడ్డు, **దక్షిణం:** కార్యనిర్వాహకుడి భూమి, **పశ్చిమం:** కార్యనిర్వాహకుడికి చెందిన మామిడి తోట భూమి, **ఉత్తరం:** కార్యనిర్వాహకుడికి చెందిన మామిడి తోట భూమి. ఈ సరిహద్దులలో 4386 చదరపు అడుగులు లేదా 487.33 చదరపు గజాల ఖాళీ స్థలం, అందులో 1386 చదరపు అడుగులు విస్తీర్ణంలో అసెస్మెంట్ నెం. 76తో రూఫ్ ఇల్లు. ఈ ఇంటికి ఫిక్సెడ్ తలుపులు, తలుపు ఫ్రేమ్‌లు, కిటికీలు, ఒక అడుగు స్థలం, సీలింగ్ మెటీరియల్స్, విద్యుత్ ఫిట్టింగ్‌లు, వైరింగ్, కరెంట్ సర్వీస్, సెక్యూరిటీ డిపాజిట్, బాత్రూమ్, లాట్రిన్, బాత్రూమ్, ట్యాంక్, కాంపౌండ్ వాల్స్ మొదలైనవి, అందులోని అన్ని అనుభోగ హక్కులతో సహా. | | | |

ప్రత్యేకించి రుణగ్రహీత/లు/ హామీదారు/లు మరియు సాధారణ ప్రజానీకమునకు హెచ్చరించడమేమనగా సదరు ఆస్తితో వ్యవహరించరాదనియూ, మరియు సదరు ఆస్తితో వ్యవహరించినట్లయితే పైన తెలిపిన డిమాండ్ చేసిన మొత్తము మరియు దానిపై తదుపరి వడ్డీ కొరకు హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారి చార్జీకి లోబడి ఉండును.

ప్రదేశం: కర్నూల్, తేది: 16/08/2025 — సం/- (అధీకృత అధికారి), హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్


## రజనీకాంత్ స్టైలే వేరు

**నేటి తరంలోనూ రజనీకి అభిమానులు**

**అభినందనలు తెలిపిన పవన్ కళ్యాణ్**



**అమరావతి, ఆగస్టు16 (నినాదం) :** అగ్ర కథానాయకుడు రజనీకాంత్ సినిమా ఇండస్ట్రీలోకి అడుగు పెట్టి 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ శుభాకాంక్షలు చెప్పారు. నటుడిగా స్వర్ణోత్సవ సంబరాలు చేసుకుంటున్న రజనీకాంత్ మరిన్ని విభిన్న పాత్రలతో సినీ ప్రియులను మెప్పించాలని ఆకాంక్షించారు. వెండితెరపై 'సూపర్ స్టార్ రజని' అని టైటిల్ కనిపించగానే థియేటర్లు ఏ విధంగా మార్మోగుతాయో పలుమార్లు చెన్నైలో చూశా. తరాలు మారుతున్నా సినీ ప్రియుల్లో ఆ ఆనందోత్సాహాల వన్నె తగ్గలేదు. ఆ స్థాయి అభిమానులను దక్కించుకున్న కథానా యకుడు రజనీకాంత్. నటుడిగా అయిదు దశాబ్దాల ప్రస్థానాన్ని పూర్తి చేసుకున్నారు. సినీ జీవితంలో స్వర్ణోత్సవం చేసుకుంటున్న సూపర్ స్టార్ రజనీకాంత్‌కి హృదయ పూర్వక శుభాకాంక్షలు. ఆయన ప్రయాణం ఎందరికో స్ఫూర్తిగా నిలిచింది. ప్రతినాయక పాత్ర పోషించినా, కథానాయకుడిగా మెప్పించినా తనదైన స్టైల్‌ను చూపించి ప్రేక్షకుల మదిలో చెరగని ముద్ర వేశారు. ఆయన నడకలో, సంభాషణలు పలకడంలో, హావభావ విన్యాసంలో ప్రత్యేకతను చూపిస్తారు. రజనీకాంత్‌స్టైల్‌కి నవతరం ప్రేక్షకుల్లోనూ అభిమానులున్నారు. నటు-డిగా స్వర్ణోత్సవ సంబరాలు చేసుకుంటున్న రజనీకాంత్ మరిన్ని విభిన్న పాత్రలతో సినీ ప్రియులను మెప్పించాలని ఆకాంక్షిస్తున్నాను. ఆయనకు సంపూర్ణ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు అందించాలని భగవంతుణ్ని ప్రార్థిస్తున్నానని పేర్కొన్నారు.

# ఫోటో గ్రఫీ పోటీల్లో సందేశాత్మకచిత్రాలు

**పలవురు ఫోటో గ్రాఫర్ల**

**చిత్రలను అభినందించిన కలెక్టర్**

**విజయవాడ, ఆగస్టు 16 (నినాదం) :** ఆగస్టు 19న ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఫొటోగ్రఫీ పోటీల్లో ఔత్సాహిక ఫొటోగ్రాఫర్లు పంపిన ఛాయాచిత్రాలు ప్రతి ఒక్కరిలో ఆలోచనలు రేకెత్తించేలా ఉన్నాయని.. ప్రతి ఛాయాచిత్రం కళాత్మక సందేశాన్ని అందిస్తున్నాయని.. పోటీల్లో గెలుపొందిన విజేతలకు అభినందనలు తెలియజేస్తున్నట్లు కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో నిర్వహించిన ఫొటోగ్రఫీ పోటీల్లో గెలుపొందిన విజేతల వివరాలను శనివారం జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ కలెక్టరేట్‌లో ఆయన ఛాంబర్ నందు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫొటోగ్రాఫర్లలో నైపుణ్యాన్ని మరింత పెంచడంతో పాటు- వారిని ప్రోత్సహించేందుకు ఫొటోగ్రఫీ పోటీ-లను నిర్వహించడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ పథకాలతో పాటు- పర్యాటక, సాంస్కృతిక రంగాలతో పాటు- ఉత్తమ ప్రెస్ ఫొటోలతో మూడు విభాగాల్లో పోటీ-లు నిర్వహించడం జరిగిందన్నారు. పోటీ-ల్లో మొత్తం 186 ఫొటో ఎంట్రీ-లు రాగా వీటిని ఆరుగురు సభ్యులతో కూడిన న్యాయనిర్ణేతల బృందం ఎంట్రీలను పరిశీలించి విజేతలను ఎంపిక చేయడం జరిగిందన్నారు. మొదటి విభాగమైన పర్యాటక ప్రాంతాలు, స్వచ్ఛాంధ్ర, యోగాంధ్ర అంశంలో జీవన్ రావు (ది హిందూ), సీహెచ్‌వీ మస్తాన్ (ది హాన్స్ ఇండియా), కేవీఎస్ గిరి (ది హిందూ) ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు సాధించగా.. సి.మల్లికార్జున్ (ఈనాడు), పి.రాజేష్ (ఆంధ్రజ్యోతి), ఎం.ప్రశాంత్ (ది ఇండియన్ ఎక్స్‌ప్రెస్), సీహెచ్ నారాయణరావు (దక్కన్ క్రానికల్), పి.ప్రసాద్ (ఎస్‌డీఎంఎస్‌డీ), ఎస్ఎస్ విజయబాబు (-టైమ్స్ ఆఫ్ ఇండియా) ప్రోత్సాహక బహుమతులు సాధించారని వివరించారు.

## రియల్ లైఫ్‌కి రా నాయనా..

**సిద్ధార్థ్ రెడ్డికి అఖిల ప్రియ కౌంటర్..**



**కర్నూలు, ఆగస్టు 16 (నినాదం) :** వైఎస్ జగన్, బైరెడ్డి సిద్ధార్థ్ రెడ్డిపై ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. పులివెందుల జెడ్పీటీసీ ఓటమితో జగన్ మైండ్ బ్లాంక్ అయినట్లుందని సెటైర్లు వేశారు. శనివారం కర్నూలులోని మహిళా జైలును సందర్శించారు భూమా అఖిల ప్రియ. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన ఆమె.. జగన్‌పై విరుచుకుపడ్డారు. జగన్ మానసిక పరిస్థితి బాగోలేదని చాలా మంది అనుకుంటున్నారని అన్నారు. పులివెందుల, ఒంటిమిట్ట జెడ్పీటీసీ ఎన్నికలతో అక్కడి ప్రజలకు స్వేచ్ఛ వచ్చిందన్నారు. ఇవే చివరి ఎన్నికలు అని జగన్ భయపడుతున్నారేమో అంటూ సెటైర్లు వేశారు. చంద్రబాబు పాలనను ఎవరు అడ్డుకోలేరన్నారు. వందేళ్ల వరకు ప్రజలు బాగా ఉండాలని చంద్రబాబు నిత్యం కష్టపడుతున్నారని అఖిల ప్రియ చెప్పుకొచ్చారు. చంద్రబాబును విమర్శించే ముందు వైసీపీలో నాయకులు ఉంటారో లేదో జగన్ తెలుసుకోవాలని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. పక్కా ఆధారాలతోనే లిక్కర్ స్కామ్‌లో అరెస్టులు జరుగుతున్నాయని చెప్పారు. అర్ధరాత్రి గోడలు దూకి ఎవరిని అరెస్టు చేయడం లేదన్నారు.

**సిద్ధార్థ్ రెడ్డిపై సెటైర్లు..**

ఇదే సమయంలో వైసీపీ యువ నాయకుడు బైరెడ్డి సిద్ధార్థ్ రెడ్డిపై అఖిల ప్రియ సెటైర్లు వేశారు. ఆయన చేసిన కామెంట్స్‌కి కౌంటర్ ఇచ్చారు. 'బైరెడ్డి సిద్ధార్థ్ రెడ్డి మాటకారి. నా యాసతో యూత్ అట్రాక్ట్ అవుతారు. ఫాలోవర్స్, లైకులు, షేర్స్ ఉంటే చాలు అనుకుంటున్నాడు. రీల్ లైఫ్ నుంచి రియల్ లైఫ్ లోకి వచ్చి రాజకీయాలు తెలుసుకోవాలి. రీల్ లైఫ్ రాజకీయాలు వేరు. ఫీల్డ్ లో ఉండి చేసే రాజకీయాలు వేరు.' అంటూ సెటైర్లు వేశారు. బైరెడ్డి సిద్ధా్ర రెడ్డికి రాజకీయాలు తెలియవని.. తెలుసుకొని మాట్లాడితే బాగుంటుందని అఖిల ప్రియ హితవు చెప్పారు. పులివెందుల, ఒంటిమిట్ట జెడ్పీటీసీ ఎన్నికల్లో వైసీపీకి డిపాజిట్లు కూడా రాని విషయాన్ని బైరెడ్డి సిద్ధార్థ్ రెడ్డి తెలుసుకోవాలంటూ చురకలంటించారు.

## స్త్రీశక్తి పథకంతో మహిళలకు భరోసా

**ఆనాడు ఎన్టీఆర్..నేడు బాబు కృషి అభినందనీయం**

**మాజీమంత్రి పీతల సుజాత వెల్లడి**



**అమరావతి, ఆగస్టు 16 (నినాదం) :** ఆడబిడ్డలను వృద్ధిలోకి తీసుకురావాలన్న సిద్ధాంతమే తెలుగుదేశం పార్టీ విధానమని ఏపీడబ్ల్యూజేఎఫ్ ఛైర్ పర్సన్, మాజీ మంత్రి పీతల సుజాత అన్నారు. ఆనాడు ఎన్టీఆర్ మహిళల హక్కుల కోసం అనేక సంస్కరణలు తీసుకొచ్చారని గుర్తు చేశారు. సీఎం చంద్రబాబు నాయుడు డ్వాక్రా అనే విత్తనం వేసి.. నేడు కోటి మంది మహిళలు వాళ్ల కుటుంబాలకు ఆసరగా నిలిచేలా చేశారని ఆమె కొనియాడారు. మహిళలకు అవకాశాలు కల్పిస్తే ఏదైనా చేస్తారని, అద్భుతాలు సృష్టిస్తారని పీతల సుజాత ధీమా వ్యక్తం చేశారు. మహిళల కోసం స్త్రీ శక్తి పథకాన్ని ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ-సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేష్‌లకు రాష్ట్ర మహిళల తరపున ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యమంత్రి మహిళలకు ఇచ్చిన కానుక స్త్రీ శక్తి పథకమని పేర్కొన్నారు. రాఖీ పండుగలా ఈ స్త్రీ శక్తి పథకాన్ని కూడా మహిళలంతా చిరస్థాయిగా గుర్తుపెట్టు-కుంటారని ఆశాభావం వ్యక్తం చేశారు. మహిళల కోసం ఇలాంటి మంచి పథకాన్ని ప్రవేశపెడితే వైసీపీ పేటీ-ఎం బ్యాచ్ వ్యతిరేకంగా మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్త్రీ శక్తి పథకంపై విమర్శలు చేయడం వైసీపీ నాయకుల దిగజారుడు తనానికి నిదర్శనమని విమర్శించారు. వైఎస్ భారతి కూడా జీరో ఛార్జీతో పులివెందుల నుంచి అమరావతికి రావొచ్చని సుజాత చెప్పుకొచ్చారు. అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే చంద్రబాబు హామీ ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామన్నారు. ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉంటే అంతమందికీ తల్లికి వందనం అందజేశామని తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వంలో ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉంటే అంతమందికి తల్లికి వందనం ఇస్తామని చెప్పి.. ఒక్కరికే పరిమితం చేశారని ఆరోపించారు. అమరావతి అభివృద్ధి, పోలవరం నిర్మాణం, రహదారుల విస్తరణ వంటి అనేక కార్యక్రమాలను వేల కోట్లతో చేపడుతున్నట్లు పేర్కొన్నారు. రాబోయే నాలుగేళ్లలో మరిన్ని పథకాలను అమలు చేసి రాష్ట్రాన్ని ప్రగతి పథంలో తీసుకెళ్తామని సుజాత స్పష్టం చేశారు.

## మరోమారు పోలవరం కాఫర్ డ్యామ్‌కు దెబ్బ



**పోలవరం,ఆగస్టు16 (నినాదం) :** గత పది రోజులుగా ఎగువన కురుస్తున్న భారీ వర్షాలకు పోలవరం ప్రాజెక్ట్‌కు వరదనీరు పోటెత్తింది. దీంతో ఎగువ కాఫర్ డ్యాంలో కొంత భాగం పాడైనట్టు తెలుస్తోంది. 10 అడుగుల వెడల్పు, 8 అడుగుల లోతున కాఫర్ డ్యాంకు డ్యామేజ్ వాటిల్లినట్టు చెబుతున్నారు. ఇప్పటికే 2022 ఆగస్ట్ భారీ వరదలకు ఎగువ కాఫర్ డ్యాం సీపేజ్ కొంతమేర దెబ్బతింది. దిగువన బట్రస్ డ్యాం నిర్మా ణం, ఎగువన ఎత్తు, వెడల్పు పెంచిన చోటే ఇప్పుడు కొంతమేర నిర్మాణం దెబ్బతిన్నట్టు- సమాచారం. అయితే, దీనివల్ల పెద్దగా నష్టం లేదని ఇరిగేషన్ అధికారులు చెబుతున్నారు. దెబ్బతిన్న ప్రాంతంలో మరమ్మతులు కూడా పూర్తి చేసినట్టు- అధికారులు వెల్లడించారు. కాపర్ డ్యాం నుంచి సీపేజ్ కొనసాగుతుండడంతో.. ఎప్పటికప్పుడు డీ వాటరింగ్ చేస్తూ డయాఫ్రం వాల్ నిర్మాణ పనులు చేపడుతున్నట్టు తెలుస్తోంది.


## బంగాళాఖాతంలో మరో అల్పపీడనం

**విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడి**



**అమరావతి, ఆగస్టు 16 (నినాదం) :** వాయువ్య బంగాళాఖాతం, దానిని ఆనుకుని ఉన్న పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో మరోక అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడించింది. భారత వాతావరణ శాఖ సూచన మేరకు దక్షిణ ఛత్తీస్‌గఢ్ దాని పరిసర ప్రాంతాల్లో అల్పపీడనం కొనసాగుతోందని చెప్పింది. వీటి ప్రభావంతో రానున్న మూడు రోజుల పాటు- కోస్తాలో చెదురుమదురుగా భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని స్పష్టం చేసింది. ఇక రాయలసీమలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. అలాగే వీటితో పాటు- ఈదురు గాలులు వీచే అవకాశం ఉందంది. ఈ నేపథ్యంలో మంగళవారం వరకు సముద్రంలో చేపల వేటకు వెళ్లరాదని మత్స్యకారులకు సూచించింది. అలాగే ఈదురు గాలులతోపాటు- భారీ వర్షాల నేపథ్యంలో చెట్ల కింద, శిథిలావస్థలోనున్న భవనాలు, హోర్డింగ్స్ వద్ద ఉండ వద్దని ప్రజలకు రాష్ట్ర విపత్తుల సంస్థ హెచ్చరించింది. అదే విధంగా లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని.. అలాగే జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది. ఇక అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి జిల్లాల్లో ఒక మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. మిగిలిన జిల్లాల్లో తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వివరించింది. సోమవారం అంటే ఆగస్టు 16.. తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వివరించింది. శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ, కోనసీమ, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం జిల్లాల్లో అక్కడక్కడ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. మిగతా జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది.

## శ్రీవాణి ట్రస్టు దర్శన టికెట్లకు భారీ డిమాండ్..



**తిరుమల, ఆగస్టు 16 (నినాదం) :** తిరుమలలో శ్రీవాణి ట్రస్టు దర్శన టికెట్లకు భక్తుల నుంచి భారీ డిమాండ్ నెలకొంది. దర్శనం టికెట్ల కోసం ముందు రోజు నుంచే భక్తులు క్యూ లైన్ల వద్ద వేచి ఉంటున్నారు. కరెంటు బుకింగ్ కింద కేవల 800 టిక్కెట్లు మాత్రమే కేటాయిస్తున్నారు. ఆ టిక్కెట్లన్నీ గంట వ్యవధిలోనే పూర్తవుతున్నాయి. దీంతో అప్పటికే క్యూ లైన్లో వేచి వున్న భక్తులు టికెట్ల కోసం ఆందోళనకు దిగుతున్నారు. టికెట్ల కోసం నిరసనకు దిగ్గిన భక్తులకు సర్ది చెప్పలేక టీటీడీ సిబ్బంది అవస్థలు పడుతున్నారు. శ్రీవాణి టిక్కెట్లను శనివారం ఉదయం 10 గంటలకు టికెట్ల జారీ చేస్తామని టీటీడీ అధికా రులు చెప్పారు. అయితే భక్తుల రద్దీ నేపథ్యంలో శుక్రవారం రాత్రే టికెట్లను జారీ చేశారు. టికెట్లు దొరకని భక్తులు అన్నమయ్య భవనం ఎదుట నిరసనకు దిగారు. తిరుమలలో ఆందోళనలు చేస్తే కేసులు పెడతామని పోలీసులు హెచ్చరించడంతో భక్తులు వెనక్కి తగ్గారు. టికెట్లకు వున్న డిమాండ్ నేపథ్యంలో శ్రీవాణి దర్శన టిక్కెట్ల కోటాను పెంచాలంటూ టీటీడీ చైర్మన్‌కు పలువురు భక్తులు విజ్ఞాపన పత్రాన్ని అందించారు.

## ఇదేనా జగన్ మార్క్ దేశభక్తి : సోమిరెడ్డి

**అమరావతి, ఆగస్టు 16 (నినాదం) :**

మాజీ సిఎంగా జగన్ పంద్రాగస్ట్ రోజు జాతీయ జెండా ఎగరేయకపోవడం దారుణ మని, ఆయన మూర్ఖత్వానికి నిదర్శనమని మాజీమంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు. గన్‌రెడ్డీ.. ఎందుకంత అహం కారమని తెదేపా ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ప్రశ్నిం చారు. ఈమేరకు ఆయన సోషల్‌మీడియాలో పోస్టు చేశారు. లక్షల మంది ప్రాణాలర్పించి స్వాతంత్ర్యం సాధించిన రోజు గుర్తు లేదా అని నిలదీశారు. జగన్.. మీరు ఒక పార్టీ అధ్యక్షుడు, మాజీ సీఎం విషయమైనా గుర్తుందా? పులివెందుల ఫలితంతో అసహనంగా ఉంటే మాత్రం జాతీయ పండగ మరిచిపోతారా? మీ రాజకీయ జీవితంలో ఇదో బ్లాక్ మార్క్ అని సోమిరెడ్డి మండిపడ్డారు.

## బస్సు ప్రయాణంలోనూ మోసమా?

**ఇచ్చిన హామీలను నెరవేర్చే దమ్మేది**

**వైఎస్సార్‌సీపీ మహిళా అధ్యక్షురాలు వరుదు కళ్యాణి**



**విశాఖపట్నం, ఆగస్టు 16 (నినాదం) :** ఉచిత బస్సు పేరుతో మహిళా ఆశలను బస్ టైర్ల కింద తొక్కేశారంటూ వైఎస్సార్‌సీపీ మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు వరుదు కళ్యాణి మండిపడ్డారు. శనివారం ఆమె మీడియా సమా వేశంలో మాట్లాడుతూ.. ఉచిత బస్సు ప్రయాణం పేరుతో మహిళను మోసం చేశారంటూ చంద్రబాబు సర్కార్‌ని నిలదీశారు. దుర్గమ్మ పాదాల చెంత చంద్రబాబు, పవన్ కళ్యాణ్ లోకేష్ మహిళను మోసం చేశారంటూ ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. 16రకాల బస్సులు ఉంటే కేవలం ఐదు రకాల బస్సుల్లో ఉచిత ప్రయాణానికి అనుమతి ఇచ్చారు. ఎన్నికలు ముందు రాష్ట్రవ్యా ప్తంగా అన్ని బస్సుల్లో ప్రయాణం చేయొచ్చంటూ హామీ ఇచ్చారు. శ్రావణ శుక్రవారం రోజున మహిళలను చీటింగ్ చేశారు. మహిళలను మోసం చేయడం సూపర్ హిట్ నా..?. చీఫ్ మినిస్టర్ అంటే చంద్రబాబు చీటింగ్ మాస్టర్‌గా మారారు. కూటమి ప్రభుత్వం అంటే కోతల ప్రభుత్వంగా మారిందని వరుదు కల్యాణి దుయ్యబట్టారు. 16పదహారు రకాల బస్సుల్లో ఉచిత ప్రయాణానికి మహిళలకు అనుమతి ఇవ్వాలి. పది 15 బస్సులు మారితే గానీ తిరుపతి వెళ్లడం సాధ్యం కాదు. లగేజీతో మహిళలు 15 బస్సులు మారి తిరుపతి వెళ్లగలరా..?. తిరుపతి శ్రీకాళహస్తి కాణిపాకం అన్నవరం, విజయవాడ నో ఫ్రీ బస్.. రెండున్నర కోట్ల మంది మహిళను మోసం చేశారు. చంద్రబాబు లోకేష్ పవన్ కళ్యాణ్ ప్రత్యేక విమానాల ఖర్చు తగ్గించుకుంటే మహిళలు అందరూ అన్ని బస్సుల్లో ఉచితంగా ప్రయాణం చేయొచ్చని అంటూ వరుదు కళ్యాణి కళ్యాణి వ్యాఖ్యానించారు. లోకేష్ మీ మేనత్తలు ఏనాడైనా మీ నాన్నకు రాఖీలు కట్టారా?. మీ ఇంటి శుభకార్యాల్లో మీ మేనత్తలను మీ నాన్నా పిలిసారా?. హెరిటేజ్‌లో ఎంత వాటా మీ నాన్న మీ మేనత్తలకు ఇచ్చారు?. మహిళా గౌరవం గురించి మాట్లాడే అర్హత లోకేష్‌కు ఉందా?. పవన్ కళ్యాణ్ తల్లిని పది కోట్లు- ఖర్చు చేసి లోకేష్ తిట్టించలేదా? అంటూ వరుదు కళ్యాణి ప్రశ్నించారు.


## జిల్లాలో ఉగ్ర కదలికలతో ఉలిక్కిపాటు

**ధర్మవరంలో నూర్ మహ్మద్ షేక్ అరెస్ట్**

**జేషే మహ్మద్ ఉగ్రవాదులతో లింకులు**

**అరెస్ట్ చేసి జైలుకు తరలించిన పోలీసులు**

**శ్రీసత్యసాయి, ఆగస్టు 16 (నినాదం) :** జిల్లా కేంద్రంలో ఉగ్ర కదలికలతో తెలుగు రాష్ట్రాలు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డాయి. అయితే.. ఇప్పటికే ఉగ్రవాది నూర్ మహమ్మద్ షేక్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ మేరకు ఏపీలో ఉగ్ర కదలికలపై నిఘావర్గాలు, ఏపీ పోలీసులు ఫోకస్ పెట్టారు. ధర్మవరంలో నూర్ మహమ్మద్ షేక్‌ను అరెస్ట్ చేసినట్లు పోలీసులు తెలిపారు. మహమ్మద్‌కు పాకిస్తాన్‌కు చెందిన జైషే మహమ్మద్ అనే ఉగ్రవాద సంస్థతో లింకులు ఉన్నట్లు ఇంటెలిజెన్స్ బ్యూరో(ఐబీ) గుర్తించింది. భారతదేశంలో నిషేధించిన ఉగ్రవాద సంస్థలకు చెందిన వాట్సప్ గ్రూపుల్లో సభ్యుడిగా ఉన్నట్లు ఐబీ అధికారులు పేర్కొన్నారు. ముస్లిం యువతను అతడు ఉగ్రవాదం వైపు మళ్లిస్తున్నట్లు అధికారులు చెబుతున్నారు. ఆన్‌లైన్ కాల్స్ ద్వారా పాకిస్తాన్‌లోని జైషే మహమ్మద్, ఇతరులతో మాట్లాడినట్టు వివరించారు. అలాగే.. ఏపీలో ఇస్లామిక్ మూవ్‌మెంట్ ఆఫ్ ఇండియా(సిమీ) ఉగ్రవాద సంస్థతో సంబంధాలు ఉన్న స్టూడెంట్స్‌ను గుర్తించినట్లు అధికారులు చెప్పారు. పాకిస్థాన్‌లోని ఉగ్రవాద సంస్థలతో ఫోన్‌లో చాటింగ్ చేస్తున్న శ్రీసత్యసాయి జిల్లా ధర్మవరం యువకుడు నూర్ మహమ్మద్‌పై పోలీసులు కేసు నమోదు చేశారు. ఎన్ఐఏ, కౌంటర్ ఇంటెలిజెన్స్ నుంచి కీలక సమాచారం అందడంతో అప్రమత్తమైన ధర్మవరం పోలీసులు గత కొద్ది రోజులుగా అతనిపై నిఘాపెట్టారు. గత రాత్రి నూర్ మహమ్మద్ ఇంటి పరిసరాల్లో రెక్కీ నిర్వహించారు. తెల్లవారుజామున డీఎస్పీ నర్సింగప్ప ఆధ్వర్యంలో పోలీసుల బృందం నిందితుడి ఇంటికి వెళ్లి సోదాలు చేశారు. అతను ధర్మవరం మార్కెట్ సమీపంలోని సల్మాన్ బిర్యానీ సెంటర్‌లో పనిచేస్తున్నాడు. నిందితుడిని పోలీసులు అరెస్టు చేయడంతో అక్కడి ప్రజలు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. నూర్.. పాకిస్థాన్ ఉగ్రవాద సంస్థల ప్రభావానికి లోనైనట్టు- పోలీసుల ప్రాథమిక విచారణలో వెల్లడైంది. నిందితుడు పాక్‌లోని ఉగ్రసంస్థలతో నిత్యం వాట్సాప్ చాటింగ్ చేస్తూ.. సుమారు 30 ఉగ్రవాద సంస్థల్లో సభ్యుడిగా ఉన్నట్టు గుర్తించారు. నిందితుడి ఇంట్లో కొన్ని సిమ్ కార్డులు, ఉగ్రవాదాన్ని ప్రేరేపించే పుస్తకాలు స్వాధీనం చేసుకున్న పోలీసులు వాటిని విశ్లేషిస్తున్నారు. సిమ్ కార్డులు ఎక్కడ కొనుగోలు చేశాడు? ఎలా వినియోగిస్తున్నాడు? ఒక్కో సిమ్ కార్డుతో ఎన్ని వాట్సాప్ గ్రూప్‌ల్లో సభ్యుడిగా ఉన్నాడు? ఏయే విషయాలపై చాటింగ్ చేశాడన్న విషయాలను పరిశీలిస్తున్నారు. ఫోన్ కాల్స్‌కు సంబంధించిన సమాచారం కోసం ఆయా సిమ్ నెట్ వర్క్ సంస్థల నుంచి సేకరించేందుకు అధికారికంగా మెయిల్స్ పెడుతున్నారు. సింధూర్ ఘటన తరువాత పాకిస్థాన్‌లోని తీవ్రవాద సంస్థలతో నూర్ మహమ్మద్ ఎక్కువ సార్లు మాట్లాడినట్టు సమాచారం. నిందితుడు నూర్ మహమ్మద్‌ను పోలీసులు ఉదయం నుంచి సాయంత్రం వరకు విచారించారు. నిందితుడి కుటుంబంలో తగాదాల కారణంగా భార్య.. నూర్ మహమ్మద్‌ను వదిలి వేరుగా ఉంటున్నట్టు- పోలీసులకు సమాచారం అందింది. ఈ క్రమంలోనే తాడిపత్రిలో ఓ మహిళతో ఇతనికి వివాహేతర సంబంధం ఉన్నట్టుగా గుర్తించిన పోలీసులు.. ఆమె గురించి మధ్యాహ్నం వరకు విచారించారు. పాకిస్థాన్ తీవ్రవాద సంస్థలతో ఆ మహిళకు కూడా ఏమైనా సంబంధాలు ఉన్నాయా?అన్న కోణంలో ప్రశ్నించారు. మార్కెట్ సమీపంలోని సల్మా బిర్యానీ హోటల్ చుట్టపక్కల కూడా నిందితుడికి సంబంధించిన కొంత సమాచారాన్ని పోలీసులు సేకరించారు. నిందితుడు నూర్ పై పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేసిన పోలీసులు, సాయంత్రం ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం కదిరిలో న్యాయమూర్తి ఎదుట హాజరుపర్చారు. నూర్ అహ్మద్‌కు న్యాయమూర్తి ఈ నెల 29 వరకు రిమాండ్ విధించారు. అనంతరం నిందితుడిని ధర్మవరం పోలీసులు కడప జైలుకు తరలించారు. నూర్ మహమ్మద్‌ను విచారిస్తుండగానే ధర్మవరం ఎర్రగుంట కాలనీకి చెందిన రియాజ్ అనే ఆటో డ్రైవర్ భారతదేశానికి వ్యతిరేకంగా, పాక్‌కు అనుకూలంగా వాట్సాప్ డీపీ పెట్టుకున్న విషయాన్ని పోలీసులు గుర్తించారు. రియాజ్‌ను కూడా అదుపులోకి తీసుకొని డీఎస్పీ కార్యాల యంలో విచారిస్తున్నారు. అయితే, నూర్ మహమ్మద్‌కు, రియాజ్‌కు సంబంధాలున్నట్లు- పోలీసులకు ఎలాంటి ఆధారాలు లభించలేదనేది సమాచారం. ఏప్రిల్ 25న పది మంది అనుమానితులను నిఘా వర్గాలు గుర్తించాయని ఐబీ అధికారులు తెలిపారు. విజయవాడలో నలుగురు.. శివారు ప్రాంతాల్లో మరో ఆరుగురిని గుర్తించినట్లు- చెప్పుకొచ్చారు. ఏసీ మెకానిక్లుగా, మసీదుల దగ్గర భిక్షాటన, బడ్డీకొట్లలో పనులు చేస్తూ.. సిమీకి పని చేస్తున్నారని పేర్కొన్నారు. జులై 2న అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటిలో ఇద్దరు ఉగ్రవాదులను అదుపులోకి తీసుకున్నట్లు- గుర్తు చేశారు. 30 ఏళ్ల నుంచి ఈ ప్రాంతంలోనే మకాం వేసి ఉన్నట్లు- ఇంటె-లిజెన్స్ బ్యూరో గుర్తించినట్లు- చెప్పుకొచ్చారు. రాయచోటిలోని కొత్తపల్లి ప్రాంతంలో ఇళ్లు అద్దెకు తీసుకుని చీరల వ్యాపారం చేసుకుంటున్న సోదరులు అబూబకర్ సిద్దిఖీ, మహమ్మద్ అలీ తెరవెనక భారీ బాంబు పేలుళ్లకు కుట్ర చేసినట్లు- ఐబీ అధికారులు వెల్లడించారు. 2011లో బీజేపీ అగ్రనేత ఎల్కే అద్వానీ రథయాత్ర సందర్భంగా మధురైలో బాంబులు పేల్చడానికి కుట్ర చేశారని పేర్కొన్నారు. 1995లో చెన్నైలోని చింతాద్రిపేట హిందూ మున్నాని కార్యాలయంపై బాంబు దాడి కేసులోనూ ఇద్దరు సోదరులు నిందితులుగా ఉన్నట్లు- గుర్తించినట్లు- చెప్పుకొచ్చారు. అదే ఏడాది పార్సిల్ బాంబు పేల్చిన కేసులోనూ.. 1999లో చెన్నై, తిరుచ్చి, కోయంబత్తూర్, కేరళ ప్రాంతాల్లో వరసగా ఏడు చోట్ల బాంబు పేలుళ్లు జరిపిన ఘటనలో వీరిద్దరూ ప్రధాన నిందితులను తెలిపారు. మే 18న విజయనగరంలో ఉగ్ర కుట్రలను ఏపీ పోలీసులు భగ్నం చేసిన విషయం తెలిసిందే. ఇద్దరు ఉగ్రవాద కార్యకలాపాలు కొనసాగిస్తున్న సిరాజ్, సమీర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ మేరకు ఉగ్ర కార్యకలాపాలపై ఏపీ పోలీసులు , కఖఆ సంయుక్తంగా విచారణ చేపట్టింది. విజయనగరం, హైదరాబాద్, బెంగుళూరు, తమిళనాడులో భారీ పేలుళ్లకు కుట్ర పన్నినట్లు గుర్తించినట్లు చెప్పారు. అహీం అనే సంస్థతో ఉగ్ర కార్యకలాపాల విస్తృతికి సిరాజ్, సమీర్ స్లీపర్ సెల్స్ ఏర్పాటు- చేశారని దర్యాప్తు బృందాలు గుర్తించినట్లు- పేర్కొన్నారు. ముస్లిం మహిళలను వివాహం చేసుకున్న ఇతర మతస్తులను హతమార్చాలి అన్నది సిరాజ్ పథకంలో ఓ భాగమని నిర్ధారణలో తేలిందని చెప్పుకొచ్చారు. ఉగ్రవాదం వైపు యువతను మళ్లించేందుకు ప్రత్యేక తరగతులు ఏర్పాటు- చేశారని ఐబీ అధికారులు స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో భద్రత కట్టుదిట్టం చేస్తున్నట్లు- అధికారులు ప్రకటించారు.




## రక్తి కట్టని నేతల
# రాజకీయ డ్రామాలు !

సంపాదకీయం

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విడివడ్డాక లెక్కలు తీస్తే రెండు రాష్ట్రాల్లోనూ అప్పులు విపరీతంగా పెరిగాయి. ఒకరిపై ఒకరు బురదజల్లుకుంటున్నారే తప్ప..సమస్య గురించి మాట్లాడడం లేదు. అప్పులు తీర్చే విధమేమిటో చెప్పడం లేదు వేలకోట్లు వడ్డీలకు చెల్లిస్తున్నారు తప్ప, దుబారా అరికట్టే ప్రయత్నం చేయడం లేదు. దుబారా నేతల జీతాలు, విమానాలు, హెలికాప్టరల్ ఖర్చు కింద ఉంది. అలాగే ఉచిత పథకాల కిందా పద్దు ఉంది. ఇవన్నీ అరికట్టకుండా ఐదేళ్లు పాలించినా అప్పులుపెరుగుతాయే తప్ప తగ్గవని గుర్తించాలి. ప్రజలు కూడా ఉచితాలకు అలవాటు పడితే మనమీదే భారం పడుతుందని గమనించాలి. ఇకపోతే ఎపిలో చంద్రబాబు అమరావతి, పి–4 అంటూ పరుగులు తీస్తున్నారు. అమరావతిలో ఉన్న భూమి చాలదన్నట్లు మరో 45 వేల ఎకరాలకు టెండర్ పెట్టారు. జగన్‌ను విమర్శిస్తూ...మరిన్ని అప్పులు చేసేస్తున్నారు. వడ్డీల భారం ప్రజలకు తప్పడం లేదు. గమ్మత్తు ఏంటంటే రెండు రాష్ట్రాల్లో కూడా ఇదే పద్ధతి కొనసాగుతోంది. అప్పులు తేవడం, వడ్డీలు కట్టడం ఇదే పాలనగా సాగుతోంది. సకాలంలో జీతాలు చెల్లించడం కూడా ఘనకార్యంగా చెప్పుకుంటున్నారు. మరోవైపు రాజకీయంగా ఎదురుదాడితో నిరంతరం విమర్శలకు పదను పెడుతున్నారు. ఎపిలో జగన్‌ను విమర్శించడంతోనే టిడిపి నేతల కాలం గడిచిపోతోంది. పెన్షన్లు పెంచాం, స్త్రీశక్తి పథకం అమలు చేశాం, సూపర్ సిక్స్ పథకాలు అమలు చేసాం అన్న నినాదం మార్మోగుతోంది. పులివెందుల విజయంతో బ్రహ్మాండం ద్దలు అయినట్లుగా ప్రచారం చేసుకుంటున్నారు. మాజీ ముఖ్యమంత్రి జగన్ తమపై కేసులు పెడతామని బెదిరించారని సింగపూర్ ప్రభుత్వ నేతలు తన పర్యటన సందర్భంలో చెప్పినట్టు చంద్రబాబు నాయుడు మంత్రివర్గ సమావేశంలో వివరించారని సమాచారం. జగన్‌ను రాజకీయంగా అణగదొక్కితేనే టిడిపి నిలుస్తుంది. అందుకే పులివెందులలో నానా డ్రామాలు ఆడారు. జగన్ అధికారంలో ఉండగా అంతకుమించి అన్నట్లుగా వ్యవహరించారు. ఇప్పుడు టిడిపికి సమయం వచ్చింది. ఈ క్రమంలో సింగపూర్ పర్యటన తరవాత తాను వారిని బాబు దువ్వి, క్షమాపణలు కూడా చెప్పాననన్న రీతిలో చంద్రబాబు వివరణ ఇచ్చుకున్నారు. వారు మళ్లీ అమరావతికి రావడానికి విముఖంగా వున్నారని, ఆఖరుకు పెట్టుబడిదారుల సమావేశానికి రావడానికి కూడా బలవంతంగా ఒప్పించానని కూడా చంద్రబాబు చెప్పుకొచ్చారు. అయితే జగన్‌పై తాము కేసులు పెడతామని చెప్పినట్టు– ఆయన సింగపూర్‌లో వుండగానే టిడిపి అధికారిక ట్విటర్‌లో పేర్కొన్నారు. ఇంతకూ ఎవరి మీద ఎవరు కేసులు పెడతామన్నారనేది త్వరలో తేలనుంది. అయితే జగన్ వర్సెస్ కూటమి అన్నట్లుగా ఎపి రాజకీయాలు సాగుతున్నాయి. చెల్లి షర్మిల కూడా సమయం చిక్కినప్పుడల్లా అన్న జగన్‌పై చిర్రున లేస్తున్నారు. మొత్తంగా జగన్‌కుకాలం కలసి రావడం లేదు. ఇదిలావుంటే ఇక తెలంగాణలో బిసి రిజర్వేషన్ల రాజకీయం నడుస్తోంది. స్థానిక ఎన్నికలు ముగిసే వరకు ఇదే నడుస్తుంది. తెలంగాణ రాజకీయాల్లో ఒక విచిత్రం ఏమంటే కీలకమైన మూడు పార్టీలూ మిగిలిన రెండు పార్టీలూ కుమ్మక్కు అయ్యాయని పరస్పరం ఆరోపించుకుంటున్నాయి. బిసి బిల్లు గట్టెక్కక పోవడానికి బిఆర్ఎస్, బిజెపిలు కుమ్మక్కయ్యాయని కాంగ్రెస్ ఆరోపిస్తుంది.

**కాంగ్రెస్, బిఆర్ఎస్ కుమ్మక్కయ్యిందని బిజెపి ఆరోపిస్తోంది. కాంగ్రెస్, బిజెపి కుమ్మక్క య్యిందని బిఆర్ఎస్ ఆరోపిస్తోంది. మొత్తంగా తమాషా రాజకీయాలు నడిపిస్తున్నారు.**

బిజెపి, బిఆర్ఎస్ ఒకటేనని కాంగ్రెస్ అంటుంటే...కాంగ్రెస్ బిజెపితో కుమ్మక్కయిందని బిఆర్ఎస్ తిట్టిపోస్తుంటుంది. నేనేం తక్కువ అన్నట్టు కాంగ్రెస్, బిఆర్ఎస్ 'మ్యాచ్ ఫిక్సింగ్' అంటుంటుంది బిజెపి. మొత్తంగా రాజకీయంగా మైలేజీ కోసం మూడు రాజకీయ పార్టీలు నానా తంటాలు పడుతున్నాయి. బిసి రిజర్వేషన్ లెక్కలు తేలేలా లేవు. స్థానిక ఎన్నికలకు కేవలం పార్టీపరంగా రిజర్వేషన్లను అమలు చేసుకోక తప్పదు. ఇదిలావుంటే పానకంలో పుడకలా తాజాగా కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి రేవంత్‌పై బాహాటంగా తిరుగుబాటు ప్రకటించారు. మునుగోడే ముఖ్యం అంటూనే తన మంత్రి పదవి కోరికనుప దేపదే వల్లె వేస్తున్నారు. తనకు మంత్రి పదవి ఇస్తానని మాట తప్పారని ఆరోపిస్తున్నారు. వచ్చే పదేళ్లు నేనే ముఖ్యమంత్రిగా వుంటానని రేవంత్ చెప్పడంలో రాజకీయంగా దాడి ప్రారంభంచారు. రాజగోపాల్ గతంలో బిజెపిలో చేరి, మునుగోడులో చతికిల పడి, మళ్లీ ఎన్నికల ముందే కాంగ్రెస్‌లోకి వచ్చి ఎమ్మెల్యేగా గెలిచారు. కాంగ్రెస్‌లో రాడానికి మంత్రి పదవిని డిమాండ్ చేసినట్లు చెబుతున్నారు. ఇప్పుడు మంత్రి పదవి లేకుంటే ఆయన రాజకీయ మనుగడ కష్టంగా మారనుందన్న రీతిలో మాట్లాడుతున్నారు. అయితే మంత్రి పదవి అన్నది రాహుల్ పెట్టే భిక్ష. ఆయన ఒకే చేస్తేనే ఇక్కడ పదవి వస్తుంది. ఇది జగమెరిగిన సత్యం. రాజగోపాల్ ఏదయినా రాహుల్‌తో తేల్చుకోవాలి. కాకా పట్టాల్సింది అక్కడే. ఇక తెలంగాణ రాజకీయాల్లో మరో తమాషా ఏమంటే బిజెపిలో కేంద్రమంత్రులు బండి సంజరు, కిషన్ రెడ్డి, ఎంపీ ఈటల రాజేందర్‌లు మూడు శిబిరాలైతే బిఆర్ఎస్‌లో కెసిఆర్ గాక కెటిఆర్, కవిత, హరీశ్‌ల మధ్య ప్రత్యక్ష పోటీనే నడుస్తున్నది. తమ పార్టీని బిజెపిలో కలిపేందుకు కొన్ని దయ్యాలు పని చేస్తున్నాయని కవిత అంటుంటే, ఆమె వెనక అదృశ్య శక్తులు చేరి ఇలా మాట్లాడిస్తున్నాయని విధేయ నేతల ఆరోపణ. కాంగ్రెస్‌లో సరే ఎలాగూ వేర్వేరు నేతలు పోటీ పడుతూనే వుంటారు. ఈ రాజకీయ మాయాజాలంలో ఎవరు ఏమిటో ప్రజలకు బాగా తెలుసు. వారు దగ్గరనుంచి అన్నీ గమనిస్తున్నారని ఆయా పార్టీల నేతలు గుర్తించాలి. తమ డ్రామాలను ప్రజలు గుర్తిస్తున్నాని కూడా గమనించాలి. ఇలాగే రాజకీయ డ్రామాలు ఆడితే ఏదో ఒకరోజు ఓప్పుడో ఒకప్పుడు వారు తమ అక్కసు వెళ్లగక్కగ తప్పదు.

## ఆకాశం నుంచి అగాధం వరకు..
# మేఘ విస్ఫోటనం విపత్తు



### జీవితాలపై గర్జించిన మేఘాల వర్ష విపత్తు

కాశ్మీర్ లో తాజాగా సంభవించిన మేఘ విస్ఫోటనం మరోసారి ప్రకృతి వైపరీత్యాల భయానక రూపాన్ని చూపించింది. ఆగస్టు 14న జమ్మూ కాశ్మీర్ కిష్త్వార్ జిల్లా ఛాసోటి గ్రామ సమీపంలో మేఘాలు ఒక్కసారిగా చీలి. పడి క్షణాల్లోనే వందల మిల్లీమీటర్ల వర్షం కురవడంతో కొండ చరియలు కూలి పోయాయి, మట్టి ప్రవాహాలు ఉధృత మయ్యాయి, గ్రామాలపైకి నీరు దూసుకువచ్చి వందలాది మంది చిక్కుకు పోయారు. ఈ విపత్తులో అధికారిక గణాంకాల ప్రకారం అరవై మందికి పైగా మృతి చెందగా వంద మందికి పైగా గాయపడ్డారు, రెండువందల మందికి పైగా అదృశ్యమై పోయారు. రక్షణ చర్యలతో సుమారు మూడు వందల మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు. సంఘటనా స్థలంలో ఆర్మీ, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు రక్షణ కార్యక్రమాలు కొనసాగిస్తున్నాయి. యాత్రికులు చేరే మచైల్ మాతా ఆలయానికి వెళ్లే మార్గంలోనే ఈ విపత్తు సంభవించడంతో మృతుల సంఖ్య పెరగడానికి కారణమైంది. రెండు నిమిషాల్లోనే ప్రవాహం గ్రామాలను ముంచేసిందని ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. ఇది కొత్త విషయం కాదు. హిమాలయ ప్రాంతాల్లో మేఘ విస్ఫోటనాలు తరచూ సంభవిస్తున్నాయి.

మేఘ విస్ఫోటనం ప్రకృతి వైపరీత్యాలలో అత్యంత భయానక రూపం. ఆకాశంలో చిన్న విస్తీర్ణంలో ఏర్పడిన దట్టమైన వర్ష మేఘాలు ఒక్కసారిగా చీలి పడి క్షణాల్లోనే వందల మిల్లీ మీటర్ల వర్షం కురిపించడం వల్లే ఈ విపత్తు సంభవిస్తుంది. సాధారణంగా ఒక గంటలో 10 సెంటీమీటర్ల కంటే ఎక్కువ వర్షం ఒకే ప్రదేశంలో పడితే దానిని మేఘ విస్ఫోటనం (Cloud Burst) అని వాతావరణ శాస్త్రజ్ఞులు నిర్వచించారు. కానీ భారత హిమాలయ ప్రాంతాల్లో ఇది జరిగే వేళ ఒక్క గంటలోనే 100 మిల్లీ మీటర్ల నుండి 250 మిల్లీ మీటర్ల వరకు వర్షపాతం నమోదవుతున్న ఉదాహరణలు ఉన్నాయి. ఇంత పెద్ద ఎత్తున కురిసిన వర్షం వల్ల కొండ చరియలు కూలి పోవడం, ప్రవాహాలు ఉధృతంగా మారడం, గ్రామాలు మొత్తం కొట్టుకు పోవడం తరచూ జరుగు తున్నాయి.

మేఘ విస్ఫోటనం శాస్త్రీయంగా ఎలా సంభవిస్తుందో పరిశీలిస్తే, వేడి కారణంగా గాలి లోని నీటి ఆవిరి బలంగా పైకి లేచి ఎత్తైన పర్వత ప్రాంతాల్లో మేఘాలుగా ఘనీకృతమవుతుంది. గాలి చలనం లేకపోవడం వలన అవి ఒకే ప్రాంతంలో నిలకడగా ఉండి పోతాయి. క్రమంగా ఆవిరి మొత్తం ఒక్కసారిగా కండెన్స్ అయి భారీవర్ష రూపంలో కురుస్తుంది. కొండలపై ఇది జరిగితే ఆ నీరు కిందికి ఉధృతంగా ప్రవహించి చిన్న నదులు



కూడా ప్రళయ రూపం దాల్చుతాయి. దీనివల్ల ప్రాణ నష్టం, ఆస్తి నష్టం అనివార్యమవుతుంది.

భారత దేశంలో మేఘ విస్ఫోటనం ఎక్కువగా హిమాలయ ప్రాంతాల్లోనే సంభవిస్తున్నది. జమ్మూ కాశ్మీర్, లడఖ్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాలు దీనికి ప్రధాన కేంద్రాలు. 2010లో లడఖ్ లోని లేహ్ ప్రాంతంలో మేఘ విస్ఫోటనం సంభవించి 200 మందికి పైగా మరణించగా, 400 మందికి పైగా గాయ పడ్డారు. 2013 జూన్‌లో ఉత్తరాఖండ్ లోని కేదార్‌నాథ్‌లో జరిగిన మేఘ విస్ఫోటనం ఆధునిక భారత చరిత్రలోనే అత్యంత ఘోరమైనదిగా పరిగణించ బడుతుంది. ఒకే వర్షపు విస్ఫోటనంతో మందాకిని, అలకనంద నదులు ఉప్పొంగి ముప్పై వేల మందికి పైగా యాత్రికులు చిక్కుకు పోయారు. అధికారిక గణాంకాల ప్రకారం 5,700 మంది ప్రాణాలు కోల్పోయారు. 2021 జూలైలో హిమాచల్ ప్రదేశ్‌లోని ధర్మశాల సమీపంలో మేఘ విస్ఫోటనం సంభవించి కేవలం రెండు గంటల్లోనే 150 మిల్లీ మీటర్ల వర్షం కురిసి పలు వంతెనలు కొట్టుకు పోయాయి. 2022లో అమర్‌నాథ్ యాత్ర గుహ సమీపంలో మేఘ విస్ఫోటనం జరగడంతో మట్టి ప్రవాహాలు ఉధృతమై 16 మంది యాత్రికులు ప్రాణాలు కోల్పోయారు, వందల మంది చిక్కుకు పోయారు.

ఈ సంఘటనలు చూపిస్తున్న దేమిటంటే హిమాలయాల భౌగోళిక నిర్మాణం, వాతావరణ మార్పులు మేఘ విస్ఫోటనాలను మరింత ఉధృతం చేస్తున్నాయి. నిపుణుల అంచనాల ప్రకారం గత రెండు దశాబ్దాల్లో మేఘ విస్ఫోటనాల తీవ్రత పెరుగుతూ వస్తోంది. ఉష్ణోగ్రతలు పెరగడంతో గాలిలో నీటి ఆవిరి అధికమవడం, వాతావరణంలో అస్థిరత పెరగడం కారణాలుగా శాస్త్రవేత్తలు గుర్తించారు.

ఈ విపత్తు వల్ల కలిగే నష్టం కొద్ది గంటల వ్యవధిలోనే వందల కోట్ల రూపాయల ఆస్తి నష్టం, వందల ప్రాణనష్టం దాకా దారితీస్తుంది. ఉదాహరణకు 2013 కేదార్‌నాథ్ విపత్తు తరువాత ఉత్తరాఖండ్ ప్రభుత్వం ఇచ్చిన నివేదిక ప్రకారం సుమారు రూ. 12,000 కోట్ల ఆస్తి నష్టం జరిగింది. మౌలిక వసతులు ధ్వంసమై పునర్నిర్మాణానికి సంవత్సరాలు పట్టాయి.

నివారణ చర్యలలో ముందస్తు అంచనా వ్యవస్థలు కీలకం. భారత వాతావరణ విభాగం (IMD) డోప్లర్ రాడార్లు, ఉపగ్రహ సాంకేతికతలతో ముందుగానే హెచ్చరికలు ఇవ్వడానికి ప్రయత్నిస్తున్నది. కానీ మేఘ విస్ఫోటనం వ్యాసార్థం చిన్నదిగా ఉండడం, సంభవించే సమయాన్ని ఖచ్చితంగా చెప్పలేక పోవడం వల్ల సవాళ్లు ఎదురవుతున్నాయి. అయినప్పటికీ స్థానిక ప్రజలకు అవగాహన కల్పించడం, ప్రమాద ప్రాంతాలను గుర్తించి సురక్షిత ప్రాంతాలకు తరలించడం, పర్వత ప్రాంతాల్లో బలమైన నిర్మాణాలు చేయడం, అటవీ సంరక్షణ ద్వారా మట్టి చరియలు తగ్గించడం వంటి చర్యలు కొంతవరకు ఫలితాన్నిస్తాయి.

మేఘ విస్ఫోటనం అనేది మనిషి నియంత్రణలో లేని సహజ విపత్తు. అయినప్పటికీ శాస్త్రీయ పరిశోధనలు, పర్యావరణ పరిరక్షణ, ముందస్తు హెచ్చరిక వ్యవస్థలు సమర్థవంతంగా పనిచేస్తే ప్రాణనష్టం, ఆస్తినష్టం గణనీయంగా తగ్గించవచ్చు. వాతావరణ మార్పుల నేపథ్యంలో ఇటువంటి విపత్తులు మరింత ఎక్కువవుతున్నాయని నిపుణుల హెచ్చరికలు మనకు ఒక సంకేతం. కాబట్టి ప్రకృతిని కాపాడటం, పర్యావరణ సమతుల్యతను నిలబెట్టడం మేఘ విస్ఫోటనాల దుష్పరిణామాలను తగ్గించే అత్యవసర చర్యగా భావించాలి.

రామ కిష్టయ్య సంగన భట్ల,
సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్,
కాలమిస్ట్...9440595494




# అలాస్కా వేదికగా అగ్రదేశాల భేటీ

**సరదాగా మాట్లాడుకున్న ట్రంప్,పుతిన్ - సైనిక దర్పంతో ప్రదర్శించిన ట్రంప్**


వాషింగ్టన్, : ఉక్రెయిన్ యుద్ధాన్ని ముగించడమే లక్ష్యంగా రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో భేటీ అయ్యారు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్. అలాస్కా వేదికగా జరిగిన ఈ అరుదైన సమావేశం యావత్ ప్రపంచం దృష్టిని ఆకర్షించింది. ఇద్దరు నేతల వాగ్దాటి దృష్ట్యా ఈ భేటీ వాడీవేడిగా సాగుతుందని అంతా భావించారు. కానీ, అందుకు భిన్నంగా ట్రంప్–పుతిన్ చాలా ఆత్మీయంగా కన్పించారు. ఈ సందర్భంగా అమెరికా అధ్యక్షుడి 'పవర్ ప్లే' చూసి పుతిన్ ఒకింత ఆశ్చర్యానికి లోనయ్యారు. అలాస్కాలోని జాయింట్ బేస్ ఎల్మెండార్ఫ్–రిచర్డ్సన్ సైనిక స్థావరానికి తొలుత ట్రంప్ చేరుకున్నారు. కాసేపటి తర్వాత పుతిన్ అక్కడకు విచ్చేశారు. రష్యా అధ్యక్షుడికి ట్రంప్ ఆత్మీయంగా స్వాగతం పలికారు. షేక్‌హ్యాండ్ ఇచ్చి చిరునవ్వుతో పలకరించారు. ఈ సందర్భంగా ట్రంప్ తమ సైనిక సామర్థ్యాన్ని ప్రదర్శించడం చర్చ నీయాంశంగా మారింది. వీరిద్దరూ అక్కడ ఏర్పాటు– చేసిన పోడియం వద్దకు వెళ్తుండగా.. వారి పైనుంచి బీ–2 బాంబర్లు, పలు రకాల ఫైటర్ జెట్లు– ప్రయాణించాయి. వాటిని చూసి పుతిన్ ఆశ్చర్యపోయారు. ఇక, వీరు ప్రయాణిస్తున్న కాన్వాయ్ వెళ్లే మార్గంలోనూ యుద్ధ విమానాలు వరుసగా పార్క్ చేసి ఉన్నాయి. ఇటీ–వల ఇరాన్‌పై ఇజ్రాయెల్ యుద్ధం సందర్భంగా టెహ్రాన్ అణు స్థావరాలను ధ్వంసం చేసేందుకు అమెరికా ఈ బీ–2 బాంబర్లను వాడిన సంగతి తెలిసిందే. తమ సైనిక సామర్థ్యాలను పరోక్షంగా పుతిన్‌కు చెప్పేందుకే ట్రంప్ ఈ మిలిటరీ విన్యాసాలు చేయించి ఉంటారని తెలుస్తోంది. రష్యా కూడా అణ్వాయుధ సామర్థం కలిగిన దేశమే..! వీరి భేటీ– సందర్భంగా మరో ఆసక్తికర ఘటన చోటు–చేసుకుంది. సాధారణంగా పుతిన్ ఎక్కడకు వెళ్లినా తన సొంత వాహనాలను తీసుకెళ్తుంటారు. అలాస్కాకు కూడా మాస్కో నంబర్‌ప్లేట్ ఉన్న వాహనశ్రేణి చేరుకుంది. అయితే, అందులో కాకుండా.. ట్రంప్‌తో కలిసి అమెరికా అధ్యక్షుడి 'బీస్ట్' వాహనంలో పుతిన్ ప్రయాణించడం ఆశ్చర్యపర్చింది. ఈ రైడ్ ముందస్తు ప్రణాళికలో భాగమో కాదో తెలియనప్పటికీ.. వీరిద్దరూ బీస్ట్‌లో వెనుక సీట్లో కూర్చుని సమావేశ వేదిక వద్దకు వెళ్లారు. 10 నిమిషాల ఈ ప్రయాణంలో ట్రంప్ మాట్లాడుతుండగా పుతిన్ నవ్వుతూ కన్పించారు.

## కంగనా రనౌత్
# ద్విపాత్రాభినయం

### అటురాజకీయం ..ఇటు సినిమా రంగం
### ఆడవారి నెలసరి బాధలపై హాట్ కామెంట్స్

న్యూఢిల్లీ, నినాదం:

నటి, ఎంపి కంగనా రనౌత్ ఏ విషయంలో అయినా ముక్కుసూటిగా ఉంటారు. ఎంపిగా ఆమె హిమాచల్ మండి నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. నెలసరి సమయంలో ఉండే బాధ, ఇబ్బందులు సామాన్య మహిళలకే కాదు.. సెలబ్రిటీలకు తప్పవన్నారు నటి, ఎంపీ కంగనా రనౌత్. వారు కూడా ఈ సమస్యలకు అతీతం కాదన్నారు. సినీరంగం నుంచి రాజకీయ రంగ ప్రవేశం చేసిన కంగనా తాజాగా ఈ రెండు రంగాలను పోలుస్తూ మహిళగా తాను ఎదుర్కొంటున్న సమస్యను పంచుకున్నారు. ఈ రెండు రంగాలు పూర్తిగా భిన్నమైనవి. ఇండస్ట్రీలో హీరోయిన్స్‌కు కారవాన్‌లు ఉంటాయి. అవుట్‌డోర్ చిత్రీకరణల సమయంలో ప్రత్యేకమైన సదుపాయాలు కూడా చిత్రబృందం ఏర్పాటు చేస్తుంది. దాంతో పీరియడ్స్ సమయంలో మరింత శ్రద్ధ తీసుకునే వీలుంటుంది. వాష్‌రూమ్‌లకు వెళ్లే సదుపాయం ఉంటుంది. విశ్రాంతి కూడా తీసుకోవచ్చు. అవసరం అనుకుంటే టీమ్‌తో చెప్పి మినరల్ వాటర్‌ను కూడా వేడి చేసి ఉపయోగించుకోవచ్చు. కానీ, ఇప్పుడు నేను ఉంటోన్న రంగం పూర్తిగా వేరు. ఒక్కోసారి పర్యటనలో భాగంగా రోజుకు 12 గంటలు ప్రయాణించాల్సి వస్తుంది. కనీసం టాయిలెట్‌కు వెళ్లడానికి కూడా ఉండదు. నాకే కాదు.. ఇతర ఎంపీలకు కూడా ఇదే సమస్య ఉంది. అందరూ అనుకునేంత చిన్న ఇబ్బంది కాదిది. పెద్ద విపత్తుతో పోల్చొచ్చు. దీన్ని వర్ణించడం కూడా అసాధ్యం అని తెలిపారు. తన నటనతో నాలుగు జాతీయ అవార్డులను సొంతం చేసుకున్న ఈ నటి.. 2024లో భాజపా తరఫున హిమాచల్‌ప్రదేశ్‌లోని మండీలో ఎంపీగా పోటీ– చేసి విజయం సాధించారు. అమ్మాయిలు వయసులో ఉండి ఏదైనా సాధించాలనే పట్టుదలతో ఉన్నప్పుడు ఒక పెళ్లి అయ్యి పిల్లలు ఉన్న వ్యక్తి మీతో సంబంధం పెట్టుకోవాలని ప్రయత్నిస్తే అది మగవాడి తప్పు కాదు. మీరు పెళ్ళి అయిన వాళ్ళతో సంబంధం పెట్టుకోవడం మీ తప్పు అని జనాలు ఎప్పుడూ మహిళను తప్పుగా చూస్తారు. ఇలాంటి సందర్భాల్లో అమ్మాయి తప్పు చేసినట్లే, మగవాడి తప్పు చేశాడు అని ఎవరు అనుకోరంటూ కంగనా అభిప్రాయపడిరది. అలాగే డేటింగ్ యాప్స్ వాడకం గురించి కంగనా మాట్లాడుతూ.. ఇవి సమాజంలో మురికి కాలువ లాంటివని.. ఆత్మవిశ్వాసం లేనివారు, ఎవరో ఒకరి గుర్తింపు కోసం చూసేవాళ్లు మాత్రమే ఇలాంటివి వాడుతారని కంగాన చెప్పుకోచ్చింది. పెద్దలు కుదిర్చిన వివాహం ద్వారా అయిన లేదా చదువుకున్న –టైంలో అయిన అమ్మాయిలు తమ పార్ట్‌నర్‌లను వెతుక్కోవాలని కంగనా సూచించింది. అలాగే లివ్–ఇన్ రిలేషన్‌లు అమ్మాయిలకు సురక్షితం కాదని కంగనా చెప్పుకోచ్చింది. ఇలాంటి రిలేషన్‌లో అమ్మాయిలకు గర్భం వస్తే కుటుంబం నుంచి సరైన తోడు ఉండదని చెప్పుకోచ్చింది. ఇకపోతే నెలసరి బాధలపై ఇటీవల నటి జాన్వీ కపూర్ కూడా స్పందించిది. అబ్బాయిలకు ఈసమస్య ఉంటే తెలిసేదని వ్యాఖ్యానించింది.



## సరోగసి పేరుతో
# శిశు విక్రయాలు

### పేద మహిళలకు డబ్బులు ఆశ చూపి పిల్లల సేకరణ
### డాక్టర్ నమ్రత నేరాంగీకార పత్రంలో పోలీసులు వెల్లడి

హైదరాబాద్ : దేశ వ్యాప్తంగా కలకలం సృష్టించిన సృష్టి ఫెర్టిలిటీ– సెంటర్ కేసుకు సంబంధించి కీలక పరిణామం చోటుచేసుకుంది. డాక్టర్ నమ్రత నేరం అంగీకరించినట్లు కన్ఫెషన్ రిపోర్ట్‌లో పోలీసులు పేర్కొన్నారు. సికింద్రాబాద్ సృష్టి ఫెర్టిలిటీ కేసులో పోలీసుల దర్యాప్తు కొనసాగుతోంది. ఈ కేసులో నిందితురాలు డాక్టర్ నమ్రత నేరాంగీకార పత్రంలో కీలక అంశాలు నమోదు చేశారు. నమ్రత నేరాన్ని అంగీకరించినట్లు– పోలీసులు పేర్కొన్నారు. నేరాంగీకార పత్రంలోని వివరాల ప్రకారం.. విజయవాడ, సికింద్రాబాద్, విశాఖలో ఫెర్టిలిటీ– సెంటర్లు నడిపారు. సరోగసి పేరుతో నమ్రత రూ.20 లక్షల నుంచి రూ.30 లక్షలు వసూలు చేశారు. ఏజెంట్లను నియమించుకొని పిల్లలను కొనుగోలు చేశారు. ఆసుపత్రికి వచ్చే గర్భిణులకు డబ్బులు ఆశచూపి శిశువు విక్రయానికి ఒప్పందం చేసుకున్నారు. ప్రసవం తర్వాత బాలింతల నుంచి పిల్లల్ని కొనుగోలు చేశారు. ఆ పిల్లలను సరోగసి ద్వారా పుట్టిన వారిగా నమ్మించారు. పై విషయాలతో పాటు.. పలు పోలీసు స్టేషన్లలో తనపై కేసులు నమోదైనట్లు– నమ్రత ఒప్పుకొన్నారు. ఆ కన్ఫెషన్ రిపోర్టు ప్రకారం డాక్టర్ నమ్రత ఏం చెప్పిందంటే.. '1998లో మొదటిసారి విజయవాడలో ఫెర్టిలిటీ– సెంటర్‌ను స్థాపించారు. 2007లో సికింద్రాబాద్లో రెండో బ్రాంచ్‌ను ప్రారంభించాను. ఆ తర్వాత వైజాగ్‌లోనూ మరో ఫెర్టిలిటీ సెంటర్‌ను ప్రారంభించాను. తన రెండవ కుమారుడు జయంతికృష్ణ న్యాయవాదిగా ఉంటూ సహకరించేవాడు. సరోగసి పేరుతో ఒక్కో జంట దగ్గర 20 నుండి 30 లక్షల వరకు వసూలు చేశారు. ఏజెంట్ల ద్వారా పిల్లలను కొనుగోలు చేసేవారు. అబార్షన్ కోసం ఆస్పత్రికి వచ్చే గర్భిణీలను గుర్తించి వారికి డబ్బులు ఆశ చూపారు. ప్రసవం తర్వాత వారి పిల్లల్ని కొనుగోలు చేశారు. ఎంతోమంది పిల్లలు లేని దంపతులకు సరోగసి ద్వారా పుట్టిన పిల్లలుగా నమ్మించారు. మొదట మహారాణిపేట పోలీస్ స్టేషన్లో నమ్రత మీద కేసు నమోదు అయింది. ఆ తరువాత వైజాగ్ టూ టౌన్ , గోపాలపురం పోలీస్ స్టేషన్లలో ఐదు కేసులు.. గుంటూరు కొత్తపేటలో మరో కేసు నమోదైంది. 2020లో మహారాణిపేటలో నమోదైన కేసులో రిమాండ్‌కు వెళ్లి వచ్చారు. పిల్లల్ని కొనుగోలు చేయడంలో సంజయ్‌తో పాటు సంతోషి కీలకంగా వ్యవహరించారు. సికింద్రాబాద్ సెంటర్లో సూపర్వైజర్ కం ఫార్మసిస్ట్‌గా కృష్ణ.. రిసెప్షనిస్ట్‌గా పద్మ.. –టెలికాలర్‌గా అర్చన, మేరీ, సోనా..నర్సుగా సురేఖ.. ల్యాబ్ టెక్నీషియన్‌గా ప్రభాకర్ ఉన్నారు. వైజాగ్ సెంటర్లో మేనేజర్‌గా కళ్యాణి, ల్యాబ్ టెక్నీషియన్‌గా రమ్య ఉన్నారు. విజయవాడలో డాక్టర్ మధులత, డాక్టర్ కిషోర్ బాబు, డాక్టర్ కరుణ కీలకంగా వ్యవహరించారు. అనస్తీషియా డాక్టర్‌గా గాంధీ హాస్పిటల్‌కి చెందిన సదానందం కీలకంగా ఉన్నారు. డబ్బు మొత్తాన్ని వివిధ బ్యాంకులకు బదిలీ చేసేవారు. సరోగసి కేస్ షీట్లు– మొత్తాన్ని ఎవరు ముట్టుకోకుండా భద్రంగా దాచేవారు. కన్సల్టెన్సీ రూమ్‌లో ప్రత్యేక బాక్సులో వీటిని భద్రపరిచారు. గోపాలపురంలో ఫిర్యాదు చేసిన రాజస్థాన్ దంపతుల కేస్‌లో సరోగసి ద్వారా బిడ్డను ఇస్తానని హామీఇ చారు. అక్కడే తేడా కొట్టడంతో డొంకంతా కదిలింది.





# ఇంతముందులా ఆకలి వేయటంలేదా
# అయితే జాగ్రత్త

మీకు ఇష్టమైన ఆహారం మీ ముందు ఉన్నప్పటికీ తినాలని అనిపించకపోవడం ఎప్పుడైనా జరిగిందా? ఇంతకుముందు ఈజీగా రెండు రొటీలు తినే మీరు.. ఇప్పుడు ఒకటి తినగానే కడుపు నిండినట్టూ లేదా తినాలనిపించకపోవడం జరుగుతుందా..చాలా మంది ఈ సమస్య అలసట, మానసిక స్థితి అని విస్మరిస్తారు. కానీ ఈ పరిస్థితి పదే పదే జరుగుతూ చాలా కాలం పాటు కొనసాగితే, దానిని తేలికగా తీసుకోవడం చాలా తప్పని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఎందుకంటే ఆకలి తగ్గడం కొన్నిసార్లు

ఒత్తిడిలో ఆకలి తగ్గుతుంది

శరీరం లోపల జరుగుతున్న తీవ్రమైన సమస్యకు మొదటి సంకేతం కావచ్చు. వాతావరణంలో మార్పు వల్ల కూడా కొన్ని సార్లు ఆకలిపై ప్రభావం పడుతుంది. ఉదాహరణకు, వేసవి లేదా వర్షాకాలంలో, చాలా మందిలో జీవక్రియ కొంచెం నెమ్మదిస్తుంది, దీని కారణంగా ఆకలి తగ్గుతుంది. కానీ ఈ మార్పు వారాల తరబడి కొనసాగితే, దానితో పాటు అలసట, బరువు తగ్గడం, బలహీనత వంటి సమస్యలు ఉంటే.. అది ఏదైనా పెద్ద వ్యాధికి సంకేతం కావచ్చు. మొదటగా ఆకలి తగ్గడానికి గల కారణాలు చూసుకుంటే. జీర్ణక్రియ సరిగ్గా లేకపోతే ఆకలి తగ్గుతుంది.

పొట్టలో పుండ్లు లేదా కాలేయ సమస్య వంటి కడుపు, జీర్ణ సంబంధిత వ్యాధులు ఆకలిని తగ్గిస్తాయి. ఈ వ్యాధులలో, తరచుగా కడుపులో భారంగా అనిపించడం, కొద్దిగా తిన్న తర్వాత కూడా నిండినట్లు అనిపించడం, కొన్నిసార్లు వాంతులు లేదా వికారం వంటివి ఉంటాయి. మరోవైపు, థైరాయిడ్ హార్మోన్ స్థాయి క్షీణించినట్లయితే, అది ఆకలిని కూడా ప్రభావితం చేస్తుంది. హైపోథైరాయిడిజంలో, జీవక్రియ నెమ్మదిస్తుంది, ఇది కూడా ఆకలిని తగ్గిస్తుంది.

ఆకలి లేకపోవడం కేవలం కడుపు లేదా థైరాయిడ్ సమస్యల వల్ల మాత్రమే కాదు, కొన్నిసార్లు ఇది మధుమేహం, మూత్రపిండాల వ్యాధి, గుండె వైఫల్యం లేదా కొన్ని రకాల క్యాన్సర్‌ల వంటి ప్రారంభ లక్షణం కూడా కావచ్చు. ఇవే కాదు నిరాశ లేదా ఆందోళన వంటి కొన్ని మానసిక ఆరోగ్య సమస్యలు కూడా కొన్నిసార్లు ఆకలిని ప్రభావితం చేస్తాయి. నిరాశలో, తరచుగా ఆహారం తినాలని అనిపించదు.

శరీరంలో మార్పుల వల్ల ఆకలి తగ్గడం

శరీరంలో ఇన్ఫెక్షన్ కూడా ఆకలి తగ్గడానికి కారణం కావచ్చు. %ది% (క్షయ), వైరల్ హెపటైటిస్ లేదా ఏదైనా రకమైన దీర్ఘకాలిక ఇన్ఫెక్షన్ లాగా, ఈ వ్యాధులలో శరీరం ఇన్ఫెక్షన్‌తో పోరాడటానికి తన శక్తిని ఖర్చు చేస్తుంది. ఆకలి సహజంగానే తగ్గుతుంది. చాలా సార్లు ఈ వ్యాధులకు ఎక్కువ కాలం మందులు తీసుకోవడం వల్ల శరీరంపై ప్రతికూల ప్రభావం చూపుతుంది, ఇది కూడా ఆకలిని తగ్గిస్తుంది.

వైద్యుడిని ఎప్పుడు సంప్రదించాలి

మరి దీనికి పరిష్కారం ఏమిటి? మీ ఆకలి కొన్ని రోజులు తక్కువగా ఉండి, ఆ తర్వాత సాధారణ స్థితికి వస్తే, ఎలాంటి ప్రాబ్లమ్ లేదు.. కానీ ఈ మార్పు 2 వారాల కంటే ఎక్కువ కాలం కొనసాగితే, వెంటనే వైద్యుడిని సంప్రదించడం మంచింది. అక్కడ సూచించే రక్త పరీక్షలు, కాలేయ పనితీరు, థైరాయిడ్, చక్కెర స్థాయి పరీక్షలు అనేక విషయాలను స్పష్టం చేస్తాయి. ఆకలి లేకపోవడం అనేది ఎల్లప్పుడూ చిన్న విషయం కాదు. ఇది శరీరం ఏదో దాగి ఉన్న సమస్య గురించి మిమ్మల్ని హెచ్చరించే మార్గం. సమయానికి సరైన చర్యలు తీసుకోవడం ద్వారా, మీరు ఈ సమస్య నుంచి ఉపసమనం పొందడమే కాకుండా.. సకాలంలో వ్యాధిని కూడా దూరంచేసుకోవచ్చు. ఆలస్యం చేయకండి, వెంటనే వైద్యుడిని సంప్రదించండి. ఈ సమస్యను తగ్గించుకోవడానికి ఆహారంపై శ్రద్ధ వహించండి

రోజంతా చిన్న చిన్న భోజనం తినండి

అధిక ప్రోటీన్, ఫైబర్ అధికంగా ఉండే ఆహారాన్ని తినండి

నీటి కొరత ఉండనివ్వకండి

మీరు అలసిపోతే, తగినంత నిద్ర పొందండి.

మీ వైద్యుడు సూచించిన విధంగా సప్లిమెంట్లను తీసుకోండి.

ధ్యానం, యోగా లేదా తేలికపాటి నడకలు వంటి కార్యకలాపాలు చేయండి.

## చియా సీడ్స్‌తో
# అందం రెట్టింపు



**మంచి ఆరోగ్యం బరువు తగ్గడానికి ప్రస్తుతం చాలా మంది చియా విత్తనాలను ఎక్కువగా తాగుతున్నారు. కానీ, ఇది మన చర్మానికి కూడా చాలా ప్రయోజనకరంగా ఉంటుందని మీకు తెలుసా..?అవును.. చియా సీడ్స్ అందాన్ని పెంపొందించడానికి అద్భుతంగా పనిచేస్తాయి. చియా గింజలు యాంటీఆక్సిడెంట్లతో సమృద్ధిగా ఉంటాయి. ఇవి చర్మాన్ని లోపలి నుండి నిర్విషీకరణ చేయడానికి పనిచేస్తాయి. వీటిలో ఉండే ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు చర్మ తేమను కాపాడటానికి సహాయపడతాయి. దీనిని తినడంతో పాటు, మీరు దానిని కలబంద జెల్ తో కలిపి మీ ముఖానికి కూడా అప్లై చేయవచ్చు. ఇలా చేయటం వల్ల కలిగే లాభాలేంటో ఇక్కడ తెలుసుకుందాం**

చియా సీడ్స్‌ను నీళ్లలో నానబెట్టి ఆ నీటిని రోజు తాగితే చర్మం చాలా బాగుంటుంది. ముఖం కాంతివంతంగా, అందంగా మారుతుంది. చియా గింజలు శరీరం నుండి అన్ని రకాల విషాలను బయటకు పంపడంలో సహాయపడతాయి. ఇందులో జింక్ ఉంటుంది. ఇది మొటిమలను కూడా తగ్గిస్తుంది. చియా విత్తనాలలో ఉండే ఫైబర్ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. చర్మాన్ని ప్రకాశవంతం చేస్తుంది. మెగ్నీషియం, కాల్షియం చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. మీరు దీనితో ఫేస్ స్క్ తయారు చేసి ముఖానికి అప్లై చేయవచ్చు. ఇది చర్మానికి ఉపశమనం ఇస్తుంది. ఈ నల్ల విత్తనాలను స్మూతీ, సలాడ్ లేదా పెరుగుతో కలిపి కూడా తినవచ్చు. మీకు కావాలంటే, ఉదయం నీటిలో కలిపి తీసుకోవచ్చు.. ఇలా చేయడం వల్ల శరీరం లోపలి నుండి శుభ్రపడుతుంది.

చియా గింజలు ముఖం నుండి మంట, ఎరుపును తగ్గించడంలో కూడా చాలా ఉపయోగకరంగా ఉంటాయి. అవి అలసట, త్వరగా వృద్ధాప్యాన్ని కలిగించే ఫ్రీ రాడికల్స్‌తో పోరాడుతాయి. చియా విత్తనాలను స్క్రబ్‌గా ఉపయోగించవచ్చు. ఇందుకోసం ఒక టేబుల్ స్పూన్ చియా సీడ్స్‌లో తేనె, నిమ్మరసం కలిపి స్క్రబ్ చేసినట్లయితే మృత కణాలు తొలగిపోయి ముఖం కాంతివంతంగా మారుతుంది. ఈ నల్ల గింజలు శరీరాన్ని శుభ్రపరుస్తాయి. చర్మాన్ని ప్రకాశవంతంగా చేస్తాయి. చియా సీడ్స్ పొడిలో గ్రీక్ యోగర్ట్ కలిపి ముఖానికి రాసుకోవాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి అప్లై చేయడం వల్ల స్కిన్ టోన్ బాగుంటుంది. ముఖం కాంతివంతంగా మారుతుంది.

## మీ పిల్లలు రాత్రిపూట
# కాళ్ల నొప్పులతో ఏడుస్తున్నారా..?

పిల్లలు రాత్రిపూట కాళ్ళ నొప్పితో ఇబ్బంది పడడం చూసి చాలా మంది పేరెంట్స్ టెన్షన్ పడతారు. రోజంతా ఆడుకుని, అలిసిపోయారు అనుకుని కాసేపు మసాజ్ చేసి వదిలేస్తారు. పిల్లలు కూడా వెంటనే రిలీఫ్ పొంది మరుసటి రోజు మామూలుగా ఉంటారు. ఇలాంటి నొప్పులను మనం సాధారణంగా గ్రోయింగ్ పెయిన్స్ అని అనుకుంటూ ఉంటాం. చాలా వరకు ఇది నిజమే అయినా కొన్నిసార్లు అది వేరే పెద్ద సమస్యకు సైన్ కావచ్చు. అందుకే ప్రతీసారి తేలిగ్గా తీసుకోవడం కరెక్ట్ కాదు.

**గ్రోయింగ్ పెయిన్స్ అంటే ఏంటి..?**

పిల్లలు త్వరగా పెరిగే దశలో ఉన్నప్పుడు కండరాలు, ఎముకలు పెరగడం వల్ల ఇలాంటి నొప్పులు వస్తుంటాయి. ఇవి ఎక్కువగా తొడలు, పిక్కల్లో, రాత్రిపూట కనిపిస్తాయి. కొన్నిసార్లు రెండు కాళ్ళలో ఒకేసారి నొప్పి రావడం కామన్. మసాజ్ చేస్తే, గోరువెచ్చని నీటితో కాపడం పెడితే లేదా రెస్ట్ తీసుకుంటే వెంటనే నొప్పి తగ్గుతుంది. ఇవి సాధారణంగా ఒక రోజులోనే తగ్గిపోతాయి. ఇలాంటి నొప్పులకి డాక్టర్ దగ్గరికి వెళ్లాల్సిన అవసరం ఉండదు.

**ఎప్పుడు డాక్టర్ ని కలవాలి..?**

కొన్నిసార్లు కాళ్ళ నొప్పికి కారణం వేరే ఉండవచ్చు. కింది లక్షణాలు మీ పిల్లల్లో కనిపిస్తే మాత్రం డాక్టర్ ను కన్సల్ట్ అవ్వడం చాలా ముఖ్యం.

నిరంతరంగా అలసిపోవడం, బరువు తగ్గడం.



నొప్పి రోజంతా ఉండడం, ఒక రోజులో తగ్గకపోవడం.

కీళ్ళలో వాపు కనిపించడం.

రెండు కాళ్ళలో కాకుండా ఒకే కాలులో నొప్పి ఉండడం.

పిల్లలు ఆడుకోవడానికి లేదా రోజూ చేసే పనులు చేయడానికి ఆసక్తి చూపకపోవడం.

నొప్పికి కారణం ఏదైనా దెబ్బ తగలడం లేదా ఏదైనా వైరల్ ఇన్ఫెక్షన్ తర్వాత రావడం.

ఇలాంటి లక్షణాలు కనిపిస్తే డాక్టర్ అవసరాన్ని బట్టి బ్లడ్ టెస్టులు, ఎక్స్ రేలు లేదా చేయించవచ్చు.

కొన్ని ఆరోగ్య సమస్యలు కూడా పిల్లల్లో కాళ్ళ నొప్పులకు కారణం కావచ్చు. అవేంటో ఇప్పుడు మనం తెలుసుకుందాం.

విటమిన్ లోపం.. ఈ లోపం వల్ల వెన్ను, చేతుల్లో కూడా నొప్పి రావచ్చు. టెస్ట్ చేయించి డాక్టర్ సలహా మేరకు సప్లిమెంట్స్ తీసుకోవాలి.

పోస్ట్ వైరల్ జాయింట్ పెయిన్.. ఏదైనా వైరల్ ఇన్ఫెక్షన్ వచ్చిన తర్వాత కీళ్ళలో వాపు, నొప్పి కనిపించవచ్చు.

గాయం లేదా ఇన్ఫెక్షన్.. ఎముకల్లో ఏమైనా డ్యామేజ్ ఉంటే అది సాధారణంగా స్కాన్‌ల లోనే తెలుస్తుంది.

ఇతర ఇన్ఫ్లమేటరీ వ్యాధులు.. ఉదయం పూట ఎక్కువగా నొప్పి ఉండి.. రోజంతా తగ్గిపోతే అది కీళ్ళ సమస్యలకు సంకేతం కావచ్చు.


లుకేమియా (బ్లడ్ క్యాన్సర్).. ఇది చాలా అరుదుగా వస్తుంది. కానీ నిరంతర ఎముక నొప్పి, ఆకలి లేకపోవడం, బరువు తగ్గడం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే డాక్టర్‌ను కలవాలి.

**మానసిక ఆరోగ్యం**

పిల్లల్లో వచ్చే అన్ని నొప్పులకు శారీరక కారణాలే ఉండాలని లేదు. ఒత్తిడి, ఆందోళన లేదా ఒంటరితనం లాంటి సమస్యలు కూడా శారీరక నొప్పుల రూపంలో బయటపడవచ్చు. స్కూల్‌కి వెళ్ళడానికి ఇష్టపడకపోవడం, ఆడుకోవడం తగ్గించడం లేదా కారణం లేకుండా నొప్పులు చెప్పడం లాంటివి కనిపిస్తే వారి మానసిక ఆరోగ్యం గురించి కూడా ఆలోచించాలి. అందుకే పిల్లలతో ఎప్పుడూ ఓపెన్‌గా మాట్లాడాలి వాళ్ల కష్టాలను పంచుకునే వాతావరణం క్రియేట్ చేయాలి.




## మీరు చాట్ జీపీటీ వాడుతున్నారా..?




ప్రసిద్ధ చాట్‌బాట్ చాలా తక్కువ సమయంలోనే ప్రజల జీవితాల్లో తన స్థానాన్ని సంపాదించుకుంది. ఇప్పుడు కంపెనీ మొదటిసారిగా వినియోగదారుల కోసం భారతీయ రూపాయలలో సబ్‌స్క్రిప్షన్ ప్లాన్‌లను ప్రవేశపెట్టడం ప్రారంభించింది. ఈ చర్యతో కంపెనీ భారతీయ కస్టమర్లకు చెల్లింపులను సులభతరం, మరింత సౌకర్యవంతంగా చేయాలనుకుంటున్నట్లు కనిపిస్తోంది. కోసం భారతదేశం అతిపెద్ద, వేగంగా అభివృద్ధి చెందుతున్న వినియోగదారు స్థావరాలలో ఒకటి కాబట్టి ఇది కంపెనీకి కూడా ఒక ముఖ్యమైన అడుగు.

ChatGPT ప్లస్ ప్లాన్ ధర:

మనీకంట్రోల్ నివేదిక ప్రకారం..పైలట్ ప్రాజెక్ట్ కింద, ప్లస్ ప్లాన్ ధర తో సహా రూ. 1999గా నిర్ణయించగా, దాని ప్రో ప్లాన్ ధర నెలకు రూ. 19,900గా నిర్ణయించింది. టీమ్ ప్లాన్‌ను ఉపయోగించే వ్యాపారాలు నెలకు రూ. 2099 చెల్లించాలి. ఇప్పటివరకు భారతీయ వినియోగదారులుడాలర్లలో చెల్లించాల్సి వచ్చింది. అంటే ప్లస్ ప్లాన్ కోసం 20 (సుమారు రూ. 1752), ప్రో ప్లాన్ కోసం 200 (సుమారు రూ. 17,528), టీమ్ ప్లాన్ కోసం 30 (సుమారు రూ. 2,629) చెల్లించాల్సి ఉంటుంది. తాజా, అత్యంత అధునాతన మోడల్ -5 విడుదలైన వెంటనే ఈ విడుదల వస్తుంది. -5 12 భారతీయ భాషలకు మద్దతుతో ప్రారంభించింది. ఇది భారతీయులకు గతంలో కంటే మరింత ప్రజాదరణ పొందిన చాట్‌బాట్‌గా మారింది. అమెరికా తర్వాత ఓపెన్‌ఏఐకి భారతదేశం ఇప్పుడు రెండవ అతిపెద్ద మార్కెట్‌గా మారింది. అలాగే చాట్‌జిపిటి వినియోగం పరంగా త్వరలో అమెరికాను అధిగమించగలదని సామ్ ఆల్ట్‌మాన్ కూడా సూచించాడు. భారతీయ వినియోగదారులను ఆకర్షించడానికి ప్రయత్నిస్తున్న ఏకైక కంపెనీ ఓపెన్‌ఏఐ కాదు. గూగుల్, పెర్ప్లెక్సిటీ వంటి ప్రత్యర్థులు కూడా వేగంగా విస్తరిస్తున్నారు. 36 కోట్ల మంది కస్టమర్లను చేరుకోవడానికి పెర్ప్లెక్సిటీ భారతీ ఎయిర్‌టెల్‌తో చేతులు కలిపింది.




## చెల్లింపు ఛార్జీలు లేకుండానే.. ఎలా ఈ కంపెనీలకు
# కోట్ల ఆదాయం వస్తుందో తెలుసా?

నేటి డిజిటల్ యుగంలో, వంటి యాప్‌లు మన దైనందిన జీవితంలో ఒక భాగంగా మారిపోయాయి. ?1 నుండి లక్ష రూపాయల వరకు అన్ని లావాదేవీలు ఈ యాప్‌ల ద్వారానే జరుగుతున్నాయి. చాలా మంది పాకెట్‌లో డబ్బులు పెట్టుకోవడమే మానేశారు. ప్రతి ఒక్కరు ఈ యూపీఐ యాప్స్‌నే వాడేస్తున్నారు. అయితే ఈ యాప్స్ చెల్లింపులకు ఎలాంటి ఛార్జెస్, కమీషన్లు తీసుకోవు. అయినప్పటికీ ఈ కంపెనీలు ప్రతి సంవత్సరం వేల కోట్ల రూపాయలు ఎలా సంపాదిస్తాయి. ప్రతి ఒక్కరికీ ఈ డౌట్ ఉంటుంది. అయితే ఈ కంపెనీలు చాలా భిన్నమైన ఆదాయ వనరులను కలిగి ఉన్నాయట, ఇది నమ్మకం, అధిక వినియోగం, వినూత్న సేవలపై ఆధారపడి ఉంటుంది. వారి ప్రధాన ఆదాయ వనరులు చూసుకుంటే.. ఈ క్రింది విధంగా ఉన్నాయి

**వాయిస్-ఆపరేటెడ్ స్పీకర్ సర్వీస్**

మీరు కిరాణా దుకాణానికి లేదా చిన్న లేదా పెద్ద దుకాణానికి వెళ్ళినప్పుడు, "మీకులో రూ.100 వచ్చింది" అని చాలాసార్లు విని ఉంటారు కదా.. ఈ స్పీకర్లు ఈ కంపెనీలకు చెందినవి. ఈ కంపెనీలు ఈ స్పీకర్ సేవలను దుకాణదారులకు నెలకు రూ. 100కి అద్దెకు ఇస్తాయి. ఈ స్పీకర్లు




దేశంలోని 30 లక్షలకు పైగా దుకాణాలలో ఉపయోగించబడుతున్నాయి. దీనివల్ల కంపెనీలకు నెలకు రూ. 30 కోట్లు, సంవత్సరానికి రూ.360 కోట్లకు పైగా ఆదాయం వస్తుంది.

**స్క్రాచ్ కార్డ్స్, ప్రమోషన్లు**

మనం ఏదైనా పేమెంట్ చేసినప్పుడు మనకు స్క్రాచ్ కార్డులు వస్తుంటాయి.. వాటిలో వివిధ కంపెనీల నుండి క్యాష్‌బ్యాక్ లేదా కూపన్లు ఉంటాయి. కంపెనీలు ఈ కూపన్‌ల ద్వారా కస్టమర్లను ఆకర్షిస్తాయి. కానీ, దీని వెనుక ఒక బిజినెస్ స్ట్రాటజీ ఉంది. వివిధ బ్రాండ్లు ఈ కంపెనీలకు తమ ప్రకటనల కోసం డబ్బులు చెల్లిస్తాయి. బ్రాండ్లు తమ ప్రకటనల ద్వారా మిలియన్ల మంది క ్ స్ట వ ు ర్ ల న ు చేరుకోవడం ద్వారా డబ్బు సంపాదిస్తాయి. కాబట్టి, ఇది కంపెనీలకు రెట్టింపు ప్రయోజనాన్ని ఇస్తుంది.

**సాఫ్ట్‌వేర్ సేవలు, రుణ సేవలు**

ఈ కంపెనీలుని కేవలం చెల్లింపు సాధనంగా కాకుండా, చిన్న వ్యాపారాలకు పూర్తి పరిష్కారంగా మార్చాయి. భవిష్యత్తులో, ఈ కంపెనీలు సాఫ్ట్‌వేర్ యాజ్ ఎ సర్వీస్ చిన్న దుకాణదారులకు రుణాలు ఇవ్వడం వంటి సేవలను ప్రారంభిస్తాయి. ఇది వారికి భారీ లాభాలను ఆర్జించే అవకాశం తెచ్చిపెడుతుంది. ఇలాంటి వనరుల ద్వారా, వంటి కంపెనీలు ఎటువంటి లావాదేవీ రుసుము వసూలు చేయకుండా భారీ ఆదాయాన్ని సంపాదిస్తాయి.

## సామాన్యులకు గుడ్‌న్యూస్..
# వీటి ధరలు తగ్గనున్నాయ్..!

దేశవ్యాప్తంగా పన్ను భారాన్ని తగ్గించే ప్రయత్నంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ శుక్రవారం తన స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలో 'తదుపరి తరం సంస్కరణలను ప్రకటించారు. 2025 దీపావళి నాటికి సంస్కరణలు అమలు చేయవచ్చని మోడీ సూచనప్రాయంగా చెప్పారు. కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ నిర్మాణంలో ఒక పెద్ద మార్పుకు సిద్ధమవుతుంది. ప్రస్తుతం ఉన్న నాలుగు స్లాబ్‌లను తగ్గించడమే కేంద్రం లక్ష్యంగా పెట్టుకుంది. ప్రస్తుత నాలుగు స్లాబ్‌లు 5%, 12%, 18%, 28%. ఈ స్లాబ్‌లలో 5%, 18% అనే రెండు స్లాబ్‌లను మాత్రమే నిలుపుకోవడమే ఈ చర్య అని నివేదికలు చెబుతున్నాయి. దీనితో 28% స్లాబ్‌లోని 90 శాతం వస్తువులు 18% స్లాబ్‌కు మారుతాయని, 12% స్లాబ్‌లోని 99 శాతం వస్తువులు 5% స్లాబ్‌కు మారుతాయని వర్గాలు తెలిపాయి. ఈ విధంగా కేంద్రం




నిత్యావసరాల వస్తువులతో సహా పన్నులను తగ్గిస్తుందని, ధరలు తగ్గుతాయని భావిస్తున్నారు. 1 రూపాయికే రోజు 2%+ డేటా.. అన్‌లిమిటెడ్ కాల్స్.. అదిరిపోయే ఆఫర్ పొగాకు, సిగరెట్లు, కోలాతో సహా ఎరేటెడ్ పానీయాలు, పాన్ మసాలాపై పన్ను రేట్లలో మార్పులు ఉంటాయి. బంగారం, వెండి, వజ్రాలపై ప్రత్యేక తక్కువ రేటు కొనసాగవచ్చు. పెట్రోలియం ఉత్పత్తులు, మద్యంపై రాష్ట్ర ప్రభుత్వాలు పన్నులు విధించే ప్రస్తుత పద్ధతి కొనసాగుతుందని నివేదించింది.

తగ్గుతున్న ధరలు

జీవిత బీమా ప్రీమియంలు, ఆరోగ్య బీమా ప్రీమియంలు ధరలు తగ్గే అవకాశం ఉన్న ప్రధాన వస్తువులు. మందులు, వైద్య పరికరాలు, గ్లూకోజ్ మీటర్లు, పండ్, కూరగాయల రసాలు, ముందుగా ప్యాక్ చేసిన కొబ్బరి నీళ్లు, టెలివిజన్లు, రిఫ్రిజిరేటర్లు, వాషింగ్ మెషీన్లు, పురుగుమందులు, నోట్‌బుక్‌లు, జామ్‌లు, పండ్ల జెల్లీలు, వస్త్రాలు, ఎరువులు, పునరుత్పాదక శక్తి, కాంటాక్ట్ లెన్స్‌లు, కంపోస్టింగ్ మెషీన్లు, సైకిళ్ళు, ట్రైసైకిళ్లు, డిష్‌వాషర్లు, పెన్సిళ్లు, జ్యామితి పెట్టెలు, వ్యవసాయ పరికరాలు, హస్తకళలు, సిమెంట్ మొదలైన వాటి ధరలు తగ్గే అవకాశం ఉంది.

## 1 రూపాయికే
# రోజు 2%+B డేటా..
## అన్‌లిమిటెడ్ కాల్స్.. అదిరిపోయే ఆఫర్




ప్రభుత్వ యాజమాన్యంలోని టెలికాం ప్రొవైడర్ ఢిల్లీలో తన 4%నెట్‌వర్క్‌ను సాఫ్ట్ లాంచ్ చేస్తున్నట్లు ప్రకటించింది. 4%సేవలు భాగస్వామి నెట్‌వర్క్ ద్వారా వినియోగదారులకు అందుబాటులో ఉంటాయి. ఇది అవసరమైన కవరేజీని అందిస్తుంది. "ఢిల్లీ సాఫ్ట్ లాంచ్ భాగస్వామి నెట్‌వర్క్ యాక్సెస్ అమరిక ద్వారా 4%+యాజ్-ఎ-సర్వీస్‌గా అందించనుంది. ఇది సిమ్‌లతో అనుకూలమైన 4 పరికరాల్లో చివరి-మైలు రేడియో కవరేజీని అందిస్తుంది. దేశవ్యాప్తంగా 4%+ రోల్‌అవుట్ను పూర్తి చేయడానికి ఉద్దేశించబడింది. ఇది స్వదేశీ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి నిర్మించారు. బిఎస్ఎన్ఎల్ గతంలో తన 4% విస్తరణలో రూ.25,000 కోట్లు పెట్టుబడి పెట్టింది. 1 లక్ష మొబైల్ టవర్లను ఏర్పాటు చేసింది. ఈ ప్రాజెక్టులో ఎక్కువ భాగం టిసిఎస్, సి-డాట్ నేతృత్వంలోని కన్సార్టియంకు లభించింది. తన టెలికాం నెట్‌వర్క్‌ను మరింత పెంచడానికి కంపెనీ అదనంగా రూ.47,000 కోట్లు పెట్టుబడి పెట్టాలని యోచిస్తోంది.

రూ.1 సిమ్ ఆఫర్:

'ఫ్రీడమ్ ఆఫర్' అనే అద్భుతమైన కొత్త ప్లాన్‌ను ప్రవేశపెట్టింది. దీని ధర కేవలం 1 రూ.1. ఈ ఆఫర్‌తో కొత్త కస్టమర్లు ఒక నెల పాటు గొప్ప ప్రయోజనాలను పొందవచ్చు. కేవలం 1 రూ.తో వినియోగదారులు ప్రతిరోజూ 2%+ హై-స్పీడ్ డేటా, భారతదేశంలోని ఏ ఫోన్‌కైనా అపరిమిత కాల్, ప్రతిరోజూ 100 ఉచిత టెక్స్ట్ సందేశాలను పొందుతారు.

ఇది కూడా : మీరు బీఎస్ఎన్ఎల్ సిమ్ తీసుకుంటున్నారా? ముందు ఇవి తెలుసుకోండి! ఈ ప్రత్యేక ఆఫర్ ఆగస్టు 1 నుండి ఆగస్టు 31 వరకు పరిమిత కాలం వరకు అందుబాటులో ఉంటుంది. భారతదేశంలోని అన్ని ప్రాంతాలలోని కొత్త కస్టమర్లకు అందుబాటులో ఉంటుంది. ఈ డీల్‌లో చేరడానికి మీరు కేవలం 1 రూపాయలకు కొత్త సిమ్ కార్డ్‌ను కొనుగోలు చేయాలి. ఈ ఆఫర్ మొదటిసారి సైన్ అప్ చేస్తున్న వారికి మాత్రమే. అంటే కొత్త సిమ్ కొనుగోలు చేస్తున్నవారికి. ఈ బెనిఫిట్స్ 30 రోజుల వరకు అందుబాటలో ఉంటాయి. ఈ సరికొత్త ఆఫర్ భారత టెలికాం చరిత్రలో అతి తక్కువ ధర గల ప్రీపెయిడ్ ప్లాన్‌లలో ఒకటిగా నిలుస్తుంది. అంతే కాదు బీఎస్ఎన్ఎల్ తన 4%+% నెట్‌వర్క్ మౌలిక సదుపాయాలను విస్తరించడానికి వేగవంతమైన చర్యలు చేపడుతోంది.

## శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే



నాచారం, ఆగస్టు 16 (నినాదం) : మీర్పేట్ - హెచ్ బి కాలనీ డివిజన్ పరిధిలోని న్యూ నర్సింహనగర్ కాలనీలో ప్రభోద సేవా సమితి ఆధ్వర్యంలో శ్రీ కృష్ణాష్టమి సందర్భంగా శ్రీ కృష్ణుని పూజలో పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, స్థానిక కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి. ప్రబోధ సేవా సమితి నిర్వహకులు మాట్లాడుతూ శ్రీ కృష్ణుని వాడ వాడలా పల్లకిపై ఊరేగింపు కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రబోధ సేవా సమితి నిర్వహకులు, సభ్యులు నాయకులు గాజుల శ్రీనివాస్, రమేష్ రాథోడ్, సంతోష్ రావు, శేఖర్ గౌడ్, దండెం నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఈసీఈలో డాక్టర్ ఎడ్ల అరుణ్ జ్యోతికి పీహెచ్‌డీ



జిన్నారం/ పటాన్ చెరు ఆగస్టు 16 (నినాదం): హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ (ఈసీఈ) విభాగం పరిశోధక విద్యార్థిని ఎడ్ల అరుణ్ జ్యోతి డాక్టరేట్ కు అర్హత సాధించారు. 'కమ్యూనికేషన్ అప్లికేషన్ల కోసం డిజిటల్ ఫిల్టర్ల FPGA ఇంటిగ్రేషన్ కోసం డిజైన్ విధానాలు అనే అంశంపై ఆమె అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ ఈసీఈ విభాగం ప్రొఫెసర్ పీ.వి.వై. జయశ్రీ శనివారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. డాక్టర్ అరుణ్ జ్యోతి పరిశోధన 100 kHz నుంచి 300 kHz వరకు ఫ్రీక్వెన్సీ పరిధిలో ఆపరేషన్ కోసం ఆప్టిమైజ్ చేయబడిన ఎఫ్ఐఆర్, ఐఐఆర్, సరిపోలిన ఫిల్టర్లను రూపొందించడానికి వినూత్న పద్ధతులను అందిస్తుందని తెలిపారు. హార్డ్ వేర్ సంక్లిష్టతను తగ్గించేటప్పుడు పనితీరును మెరుగుపరచడం లక్ష్యంగా ఈ డిజైన్లు సమర్థవంతమైన ఎఫ్ పీజీఏ ఆధారిత ఇంటిగ్రేషన్ ను ప్రారంభిస్తాయని, ఆధునిక కమ్యూనికేషన్ వ్యవస్థలను అభివృద్ధి చేయడానికి గణనీయమైన సామర్థ్యాన్ని కలిగి ఉంటాయని వివరించారు. గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్ ప్రొఫెసర్ వీ.ఆర్. శాస్త్రి, అసోసియేట్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఎన్. సీతారామయ్య, ఈఈసీఈ విభాగాధిపతి ప్రొఫెసర్ టి.మాధవి, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు డాక్టర్ అరుణ్ జ్యోతిని ప్రశంసించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు. డాక్టర్ అరుణ్ జ్యోతి అద్భుతమైన విజయం విద్యా నైపుణ్యం, ఆవిష్కరణ, తదుపరి తరం పరిశోధకులు, ఆలోచనాపరులను పెంపొందించడం పట్ల గీతం యొక్క నిబద్ధతను ప్రతిబింబిస్తోందన్నారు.

## శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల్లో ఎమ్మెల్యే జిఎంఆర్



జిన్నారం/పటాన్‌చెరు ఆగస్టు 16 (నినాదం): శ్రీ కృష్ణ జన్మాష్టమి పర్వదినం పురస్కరించుకొని.. పటాన్ చెరు డివిజన్ పరిధిలోని జెపి కాలనీలో గల శ్రీ రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి దేవాలయంలో నిర్వహించిన జన్మాష్టమి వేడుకల్లో పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ధర్మకర్త, స్థానిక కార్పోరేటర్ మెట్టు కుమార్ యాదవ్.. ఎమ్మెల్యే జిఎంఆర్ ను ఘనంగా సన్మానించారు. నియోజకవర్గ ప్రజలందరికీ శ్రీ కృష్ణ జన్మాష్టమి శుభాకాంక్షలు తెలియజేశారు. శ్రీకృష్ణ జన్మాష్టమి పర్వదినం పురస్కరించుకొని.. ఇస్నాపూర్ మున్సిపల్ కేంద్రంలో ఏర్పాటు చేసిన జన్మాష్టమి వేడుకల్లో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, సిఐ వినాయక రెడ్డి, మాజీ సర్పంచ్ వెంకటరెడ్డి, తదితరులు పాల్గొన్నారు. శ్రీకృష్ణ జన్మాష్టమి పర్వదినం పురస్కరించుకుని..అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని బీరంగూడ శివాలయం గుట్టపై ఏర్పాటు చేసిన శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల్లో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, ఉత్సవ కమిటీ సభ్యులు, నిర్వాహకులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

**పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క**

**చేవెళ్ల నియోజకవర్గ అభివృద్ధి కోసం అధికనిధులు**

**ప్రభుత్వ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి**

**ఎమ్మెల్యే కాలే యాదయ్య ఆధ్వర్యంలో**

**మ్యూడిమలలో 3.5 కోట్ల**

**అభివృద్ధి పనులు ప్రారంభం**





చేవెళ్ల, ఆగస్టు 16(నినాదం): గ్రామాల అభివృద్దే లక్ష్యంగా ప్రజా పాలన ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి కృషి కృషి చేస్తున్నారని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి, ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి ఆకాంక్షించారు. శనివారం రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని ముడిమాల/మల్కాపూర్ గ్రామం లో స్థానిక శాసనసభ్యులు కాలే యాదయ్య ఆధ్వర్యంలో 3 మూడు కోట్ల 35 లక్షల నిధులతో, బీటీ రోడ్డు పనులను ప్రారంభోత్సవానికి తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క, ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి పాల్గొని ప్రారంభించారు. అనంతరం చేవెళ్ల మున్సిపల్ పట్టణ కేంద్రంలో మాజీ సర్పంచ్ శైలజఆగి రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ దేవర వెంకటరెడ్డి ఆధ్వర్యంలో 1కోటి 30 లక్షల నిధులతో సీసీ రోడ్డును ప్రారంభించారు. అనంతరం చేవెళ్ల మండల పరిధిలోని తంగడపల్లి గ్రామంలోని శ్రీ ఆంజనేయులు స్వామి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. చేవెళ్ల నియోజకవర్గం లోని నవపేట్ శాసనసభ్యులు కాల యాదయ్య స్వగ్రహం చించల్పేట్‌లో మహనీయులు మహాత్మ జ్యోతిరావు పూలే డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలకు గజమాలతో పూలను వేసి నివాళులర్పించారు. అనంతరం 196 డ్వాక్రా సంఘాలకు నాలుకోట్ల వడ్డీ లేని రుణాలను పంపిణీ చేయగా, 1 కోటి 45 లక్షల నిధులతో ఏడు ప్రభుత్వ భవనాలను ప్రారంభించారు.

ఈ నేపథ్యంలో వారు మాట్లాడుతూ ప్రజా పాలన ప్రభుత్వంలో, గ్రామాల అభివృద్ధి ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. రంగారెడ్డి జిల్లాలో 1583 నూతన అభివృద్ధి పనులకు 571 మంజూరు అయ్యాయని, ఇప్పటివరకు 1176 అభివృద్ధి పనులను పూర్తవగా, ఈ పనులకు 132 కోట్లు విడుదల చేశామని అన్నారు. చేవెళ్ల డివిజన్లో 9 పనులకు 25 కోట్ల 10 లక్షల తెలిపారు.

ప్రజాపాలన ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ ఫలాలు ప్రతి ఒక్క లబ్ధిదారునికి చందేలా సీఎం రేవంత్ రెడ్డి సారధ్యంలో కృషి చేస్తున్నార న్నారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా గ్రంంథాలయ సంస్థల చైర్మన్ ఎలుకంటి మధుసూదన్ రెడ్డి, సీనియర్ నాయకులు సున్నపు వసంతం, మర్పల్లి కృష్ణారెడ్డడి జనార్ధన్ రెడ్డి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్, వైస్ చైర్మన్ బేగరి రాములు, గుడిమల్కాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చంద్రశేఖర్ గుడిమల్కాపూర్ మార్కెట్ డైరెక్టర్ పాండు యాదవ్ టేకులపల్లి శ్రీనివాస్ యాదవ్ యువజన కాంగ్రెస మాజీ మద్దెల శ్రీనివాస్, మధుసూదన్ రెడ్డి గోపాల్ రెడ్డి గిరిధర్ రెడ్డి బలవంంంత రెడ్డి షాబాద్ ర్బన్ మున్సిపల్ పట్టణ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ పడాల ప్రభాకర్ గంగి యాదయ్య గోనె సరిత రెడ్డి, దేవర సమత రెడ్డి, రావులపల్లి మాజీ సర్పంచ్ రామచంద్రయ్య శ్రీనివాస్ కాంగ్రెస్, మాజీ జెడ్పిటిసి పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచులు ఎంపిటీసీలు కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణాష్టమి వేడుకల్లో పాల్గొన్న దూదిమెట్ల సోమేశ్‌యాదవ్



కుత్బుల్లాపూర్, ఆగస్టు 16 (నినాదం): కుత్బుల్లాపూర్ డివిజన్‌లోని పాపయ్య యాదవ్ నగర్, చెరుకుపల్లి కాలనీలలో శనివారం నిర్వహించిన శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బీఆర్ఎస్ యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేశ్ యాదవ్ హాజరయ్యారు. పాపయ్య యాదవ్ నగర్‌లో గోకుల యాదవ సంఘం ఆధ్వర్యంలో, చెరుకుపల్లి కాలనీలో వంశీ కృష్ణ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో ఆయన పాల్గొని ప్రత్యేకపూజలు చేశారు. ఈ సందర్భంగా శ్రీ కృష్ణుని ఆశీస్సులు అందరికీ లభించాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం చిన్నారులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలతో ఆకట్టుకున్న పిల్లలను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమాలకు స్థానిక ప్రజలు, నాయకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## మదర్ థెరిసా రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక



కుత్బుల్లాపూర్, ఆగస్టు 16 (నినాదం): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ రాజీవ్ గృహకల్ప మదర్ తెరెసా రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీని శనివారం ఆ కమిటీ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో ఎన్నుకున్నారు. కమిటీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గా పోచారం ప్రభాకర్ రెడ్డి, చీఫ్ సెక్రటరీగా మన్నెపల్లి నర్సింగరావు, అధ్యక్షుడిగా సలాది శివ, ఉపాధ్యక్షుడిగా ఎం మూర్తి, జనరల్ సెక్రెటరీగా వై దాలినాయుడు, పితాని శ్రీనివాసరావు, కోశాధికారులుగా ఏ శ్రీనివాసరావు, (అద్దంకి), పి శ్రీనివాసరావు, జాయింట్ సెక్రటరీలుగా ఏ నాగభూషణం, పాల శ్రీనివాసరావు, కార్య నిర్వాహక కార్యదర్శులుగా పి బుజ్జిలు నియమితులయ్యారు. ఏడాది కాలం పాటు కొనసాగే ఈ కమిటీ పలు సామాజిక కార్యక్రమాలు నిర్వహించి నిరుపేదలకు అండగా నిలబడేందుకు కృషి చేయాలని ఈ సందర్భంగా కొలన్ శ్రీనివాస్ రెడ్డి వారికి సూచించారు. మదర్ తెరిసా అంటే మానవత్వానికి ప్రతీక అని, సమాజంలో మానవత్వం పరిమళించే విధంగా కమిటీ స్ఫూర్తిదాయక కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. ప్రత్యేక ఆ మాతృమూర్తి జయంతి రోజైనా ఆగస్టు 26న మెగా వైద్య శిబిరాలు నిర్వహిస్తూ ఎంతోమందికి ఆరోగ్య ప్రయోజనం చేకూరుస్తున్న కమిటీ సభ్యులకు అభినందనలు తెలిపారు. అలాగే ఈ ఏడాది కూడా సామాజిక సేవ కార్యక్రమాలు చేపట్టాలని, అందుకు తన సహకారం ఎల్లవేళలా ఉంటుందని స్పష్టం చేశారు. కాగా కొత్తగా నియమితులైన కమిటీ సభ్యులకు కొలన్ శ్రీనివాస్ రెడ్డి అభినందించారు.



## పేద ప్రజల సంక్షేమమే నా ధ్యేయం

**మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి**

అల్వాల్, ఆగస్టు 16(నినాదం): పేద ప్రజల సంక్షేమమేనాధ్యేయమని మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు అన్నారు. కౌకూర్ భరత్ నగర్ లలో జాతీయ జెండాను మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఆవిష్కరించారు. తదుపరి మైనంపల్లి సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో నిర్మించిన బస్ స్టాప్ ను ఇన్స్పెక్టర్ సైదులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సామాజిక కార్యకర్త తడిమెట్ల మల్లికార్జున్, బోయిన్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనంద్ బాబు, డి ఈ రఘు, ఎంఈఓ మురళి, స్థానిక నాయకులు లక్ష్మీకాంత్ రెడ్డి, అశోక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు



అల్వాల్, ఆగస్టు 16 (నినాదం): శ్రీ కృష్ణాష్టమి వేడుకల సందర్భంగా కృష్ణ దేవాలయాలు కన్నుల పండుగ గా ముస్తాబు చేశారు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. బాలాజీ వెంకటేశ్వర స్వామి ఆలయం ప్రక్కన ఉన్న శ్రీకృష్ణ దేవాలయమునకు భక్తులు సంఖ్యలో పాల్గొన్నారు. చిన్నారులు శ్రీకృష్ణుని వేషాధారణలో చూపరులను ఆకట్టుకున్నాయి


## ఘనంగా శ్రీ కొరివి కృష్ణ స్వామి జయంతి



అల్వాల్, ఆగస్టు 16 (నినాదం): బోయిగూడ ముదిరాజ్ భవన్‌లో జాతీయ మహా సభ అధ్యక్షులు,జాతి రత్న శ్రీ కాసాని జ్ఞానేశ్వర్ ముది రాజ్. జాతీయ ప్రధాన కార్యదర్శి శ్రీ కాసాని విరేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో శ్రీ కొరివి కృష్ణ స్వామి ముదిరాజ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమంలోబాల్ లింగం, శ్రీ చింతల సాయి బాబా,తారక్ సుధాకర్, చంద్రశేఖర్, రమేష్ ,రాజేష్,శ్రీనివాస్, తదితరులుపాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు ప్రతి ఒక్కరికి తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ మల్కాజ్గిరి నియోజకవర్గం అధ్యక్షులు ఈటల లక్ష్మి నారాయణ కృతజ్ఞతలు తెలిపారు.

## శ్రీకృష్ణుడి మార్గంలో మానవాళి పయనించాలి

**జెఎంసి కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీకాంత్ యాదవ్**



జవహర్‌నగర్, ఆగస్టు 16(నినాదం): శ్రీకృష్ణుడి మార్గంలో మానవాళి పయనించాలని, న్యాయం, ధర్మాన్ని ప్రతిఒక్కరూ అనుసరించాలని జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్ అన్నారు. శ్రీకృష్ణుడి జన్మాష్టమిని పురస్కరించుకొని జవహర్ నగర్ కార్పొరేషలో శ్రీ మల్లన్న యాదవ సంఘం ఆధ్వర్యంలో శనివారం అంగరంగ వైభవంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ యాదవ్ మాట్లాడుతూ ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత కలుగుతుందని, సృష్టికంతటికి శ్రీకృష్ణుడే మూలమని, భగవద్గీతాలో మానవుడు సన్మార్గంలో ఎలా ఉండాలో చక్కగా వివరించారని అన్నారు. అనంతరం శ్రీకృష్ణుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు లలితాయాదవ్, వేణు, సురేందర్ యాదవ్, అశోక్ యాదవ్, కృష్ణయాదవ్, రాజుయాదవ్, శ్యామ్ యాదవ్, నర్సింహయాదవ్, రమేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.


# కాంగ్రెస్ పార్టీలోకి భారీ చేరికలు



కుత్బుల్లాపూర్, ఆగస్టు 16 (నినాదం): తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై దుండిగల్ మున్సిపాలిటీ బౌరంపేట్ ( ఎన్ ఎన్ యు ఆర్ ఎమ్ )వాసులు సాల్మన్ రాజ్ ఆధ్వర్యంలో కొలను హనుమంత రెడ్డి సమక్షంలో 200 మంది బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కొలను హనుమంత రెడ్డి చేరిన వారందరికీ పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజా సంక్షేమమమే ప్రభుత్వం లక్ష్యమని అన్నారు.ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారం ఆరు గ్యారెంటీలను ప్రభుత్వం అమ లు చేస్తూ వస్తుందన్నారు. ప్రతి తెల్ల రేషన్ కార్డుదారునికి సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని గుర్తు చేశారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రేషన్ కార్డుల పంపిణీ, ఏ ప్రభుత్వం చేయని పనిని ప్రజా ప్రభుత్వం పేద ప్రజలకు అందించడం జరుగుతుందన్నారు. కాలనీ సంక్షేమ అభివృద్ధి లో తాను ఎల్లప్పుడు ముందు ఉంటానని వివరించారు. అనంతరం 60 గజాలు, లక్ష్మీ నగర్ లో ప్లాట్ నెం.46 నుండి 584 వరకు ఇందిరమ్మ కాలనీ లోని 81వ బ్లాక్ నుండి 86 బ్లాక్ వరకు సీసీ రోడ్స్ పూర్తిగా పాడువటంతో స్థానికులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. కాలనీ వాసులు నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి గారిని సంప్రదించగా వారి సమ్యసపై స్పందించి మున్సిపల్ ఫండ్స్ ద్వారా సిసి రోడ్ నిర్మాణానికి మంజూరు చేయించి శనివారం సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. 84వ బ్లాక్ నుండి 86 బ్లాక్ వరకు స్థానికులు నీటి సమస్యతో తీవ్ర ఇబ్బంది ఉన్నదని గత నెల కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ని సంప్రదించగా వెంటనే స్పందించి సదురు అధికారులతో మాట్లాడి మున్సిపాలిటీ ఫండ్స్ ద్వారా బోర్ వెల్స్ ను మంజూరు చేయించి నీటిని సరఫరా చేశారు.ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, జనరల్ సెక్రటరీ కొలన్ జీవన్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి రెడ్డి బాల్ రెడ్డి, సంజీవ రెడ్డి, రఫియ బేగమ్, ఎస్సీ సెల్ కన్వీనర్ సల్మాన్ రాజ్, వెంకటేష్, రాజు, బాలరాజు, శ్రీనివాసు, షరీఫ్, నరసింహులు, సుధీర్, గోపాల్ పాల్గొన్నారు.

## బిజెపి ప్రభుత్వం ఓట్ల దుర్వినియోగానికి పాల్పడుతుంది

**యూత్ కాంగ్రెస్ జాతీయ కార్యదర్శి కృష్ణంరాజు**



కొడంగల్, ఆగస్టు 15(నినాదం): బిజెపి ప్రభుత్వం ఓట్ల దుర్వినియోగానికి పాల్పడుతుందనీ యూత్ కాంగ్రెస్ జాతీయ కార్యదర్శి ఎం. కృష్ణంరాజు అన్నారు. యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో కొడంగల్ ప్రజలకు దేశంలో జరుగుతున్న ఓట్ల దొంగతనాలపై అవగాహన కల్పించారు. నరేంద్ర మోడీ ఈ దేశంలో ప్రజల ఓట్లు కొల్లగొట్టి గద్దెనెక్కారని, కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ బెంగళూరులో జరిగిన ర్యాలీలో మాట్లాడారని గుర్తు చేశారు. ఆయన కర్ణాటక రాష్ట్రంలోని బెంగళూరులో జరిగినటువంటి ఓట్ల చోరీ గురించి తన చేపట్టిన ర్యాలీలో ఎన్నికల కమిషన్ మరియు మోడీ ప్రభుత్వం కలిసి ఎన్నికల విషయంలో చేసిన అవకతవకల గురించి వివరించారని అన్నారు. మోడీ గత లోక్ సభ ఎన్నికల్లో 25 స్థానాల్లో రిగ్గింగ్ చేసి ప్రధాని అయినట్లు తమ నాయకుడు ఆరోపించినట్లు కృష్ణంరాజు అన్నారు. మా ప్రియతమ నాయకుడు రాహుల్ గాంధీ ఎన్నికల కమిషన్ ను వివరణ కోరగా పూర్తి స్థాయిలో సమాచారం ఇవ్వడం లేదని ఆయన ఆరోపించారు.బీహార్ లో కొనసాగుతున్న ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కమిషన్, మోదీ ప్రభుత్వం కలిసి 65లక్షల ఓట్లు కొల్లగొట్టారనీ,డూప్లికేట్ ఓట్లు సృష్టించారనీ, అనేక రకాల తప్పిదాలకు పూనుకున్నారనీ ఈవిధంగా ఓట్లు కొల్లగొట్టడం అంటే ప్రజాస్వామ్యాన్ని కూనీ చేయడమేననీ అన్నారు.ఈకార్యక్రమంలో యువజన కాంగ్రెస్ కొడంగల్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు జూనియర్ కృష్ణంరాజు, భీమరాజు, సాయిలు, భాస్కర్ చిన్నయ్య మొదలైన వారు పాల్గొన్నారు.

## కాప్రా మండల ఆర్యవైశ్య సంఘం నూతన అధ్యక్షుడిగా మురళీకృష్ణ



జవహర్‌నగర్, ఆగస్టు 16 (నినాదం): కాప్రా మండల ఆర్యవైశ్య సంఘ నూతన అధ్యక్షులుగా పెద్ది మురళీకృష్ణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అంబేద్కర్ నగర్ ఆర్యవైశ్య సంఘం భవనంలో శనివారం ఆర్యవైశ్య సంఘం అధ్యక్ష పదవి కోసం నిర్వహించిన ఎన్నికల్లో పెద్ది మురళీకృష్ణను సంఘం సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల ప్రత్యేక అధికారులుగా పెద్ది నాగరాజు గుప్తా, బల్లి శ్రీనివాస్ గుప్తా, రవీందర్ గుప్తాల ఆధ్వర్యంలో ఎన్నికల ప్రక్రియను ప్రారంభించారు. అధ్యక్ష పదవి ఎన్నికల నేపథ్యంలో రాముని తిరుమలేష్, గంప కృష్ణ ఉప్పల శ్రీనివాస్ పెద్ది మురళీకృష్ణ నలుగురు సభ్యులు నామినేషన్లు దాఖలు చేయగా వీరులో ముగ్గురు నామినేషన్లను ఉపసంహరించుకోగా పెద్ది మురళీకృష్ణను ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు పెద్ది మురళి కృష్ణ మాట్లాడుతూ నామీద ఉంచిన ఈ బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తానని కాప్రా మండల ఆర్యవైశ్యుల అభ్యున్నతికి పాటుపడతానని మండల పరిధిలో ఉన్నటువంటి ఆర్యవైశ్యుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చి ఆర్యవైశ్యుల ఉన్నతికి పాటుపడతానని తెలిపారు. అనంతరం ఎన్నికైన మురళీకృష్ణకు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వరదనీరు సమస్యను పరిష్కరించిన కొలను రాజశేఖర్ రెడ్డి




కుత్బుల్లాపూర్, ఆగస్టు 16 (నినాదం): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ ప్రగతి నగర్ లో శుక్రవారం సాయంత్రం కురిసిన భారీ వర్షం కారణంగా ప్రగతి నగర్ లో అపార్ట్మెంట్లలో వరద నీరు చేరి స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ సందర్భంగా అపార్ట్మెంట్ వాసులు నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి దృష్టికి తీసుకురాగా వెంటనే వరద నీటి పరిస్థితులను సమీక్షించి సదురు అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించారు. అనంతరం అపార్ట్మెంట్ వాసులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో షేక్ రఫీయా బేగమ్, సురేందర్ యాదవ్, నారాయణ రెడ్డి, వీరబాబు , షేక్ బిక్కన్ షా, ప్రశాంత్, ఆది రెడ్డి, విజయ్, సందీప్ పాల్గొన్నారు.

## నారాయణ పాఠశాలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



అల్వాల్, ఆగస్టు16 (నినాదం): నారాయణ పాఠశాలలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఏజీఎం మరియు ప్రధానోపాధ్యాయురాలు మాట్లాడుతూ స్వాతంత్రం కోసం పోరాడిన అమరులైన మహనీయులను ప్రతి ఒక్కరిని స్మరించుకోవాలని సూచించారు. బాల్యం నుండే మహా నాయకుల త్యాగాలపట్ల విద్యార్థి విద్యార్థులకు తెలియజేసేందుకు ఇలాంటి కార్యక్రమాలు చేపడుతున్నామని ఏజీఎం పురుషోత్తం రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం పురుషోత్తం రెడ్డి, ప్రధాన ఉపాధ్యాయురాలు ఉమా నాగలక్ష్మి, అకాడమిక్ డీన్ శైలజ, ఈ కిడ్స్ వైస్ ప్రిన్సిపాల్ హర్షిత, ఈచాప్స్ వైస్ ప్రిన్సిపాల్ శ్రీలక్ష్మి, ఏవో మల్లికార్జున్, పిటి వంశీ, ఉపాధ్యాయిని. ఉపాధ్యాయులు. విద్యార్థిని విద్యార్థులు పాల్గొని కార్యక్రమం విజయవంతం చేశారు

## లైఫ్ చారిటబుల్ ట్రస్ట్ సేవలకు ఉత్తమ సేవా పురస్కారం



కుత్బుల్లాపూర్, ఆగస్టు 16 (నినాదం): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రగతి నగర్‌కు చెందిన లైఫ్ చారిటబుల్ ట్రస్ట్ చేపడుతున్న స్వచ్ఛంద సామాజిక సేవలకు గుర్తింపుగా ఉత్తమ సేవా పురస్కారం లభించింది. ఈ పురస్కారం ను కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి ట్రస్ట్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ప్రశాంత్ కుమార్ కు సేవా పురస్కారం అందజేశారు.ఈ సందర్భంలో కొలను హనుమంత రెడ్డి, లైఫ్ చారిటబుల్ సంస్థ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలను ప్రశంసించారు. ప్రతి వ్యక్తిలో సామాజిక సేవాభావం అలవర్చుకోవాలని సూచించారు.ప్రగతి నగర్ 6వ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు జెగ్గా మధుసూదన్ రెడ్డి , లైఫ్ చారిటబుల్ ట్రస్ట్ చేస్తున్న నిరంతర సేవా కార్యక్రమాలను గుర్తించి ఈ పురస్కారానికి సిఫారసు చేశారు. ఈ కార్యక్రమంలో లేక్ వ్యూ కాలనీ అధ్యక్షులు రమేష్, ఉపాధ్యక్షులు శాస్త్రి, కృష్ణారెడ్డి, వెంకట్, శ్రీకాంత్, నవీన్, సూర్య కళ్యాణ్, భవదీష్ తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే సత్యం



**మల్యాల, ఆగస్టు 16( నినాదం):** మండలంలోని ముత్యంపేట గ్రామానికి చెందిన సంత లక్ష్మీ అనే వివాహితురాలు ఈ నెల 15న ప్రమాదవశాత్తు వ్యవసాయ బావిలో పడి మృతిచెందగా శనివారం స్థానిక చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంట మాజీ సర్పంచ్ బత్తిని శ్రీనివాస్ ,గౌడ్ మాజీ ఎంపీపీ దారం ఆదిరెడ్డి, సంత ప్రకాష్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# దళితులపై మార్వాడీలు దాడి చేస్తే బండి సంజయ్ మద్దతు

**బేషరతుగా దళితులకు కేంద్ర మంత్రి క్షమాపణ చెప్పాలి**

**తెలంగాణలో దాడులు చేస్తే ప్రతి దాడులు తప్పవు**

**టీపీసీసీ ఎస్సీ డిపార్ట్మెంట్ అట్రాసిటీ రాష్ట్ర ఇన్‌చార్జి తిప్పారపు సంపత్**



**జమ్మికుంట, ఆగస్టు 16 (నినాదం) :** హైదరాబాద్ నగరంలో గత వారం రోజుల కిందట మార్వాడిలు దళితుల పై దాడి చేస్తే రాష్ట్ర వ్యాప్తంగా అందరు ఖండిస్తే బీజేపీ నేత కేంద్ర మంత్రి బండి సంజయ్ మాత్రం మార్వాడిలకు మద్దతుగా మాట్లాడడం సిగ్గు చేటు అని టి పి సి సి ఎస్ సి డిపార్ట్మెంట్ అట్రాసిటీ రాష్ట్ర ఇంచార్జ్ తిప్పారపు సంపత్ అన్నారు. హుజురాబాద్ పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బాధ్యత గల కేంద్ర మంత్రి పదవిలో ఉండి దాడిని సమర్థిస్తూ వారికి మద్దతు తెలపడంతో కేంద్రమంత్రి బండి సంజయ్ కి తెలంగాణ దళితులపై ఎంత ద్వేషముందో ఈ సమాజానికి తేటతెల్లం అయిందన్నారు. మతాల, కులాల గురించి మాట్లాడే బండి సంజయ్ ఒక దాడిని ఖండించలేని కనీస విజ్ఞత లేని వ్యక్తిగా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజలకు స్పష్టంగా అర్థమవుతుందని తన వైఖరి దళితుల పై దాడులే చేస్తాం అన్నట్టుగా బండి సంజయ్ వ్యవహార శైలి ఉందన్నారు. దేశవ్యాప్తంగా బిజెపి పాలిత ప్రాంతాల్లో దాడులు చేస్తే మమ్మల్ని అడ్డుకునే వారు లేరని ఒక నియంత ధోరణితో వ్యవహరిస్తున్న బిజెపి నాయకులకు తెలంగాణలో కూడా అలానే వ్యవహరిస్తామంటే ఇక్కడ చూస్తూ ఊరుకోబోమని ప్రతి దాడులు తప్పవని హెచ్చరించారు. దళితులు అంటే అసమర్థులు కాదని దళితులు రాజ్యాంగానికి కట్టుబడి ఉన్నారు. కాబట్టి ఎక్కడ కూడా ప్రతిదాడి చేయడం లేదని పేర్కొన్నారు. దళితులు ప్రతి దాడి చేస్తే మార్వాడి,గుజరాతీలు, బీజేపీ, వాళ్ళు ఒక్కడు కూడా రాష్ట్రం దాటి వెళ్లబోరని మా సహనాన్ని అసమర్థతగా భావిస్తే కేంద్ర మంత్రి బండి సంజయ్ లాంటి వారికి తెలంగాణ రాష్ట్ర దళిత సమాజం తగిన బుద్ధి చెబుతుందని హెచ్చరించారు.

# పైకి లేచిన లండన్ టవర్ బ్రిడ్జ్

**రేప రేపలాడిన జాతీయ జెండా**

**ప్రతేక అతిథిగా జబర్దస్త్ కార్తీక్**





**జగిత్యాల ప్రతినిధి, ఆగస్టు 16 (నినాదం) :** లండన్ లోని టెమ్స్ నదిపై నిర్మించిన టవర్ బ్రిడ్జ్ పరిసరాలు ఈ ఎటి 79 స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ.ఎల్.ఈ ఏంటర్ టైన్ మెంట్ నిర్వాహకులు వంశీ, సింధూల ఆధ్వర్యంలో సుమారు 4 వందల మంది భారతీయులు ఘనంగా వేడుకలు జరుపుకొన్నారు. 79 వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని లండన్ టవర్ బ్రిడ్జిని పైకి ఎత్తారు. ప్రత్యేక బోటులో జాతీయ జెండాలను పట్టుకొన్న నాలుగు వందల ఇండియన్స్ టెమ్స్ నదిపై జై హింద్ అంటూ దేశ భక్తి నినాదాలతో టవర్ బ్రిడ్జ్ పరిసరాలు మార్మోగాయి. ఈ కార్యక్రమానికి జబర్దస్త్ ఫెమ్ కెవ్వు కార్తీక్ హాజరుకావడం ప్రత్యేకం అని వంశీ అన్నారు. భారత స్వాతంత్ర దినోత్సవాన్నీ లండన్లోనే ప్రక్యాత టవర్ బ్రిడ్జ్ వద్ద జరుపుకోవడం తెలుగు వారందరికీ గర్వకారణమన్నారు. ఈ వేడుక ద్వారా మన ఐక్యత ను, దేశభక్తిని విదేశాల్లో ను జరుపుకోవడం సంతోషం గా ఉందని వంశీ పేర్కొన్నారు.

# ఘనంగా అటల్ బిహారి వాజ్ పాయ్ వర్ధంతి వేడుకలు



**జమ్మికుంట, ఆగస్టు 16 (నినాదం) :** భారతీయ జనతా పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు అటల్ బిహారీ వాజపేయి వర్ధంతి సందర్భంగా జమ్మికుంట పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు ఆద్వర్యంలో వాజ్ పాయ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అటల్ బిహారీ వాజపేయి దేశ రాజకీయాల్లో అజాత శత్రువు గా పేరు తెచ్చుకున్న మహా నాయకుడిని, తాను కవి, వక్త గా తన వ్యాసాలతో ఉపన్యాసాలతో అధికార, విపక్షాల నేతలను కూడా మంత్రముగ్ధులను చేసేవారని, 1996లో మొదటిసారిగా ప్రధానమంత్రి మంత్రిగా కేవలం 13 రోజులు మాత్రమే ఉన్నారని, ఆ తర్వాత 1998లో సంకీర్ణ ప్రభుత్వంలో ఏర్పడిన సంక్షోభంలో ఒక ఓటుతో ప్రభుత్వం పడిపోయిన కూడా ఏ ఎంపీలను అధికార కాంక్ష తో కొనుగోలు చేయకుండా మళ్ళీ ఎన్నికలకు వెళ్ళారని అలాంటి నేతలు చాలా అరుదుగా ఉంటారని కొనియాడారు, ఈకార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు, జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్, పొనగంటి రవి, ఉడుగుల మహేందర్, మురికి మహేష్, కాసర్ల రాములు, సందా మహేందర్, సిరియాల విజయ్ పాల్గొన్నారు

# శ్రీ కృష్ణ జన్మాష్టమి సందర్భంగా సాంస్కృతిక పోటీలు

**విజేతలకు బహుమతులు,**

**ప్రశంసా పత్రాలు అందజేసిన**

**సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి**




**కరీంనగర్, ఆగస్టు 16(నినాదం) :** సకల కళ సాంస్కృతిక సంఘం. ప్రవీణ్ సల్వాజి మ్యూజికల్ గ్రూప్ సంయుక్త నిర్వహణలో శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు స్థానిక కళాభారతి ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించారు. కృష్ణుని వేషాధారణ గొల్లభామల వేషధారణ పై ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పోటీ ప్రదర్శనలు నిర్వహించారు. ఐదు సంవత్సరాల లోపు ఒక విభాగం ఆరు సంవత్సరాల నుండి 12 సంవత్సరాల వరకు రెండవ విభాగంగా పోటీలు నిర్వహించారు.ఈ కార్యమానికి ముఖ్య అతిథిగా సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి హాజరై పోటీలను తిలకించి అనంతరం విజేతలకు బహుమతులు ప్రశంసా పత్రాలు అందజేశారు. మంచి వేషధారణ తో కృష్ణుని పాటకు నృత్యం చేసిన వారికి నరేందర్ రెడ్డి అయిదు వేల పదహార్లు బహుమతి అందజేశారు.పోటీలకు న్యాయ నిర్ణయితగా బ్లూ మెన్ మాస్టర్ రామకృష్ణ, వ్యవహరించి 9 మంది విజేతలను ఎంపిక చేయడం జరిగింది. ఈ సందర్భంగా సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, చిన్నారులైన బాలబాలికలు కృష్ణుడు, గొల్లభామల వేషధారణలో ఎంతో ముచ్చటగా తయారై ప్రదర్శనలు ఇవ్వడం ఎంతో ఆనంద దాయకమన్నారు. సమాజంలో సంస్కృతి యొక్క విలువలు పెంచే బాధ్యతను తీసుకున్నది కళాకా రులె అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సంఘం రాధాకృష్ణ బృందం, అనంతారం గ్రామం చెందిన శ్రీ రాధాకృష్ణ భజన మండలి ప్రదర్శనలు శ్రోతలను ఎంతగానో అలరించాయి.ఇట్టి కార్యక్రమానికి రాష్ట్ర భజన మండలి అధ్యక్షులు రామ్ రెడ్డి , సకల కళల సాంస్కృతిక సంఘం అధ్యక్షులు ప్రవీణ్ సల్వాజి గారు, కళా రవళి సోషియో కల్చరల్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ విష్ణు దాసు గోపాలరావు , ఇండస్ట్రీ ఆఫ్ తెలంగాణ ఫోక్ ఫౌండర్ బుర్ర నటరాజు , డ్యాన్స్ మాస్టర్ బ్లూ మెన్ రామకృష్ణ , తిప్పబత్తిని రవి, పంజాల శ్రీధర్ గౌడ్ , సల్వాజి సంధ్య , పొన్నాల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సరస్వతీ శిశుమందిర్ స్కూల్‌లో
# ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు




**కరీంనగర్, ఆగస్టు 16(నినాదం) :** శ్రీ సరస్వతీ శిశుమందిర్ ఉన్నత పాఠశాల కరీంనగర్‌లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహించడమై నది. ఈ సందర్భంలో విద్యార్థులు శ్రీకృష్ణుడి వేషధా రణలో, గోపికల వేషధారణలో అలరించి అందరినీ ఆక ట్టుకున్నారు. ప్రిన్సిపాల్ సముద్రాల రాజమౌళి ప్రసం గిస్తూ శ్రీకృష్ణుడి పుట్టుపూర్వోత్తరాలు, ఆయన గొప్పత నం, అలాగే ఆయన చెప్పిన ఉపదేశాలు మన నిజ జీవితంలో ఎలా ఉపయోగపడతాయో విద్యార్థు లకు వివరించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చే సిన స్కూల్ కార్యదర్శి ఇంజనీర్ కోల అన్నారెడ్డి పాల్గొని విద్యార్థులలో ఉత్సాహాన్ని నింపారు. ఆ తర్వాత ఉట్టి కొట్టి సందడిగా కార్యక్రమం నిర్వహించారు.ఈ వేడు కలో డా. ఎలగందుల శ్రీనివాస్, పులాల శ్యామ్, తణుకు మహేష్, డాక్టర్ చక్రవర్తుల రమణాచారి, ఎల గందుల సత్యనారాయణ, మేచినేని దేవేందర్ రావు, గట్టు శ్రీనివాస్, రాపర్తి శ్రీనివాస్, డాక్టర్ నాళ్ల సత్య విద్యాసాగర్, గోలి పూర్ణచందర్, కొత్తూరి ముకుంద, గట్టురాం ప్రసాద్, నడిపెల్లి దీన్ దయాల్ రావు, అప్పిడి వకులాదేవి, ఆచార్యులు, బోధనేతర సిబ్బంది, విద్యా ర్థులు, తల్లిదండ్రులు పాల్గొని విజయవంతం చేశారు.

## జాతీయ జెండాను అవమానపరిచిన
# కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు



**జమ్మికుంట, ఆగస్టు 16 (నినాదం) :** కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ మండల అధ్యక్షుడిగా పనిచేస్తూ సాక్షాత్తు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గం ఇంచార్జ్ ప్రణవ్ జెండా ఆవిష్కరణ చేసి జాతీయ గీతాలాపన సమయంలో సెల్యూట్ చేస్తూ ఉండగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మాత్రం తనకేం తెలియనట్టు రెండు చేతులు కట్టుకొని ఉండడం ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది.సాక్షాత్తు జాతీయ జెండాకు సెల్యూట్ చేయనంత బిజీగా ఉన్నావా... అంటూ హుజురాబాద్ ప్రజలు విమర్శలు చేస్తున్నారు. స్వతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరణ సమయంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చుట్టుపక్కల ఉన్న నాయకులు, ప్రజాప్రతినిధులు సెల్యూట్ చేస్తుంటే ఆయన మాత్రం ఊరికనే ఉండడం పట్ల పలు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. జెండా ఆవిష్కరించిన అధ్యక్షుడే అవమానించడం పట్ల పలు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. జాతీయ జెండాను అవమానపరిచిన సదరు నాయకుని పై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# రైతులకు యూరియా కొరత లేదు

**అక్కన్నపేట మండలంలో సరిపడా యూరియా నిల్వలు ఉన్నాయి**

**యూరియా కొరత ఉందని అనడం అవాస్తవం**

**అక్కన్నపేట కాంగ్రెస్ మండల అధ్యక్షులు జంగపల్లి అయిలయ్య**



**హుస్నాబాద్, ఆగస్టు 16 (నినాదం) :** హుస్నాబాద్ నియోజకవర్గం లో యూరియా కొరత ఉందని అనడంలో అవాస్తవం ఉందని సరిపడా యూరియా నిల్వలు మండల కేంద్రాలలో ఉన్నాయని అక్కన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జంగంపల్లి ఐలయ్య అన్నారు శనివారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులతో ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ నిన్నటి రోజున బి అర్ ఎస్ పార్టీ స్వంత పత్రిక అయినా నమస్తే తెలంగాణ పత్రికలో వెలువరించిన మంత్రి ఇలాకాలో యూరియా కొరత పై స్పందిస్తూ మంత్రి నియోజకవర్గం లో యూరియా కొరత లేదని అసలు విషయం తెలుసుకొని నిజా నిజాలు తెలుసుకొని రాయాలని ఇంకా పార్టీ గురించి చెప్పాలంటే గజ్వేల్ నాయకులు ఒంటేరు ప్రతాప్ రెడ్డి యూరియా మొత్తం మంత్రి పొన్నం ఇలాకాకే తీసుకొని పోతున్నారు అంటే కరపత్రమైన నమస్తే తెలంగాణ పత్రిక అక్కన్నపేట లో యూరియా కొరత అని రాయడం విడ్డురమని , పత్రిక స్వేచ్ఛ ఉందని ఇష్టం వచ్చినట్లు రాయడం అనడం మంచిది కాదని అక్కన్నపేట మండలం లోని వివిధ ఫర్టిలైజర్ షాప్ లో కలిపి 32.4 టన్నుల యూరియా నిల్వ ఉందని నిజంగా జ్ఞానం ఉంటే అసలు యూరియా కేంద్ర పరిధి అంశమని కావాలనే కేంద్ర ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం కు పంపడం లేదని కాంగ్రెస్ ప్రభుత్వం యూరియా కోసం ఎంత శ్రమిస్తుందో ప్రజలు అందరూ గమనిస్తున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం లో అక్కన్నపేట మాజీ సర్పంచ్ ముత్యాల సంజీవ్ రెడ్డి, బద్దం రాజిరెడ్డి, మార్కెట్ డైరెక్టర్ కరోనాటోతు రవి, బంధారం రాజయ్య, లింగపల్లి సారయ్య, పులికాశి రమేష్, రమణ చారి, అనిల్, నాగరాజ్ యాటపోలు రాజయ్య, శ్రీనివాస్, బాలరాజు, గణేష్, శ్రీనివాస్, ప్రశాంత్, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మీయ నేతకు ఆప్యాయతతో రాఖి

**ఈటెలకు రాఖీ కట్టి**

**సంతోషం వ్యక్తం చేసిన మహిళ**



**జమ్మికుంట, ఆగస్టు 16 (నినాదం) :** మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు మాజీమంత్రి ఈటెల రాజేందర్ కు రాఖీ పండుగ సందర్భంగా రాఖీ కట్టి సంతోషం వ్యక్తం చేసిన జమ్మికుంట పట్టణానికి చెందిన 19 వ వార్డ్ నాయకుడు గట్టు రాకేష్ గౌడ్ తల్లి అరుణ. శనివారం ఈటెల రాజేందర్ కమలాపూర్ మండలం లో పలు కార్యక్రమాలలో పాల్గొన దానికి రాగా ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా తనకు దేవుడిచ్చిన అన్నయ్య ఈటల రాజేందర్ కు రాఖీ కట్టాలని దృఢ సంకల్పంతో జమ్మికుంట నుండి కమలాపూర్ వెళ్లి ఈటెల కు రాఖీ కట్టి వారిని ఆశీర్వదించారు. ఈటెల రాజేందర్ కూడా ఆత్మీయ పలకరింపుతో ఆమెను ఆశీర్వదించి మీకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. నియోజకవర్గానికి దూరంగా ఉన్నప్పటికీ మీ మనసులకు దగ్గరగా ఉన్నానని నా గుండెల్లో హుజురాబాద్ నియోజకవర్గం లోని ప్రతి కార్యకర్త ప్రతి మహిళ యువతీ యువకులు అందరు కూడా నా ఆత్మీయులే అని వారికి ఏ కష్టం వచ్చినా అండగా ఉంటానని ఈటెల అన్నారు. రాబోయే రోజుల్లో మీ అందరికీ అందుబాటులో ఉంటానని మీ ఆశీర్వాదమే నాకు కొండంత అండ అని ఈటెల పేర్కొన్నారు.

## మొక్కల పెంపకంతోనే
# పర్యావరణానికి పరిరక్షణ







**హుస్నాబాద్ ఆగస్టు 16 (నినాదం) :** హుస్నాబాద్ నియోజకవర్గంలోని కోహెడ మండలం సముద్రాల గ్రామంలోబాలవికాస అనుబంధ సంఘం జనవికాస ఆధ్వర్యంలో మొక్కలను పంపిణీ చేయడం జరిగిందని సంఘ సభ్యులు తెలి పారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొక్కల పెంపకం తోనే పర్యావరణానికి పరిరక్షణ ఏర్పడుతుందని కాబట్టి ప్రతి ఒక్కరూ మొక్కల పెంపకాన్ని ప్రోత్సహించాలని కోరారు. మామిడి, నిమ్మ, కొబ్బరి, వాటర్ ఆపిల్ తదితర రకాల మొక్కలను పంపిణీ చేయడం జరిగింది పర్యావరణ పరిరక్షణ కు మొక్కల పెంపకం మే ఏకైక మార్గమ్మన్నారు ఈ కార్యక్రమంలో బాలవికస ప్రతినిధులు పి. జ్యోతి, ఎ. నిర్మల ముఖ్య అతిథిగా అరె కిశోర్ మరియు వేల్పుల బాలమణి ఆరే లలిత తదితర సభ్యులు పాల్గొన్నారు.

# కుటుంబ కలహాలతో యువకుడి ఆత్మహత్య



**వెల్గటూర్,ఆగస్ట్16(నినాదం):** కుటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మహత్య సంఘటన ఉమ్మడి వెల్గటూర్ మండలంలోని ఎండపల్లి లో చోటుచేసుకుంది.ఎస్సై ఉమా సాగర్ తెలిపిన వివరాల ప్రకారం.. జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం దమ్మన్న పేట గ్రామానికి చెందిన అంగడి రాజు(26) అనే వ్యక్తి తన భార్యతో తరచుగా జరిగిన గొడవల కారణంగా మనస్థాపానికి గురై గురువారం రోజున ఎండపల్లి గ్రామ శివారులో పురుగుల మందు తాగి ఆత్మహత్యయత్నానికి ప్రయత్నించాడు.ఈ క్రమంలో మెరుగైన చికిత్స కోసం కరీంనగర్ ఆసుపత్రికి తరలించగా.. చికిత్స పొందుతూ శనివారం రోజున మరణించాడు.మృతుడి తండ్రి అంగడి చంద్రయ్య పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఉమా సాగర్ తెలిపారు.

# మాచనపల్లిలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

**ఉత్సాహంతో పుట్టి కొట్టే కార్యక్రమంలో పాల్గొన్న యువకులు**

**విజేతకు నగదు బహుమతి అందజేసిన సురక్ష ఆసుపత్రి**



**జమ్మికుంట, ఆగస్టు 16 (నినాదం) :** జమ్మికుంట మండలం లోని మాచనపల్లి గ్రామం లో గల యాదవ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో కృష్ణాష్టమి వేడుకలు కనవేన నాగరాజు ఆధ్వర్యం లో శనివారం ఘనంగా నిర్వహించారు. అష్టమి రోజున జన్మిం చిన కృష్ణుని యొక్క పుట్టినరోజు సందర్భంగా ప్రతి సంవత్సరం గ్రామంలోని యాదవ కులస్తులందరూ కృష్ణాష్టమి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తారు . దీనిలో భాగంగా ప్రతి సంవత్సరం ఉట్టికొట్టే కార్యక్రమాన్ని నిర్వహించి ఆ కార్యక్రమంలో గెలుపొందిన విజేతలకు సురక్ష మల్టీ స్పెషాలిటీ ఆసు పత్రి అధినేత డాక్టర్ కనవేన తిరుపతి పదివేల 116 రూపాయలు అందజేస్తారు. దీనిలో భాగంగానే శనివారం సాయంత్రం కృష్ణాష్టమి వేడుకలతో పాటు ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. వేడుకలను తిలకించేందుకు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావడంతో పండుగ వాతావ ణాన్ని తలపించింది. ఎంతోమంది యువకులు ఉత్సాహంగా ఉట్టి కొట్టే కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రతి సంవత్సరం గ్రామంలో కృష్ణాష్టమి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తూ మాచనపల్లి యాదవ కులస్తులు తమ ప్రత్యేకతను చాటుకుంటున్నారు. మండలంలో ఎక్కడలేని విధంగా మాచనపల్లి గ్రామంలో ఐకమత్యంతో కృష్ణాష్టమి వేడుకలను ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకుంటూ గ్రామస్తులు వివిధ గ్రామాలకు ఆదర్శంగా నిలుస్తూ అందరి ప్రశంసలు ఈ వేడుకలలో గ్రామ పెద్దలు కనవేన రాజమల్లు,బండారి తిరుపతి, బోలావెన ఎర్రయ, వేల్పుల ప్రశాంత్, ఇరవెన రమేష్,దొంతరవెన రమేష్, ముస్కె సదయ్య,బండారి బాలు, వేల్పుల శ్రీకాంత్, వేల్పుల మల్లేష్,ముస్కె క్రాంతి, బోలావెన అశోక్, ఎలావెన ప్రవీణ్,.కనవేణ సాయి, వేల్పుల గణేష్.,మురిక ఉమేష్.,జక్కుల ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.



## నియోజకవర్గ ప్రజలకు
# శ్రీ కృష్ణాష్టమి శుభాకాంక్షలు : ప్రణవ్

**మా ఇంట్లో కూడా కృష్ణాష్టమి వేడుకలు**

**ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలి**



**జమ్మికుంట, ఆగస్టు 16 (నినాదం) :** హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ కృష్ణుడిని కోరుకున్నారు హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్..శ్రీ కృష్ణాష్టమి సందర్భంగా జమ్మికుంట, హుజురాబాద్ పట్టణాల్లో నిర్వహించిన శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ కృష్ణాష్టమి వేడుకల్లో పాల్గొనడం సంతోషంగా ఉందని ఉదయం మా ఇంట్లో కూడా కృష్ణాష్టమి వేడుకల్లో పాల్గొనడం జరిగిందని,ఈ సందర్భంగా కృష్ణాష్టమి వేడుకల్లో భాగంగా ఉట్టికొట్టే కార్యక్రమాన్ని నిర్వహించిన నిర్వాహకులను అభినందించారు.చిన్నారులు శ్రీ కృష్ణుని వేషధారణలో ఉండగా వారిని దగ్గరికి తీసుకుని ముచ్చటించారు,మరోవైపు ఉట్టికొట్టే కార్యక్రమాన్ని స్వయంగా వీక్షించారు ప్రణవ్.ఈ కార్యక్రమంలో జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ అయాజ్,టౌన్ సిఐ రామకృష్ణ గౌడ్,నిర్వాహకులు రాజు యాదవ్,పట్టణ,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుంకరి రమేష్ పరశురామారావు, గ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బంగారం చోరీ కేసులో మరో ఇద్దరి అరెస్ట్





**నిందితుల నుంచి 554 గ్రాముల బంగారం,92,500 స్వాధీనం**

**60 లక్షలు విలువ గల నగలు పట్టివేత**

**సిఎంఆర్ నిధుల నిందితుల అరెస్ట్**

**6 వాడని చెక్కులు 9,30,000 , రూపాయలు స్వాధీనం**

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు 16 ( నినాదం) :** రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన బంగారం చోరీ కేసులో జిల్లా పోలీసులు మరో ఇద్దరు నిందితులను అరెస్టు చేశారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా ఎస్పీ నరసింహ వివరాలను వెల్లడించారు. జూలై 27 వ తేదీన ఖమ్మం పట్టణానికి చెందిన యశోద అనే మహిళను అరెస్టు చేసిన విషయం తెలిసిందే. నిందితురాలని విచారించగా ఒప్పందం ప్రకారం ఏడుగురు నిందితులను సంప్రదించి సాయి సంతోషి జువెలరీ షాపులో దొంగతనం చేసేటట్లుగా ఒప్పందం కుదుర్చుకున్నామని నిందితురాలు అంగీకరించినట్లు తెలిపారు. అందులో భాగంగా ఏ వన్ నిందితుడు ప్రకాష్ అనిల్ కుమార్ ను అరెస్టు చేసిన విషయం తెలిసిందే. నిందితుడు ఇచ్చిన సమాచారం బీహార్ ,జార?ండ్, పశ్చిమబెంగాల్, రాష్ట్రాలకు చెందిన వారు చోరి కేసులో నిందితులుగా ఉండడంతో డి.ఎస్.పి ప్రసన్నకుమార్ ఆధ్వర్యంలో పోలీసు బృందాలు గాలింపు చేపట్టగా పశ్చిమ బెంగాల్ రాష్ట్రానికి చెందిన మాలిక్ మొల్ల, నేపాల్ కు చెందిన కడక్ సింగ్, అహుల్ వాలియా, నిందితుల నుండి 60 లక్షల విలువగల 554 గ్రాముల బంగారం 92,000 స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. ఇతర నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టామని త్వరలోనే నిందితులను అరెస్టు చేస్తామని పేర్కొన్నారు. కేసులో పనిచేసిన పట్టణ ఇన్స్పెక్టర్ వెంకటయ్య, శివకుమార్ ,హరికృష్ణ, గోపికృష్ణ, ఇతర సిబ్బందికి రివార్డులను అందజేసి అభినందించారు. అదేవిధంగా కోదాడ మాజీ శాసనసభ్యుడు బొల్లం మల్లయ్య యాదవ్ క్యాంపు కార్యాలయంలో సోషల్ మీడియా కోఆర్డినేటర్ గా పనిచేస్తున్న చెడపంగు నరేష్, ప్రైవేట్ వ్యక్తిగత సహాయకులుగా పనిచేసిన వీరబాబు, ఉప్పల మధు, గుంటుక సందీప్, రంగిశెట్టి వెంకటరావు నిందితులు అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఎన్నికల కోడ్ వస్తున్నదని చూసి క్యాంప్ ఆఫీస్ నందు పనిచేస్తున్న నరేష్ ,వీరబాబు మధు మరియు అతని స్నేహితుడు సూరగాని రాంబాబు తో కలిసి 44 సీఎంఆర్ చెక్కులను ఇతరుల ఖాతాలో తొమ్మిది లక్షల 30 వేల రూపాయల నగదును, జమ చేయించుకున్నట్లు తెలిపారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయగా అసలు విషయం బయటకు వచ్చిందని అన్నారు. సులభమని కి అలవాటు పడిన నిందితులు ఈ మోసాలకు పాల్పడినట్లు తెలిపారు . అదేవిధంగా ఆరు వాడని చెక్కులను 5 సెల్ ఫోన్ లను స్వాధీనం చేసుకున్నామని వివరించారు . నిందితులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు కేసులో అద్భుతంగా పనిచేసిన కోదాడ సిఐ కె శివశంకర్, ఎస్ఐ హనుమ నాయక్ ,కానిస్టేబుల్స్ ఎల్లారెడ్డి, సతీష్ నాయుడు, రాంబాబు రివార్డులను అందజేసి అభినందించారు.

## నదీ పరివాహక ప్రాంత ప్రజలు జాగ్రత్తగా ఉండాలి

**మహాదేవపూర్ ఆగస్టు 16, ( నినాదం):** ఎగువన కురుస్తున్న భారీ వర్షాలకు ప్రాజెక్టుల్లోని నది జలాలను దిగువకు వదులుతున్నారని దీంతో నది ప్రవాహం పెరుగుతుందని జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని మహాదేవపూర్, పలిమెల మండలాల నదీ పరివాహక ప్రజలు జాగ్రత్తగా ఉండాలని ఎస్సైలు పవన్ కుమార్, రమేష్ లు వేర్వేరు ప్రకటనల్లో తెలిపారు. కడెం, ఎల్లంపల్లి ప్రాజెక్టులో గేట్లు ఎత్తి నీటిని దిగువ కు వదులుతుండటంతో అలాగే మండలంలోని సరస్వతి, లక్ష్మి బ్యారేజీల గేట్లు ఎత్తి ఉన్నందున గోదావరి నదిపై ఉన్న ప్రాజెక్టులోని గేట్లని ఎత్తి ఉన్నందున నది ప్రవాహం ఉధృతంగా ప్రవహించే అవకాశం ఉందని నదిలో చేపల వేటకు, పంటచేలకు వెళ్లకూడదని వారు తెలిపారు.

# అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలే

**ఆస్తి..ప్రాణ నష్టం జరుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలే**

**అత్యవసర సేవలకు కంట్రోల్ రూం ఏర్పాటు**

**కలెక్టర్ రాహుల్ శర్మ**



**భూపాలపల్లి ఆగస్టు 16 (నినాదం):** బారీ వర్షాలు, వరదల నేపథ్యంలో జిల్లా అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు. శనివారం మొరంచపల్లి వాగు ఉధృతిని ఇరిగేషన్ అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మొరంచపల్లి వాగు ఉధృతి దృష్ట్యా ప్రజలు, అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అత్యవసర పరిస్థితులు తలెత్తినపుడు తక్షణమే స్పందించి రక్షణ చర్యలు చేపట్టాలని సంబంధిత శాఖలకు ఆదేశించారు. ఎగువ భాగం నుండి ఎంత వరద వచ్చే అవకాశం ఉందన్న వివరాలు ఈ ఈ ప్రసాదును అడిగి తెలుసుకున్నారు. జాగ్రత్తగా ఉండాలని వరద పరిస్థితిని ముందుగా అంచనా వేసి ప్రజలను ముందస్తు అప్రమత్తం చేయాలని సూచించారు. వాతావరణ శాఖ సూచన మేరకు జిల్లాకు ఆదివారం వరకు రెడ్ అలెర్ట్ జారీ చేసిన నేపథ్యంలో యంత్రాంగం, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సిబ్బంది కార్యస్థానాల్లో అందుబాటులో ఉండి రక్షణ చర్యలు పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. బారీ వర్షాలు దృష్ట్యా ప్రజల, పశువుల ప్రాణరక్షణలో తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ముంపు ప్రాంతాలను గుర్తించి ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అత్యవసర సేవలకు ప్రజలు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో 24 గంటలు పనిచేసే విధంగా ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ నంబర్ కు కాల్ చేయాలని సూచించారు. 90306 32608 ద్వారా వచ్చిన ఫిర్యాదులకు స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పశువులను మేతకు బయటికి పంపకుండా ఇంటి పట్టునే ఎత్తైన ప్రదేశంలో ఉంచాలని తెలిపారు. రహదారులపై నీళ్లు చేరిన ప్రాంతాల్లో ప్రజలు ప్రయాణాలు చేయకుండా పటిష్ట నియంత్రణ చేయాలని తెలిపారు. కొంతమంది.అత్యుత్సాహంతో ఎవరైనా దాటే ప్రయత్నం చేసే అవకాశం ఉన్నందున రెవెన్యూ, పోలీస్, పంచాయతీ రాజ్ సిబ్బంది పటిష్ట పర్యవేక్షణలో బారికేడ్లు ఏర్పాటు చేసి రవాణా నియంత్రణకు చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఈఈ ప్రసాద్, డిఈ వరుణ్, ఏఈ షర్ఫుద్దీన్ తదితరులు పాల్గొన్నారు

# సీఎం సహాయనిధి... పేదలకి పెన్నిధి



**హుజూర్ నగర్/గరిడేపల్లి, ఆగస్టు 16 (నినాదం ):** సీఎం సహాయనిది పేదలకి పెన్నిధి అని మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మూలగుండ్ల సీతారాంరెడ్డి అన్నారు. శనివారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం కల్మల్ చెరువు గ్రామానికి చెందిన ఏడుగురు అనారోగ్య కారణల వాళ్ళ హాస్పిటల్ లో జాయిన్ అవ్వగా ఆర్థిక సహాయం కింద 2,84,500 రూపాయలను గ్రామ శాఖ అధ్యక్షుడు యోహాన్ ఆధ్వర్యంలో మండల వర్కింగ్ ప్రెసి డెంట్ సీతారాంరెడ్డి,మాజీ జెడ్పీటిసి బచ్చలకూరి మట్టయ్య అందించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా అనేకమంది నిరుపేద కుటుంబాలను ఆదుకోవడం జరిగిందన్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహాయ సహకారాలతో గ్రామం అభివృద్ధి పథంలో నడుస్తుదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి కార్యకర్తను కడుపులో పెట్టుకొని కాపాడుకుంటుందన్నారు. భవిష్యత్‌లో కూడా మండలంలో ఆరోగ్య సమస్యలతో సతమ తమవుతున్న నిరుపేదలకు అండగా ఉంటామన్నారు. అంతేకాకుండా వారికి కార్పొరేటు వైద్యం అందించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆరె.కృష్ణా రెడ్డి,మాజీ ఎంపీటీసీ గుండ్ల సత్యనారాయణ రెడ్డి,పిఎసిఎస్ మాజీ డైరెక్టర్ మూలగుండ్ల సుధాకర్ రెడ్డి, నియోజకవర్గ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ బచ్చలకూరి కృష్ణ ప్రసాద్,ఆదిమల్ల గోపి తదితరులు పాల్గొన్నారు.

## పాఖాల సరస్సు వద్ద పూజలు చేసిన మాజీ ఎమ్మెల్యే పెద్ది



**నర్సంపేట, ఆగస్టు 16(నినాదం):** పాకాల సరస్సు మత్తడి వద్ద నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి శనివారం పూజలు నిర్వహించడం జరిగింది.గత వారం రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు ఖానాపూర్ మండలంలోని పాకాల సరస్సు మత్తడి పోస్తున్న శుభ తరుణంలో కట్టమైసమ్మ తల్లి, మత్తడి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం నియోజకవర్గ రైతులకు శుభాకాంక్షలను పెద్ది తెలియ జేశారు.ఈ కార్యక్రమంలో ఒడిసిఎంఎస్ చైర్మన్, ఆర్ఎస్ఎస్ రాష్ట్ర మాజీ డైరెక్టర్, జడ్పీ వైస్ చైర్మన్, పట్టణ పార్టీ అధ్యక్షులు, మున్సిపల్ వైస్ చైర్మన్, మాజీఎంపిపి, మండల పార్టీ అధ్యక్షులు, మాజీ మార్కెట్ చైర్మన్, బీఆర్ఎస్వీయు జిల్లా అధ్యక్షులు, మాజీ ఎంపిటిసిలు, సర్పంచ్లు , మాజీ కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు..

## మండల ప్రజల అడుగు బీజేపీ వైపు



**నర్సంపేట, ఆగస్టు 16(నినాదం):** నర్సంపేట నియోజకవర్గంలోని చెన్నారావుపేట మండలం ప్రజలు బీజేపీ వైపు అడుగు లేస్తున్నారని జిల్లా ప్రధాన కార్యదర్శి డా. రాణా ప్రతాపరెడ్డి అన్నారు. మండలం లోనిపత్తి నాయక్ తండా గ్రామా 210వ బూత్ అధ్యక్షులు బానోత్ వెంకన్న ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన బానోత్ రవీందర్, బానోత్ గద్దర్(కిషన్), బానోత్ తిరుపతి,బానోత్ శ్రీనివాస్ గార్లు ,బీఆర్ఎస్ పార్టీకి చెందిన బానోత్ వినోద్,ధారావత్ గణేష్,బానోత్ వినోద్ లు బీజేపీ లో డా.రాణా ప్రతాప్ రెడ్డి సమక్షంలో బిజెపి పార్టీలో శనివారం చేరారు.ఈ సందర్భంగా రాణా మాట్లాడుతూ మన దేశ ప్రధాని నరేంద్ర మోదీ చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై మన రాష్ట్రం కూడా అభివృద్ధి పథంలో నడవాలంటే బీజేపీతోనే సాధ్యమని పార్టీలో చేరుతున్నారన్నారు. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో నర్సంపేట నియోజకవర్గంలో ఎక్కువ స్థానాల్లో యువకులకే అవకాశం కల్పించి వారిని ప్రజా ప్రతినిధులను చేస్తానని రాణా అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ దుంకదువ్వ రంజిత్ , వనపర్తి మల్లయ్య,ప్రధాన కార్యదర్శులు మురహరి విజయ్ , కీసరి సాంబరాజు ,జిల్లా బీజేవైఎం కార్యదర్శి ఎర్ర రాజు ,ఉపాధ్యక్షులు కందాల చంద్ర మౌళి , భుక్య లచ్చ నాయక్, సదర్ లాల్,కాటి హరీష్,పడిదం హరి కృష్ణ, బానోతు నరేష్, మురహరి రంజిత్ గారు సీనియర్ నాయకులు మండల ముఖ్య నాయకులు,సీనియర్ నాయకులు, మండల కమిటీ సభ్యులు,వివిధ మోర్చాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సతీష్ యాదవ్‌కు డాక్టరేట్ ప్రధానం



**వనపర్తి ప్రతినిధి, ఆగస్టు 16 (నినాదం) :** అఖిలపక్ష ఐక్య వేదిక వనపర్తి జిల్లా అధ్యక్షుడు సతీష్ యాదవ్ కు శనివారం పాండిచ్చేరి లో గ్లోబల్ అక్రిడేషన్ కౌన్సిల్, పాండి యూనివర్సిటీ ఆధ్వర్యంలో యునైటెడ్ నేషన్.. నేషనల్ పిస్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో డాక్టరేట్ ను ప్రధానం చేశారు.25 సంవత్సరాలుగా సమాజ సేవకు, ప్రజా సమస్యలపై 18 ఏళ్లపాటు రాజీలేని పోరాటానికి గుర్తింపుగా ఈ గౌరవం ఆయన కు దక్కింది.గత 18 ఏళ్లుగా ప్రజా సమస్యలపై నిరంతరంగా పోరాడుతూ, సామాజిక సేవలో విశేషంగా పేరు తెచ్చుకున్న వనపర్తి మాజీ కౌన్సిలర్, అఖిలపక్ష ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు సతీష్ యాదవ్ కు డాక్టరేట్ ప్రధానం చేశారు. దేశవ్యాప్తంగా వివిధ రంగాల్లో విశిష్ట సేవలందించిన పలువురు ప్రముఖులకు డాక్టరేట్లను ప్రధానం చేయగా, తెలంగాణ రాష్ట్రం నుంచి సామాజిక సేవ, ప్రజల శ్రేయస్సు విభాగంలో సతీష్ యాదవ్‌ను ఎంపిక చేశారు. డాక్టరేట్ అందుకున్న సందర్భంగా సతీష్ యాదవ్ మాట్లాడుతూ ప్రజా సమస్యలపై నేను చేస్తున్న సేవా కార్యక్రమాలను గమనించి, నా సేవలకు గుర్తింపుగా డాక్టరేట్ ఇవ్వటం గర్వంగా ఉందని, కృష్ణాష్టమి రోజు అందుకోవడం నా అదృష్టమని, అలాగే ఇది నాకు మరింత బాధ్యతను పెంచిందని సతీష్ యాదవ్ అన్నారు. జిల్లా ప్రజలకు మరింత సేవ చేయడానికి ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.

## భారీ వర్షాల దృష్ట్యా

# అధికారులు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి




**నర్సంపేట, ఆగస్టు16 (నినాదం ) :** వచ్చే రెండు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అధికారులు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పేర్కొన్నారు. శనివారం కలెక్టర్ డాక్టర్ సత్య శారద సంబంధిత శాఖల అధికారులతో కలసి నర్సంపేట డివిజన్లోని ఖానాపూర్ మండలంలోని అశోక్ నగర్ పాకాల చెరువు నుండి వచ్చే వరద నీటి లో లెవల్ కాజ్‌వేను, నల్లబెల్లి మండలంలోని లేంకాలపెల్లి గ్రామం వద్ద కాజ్వే, నర్సంపేట నుండి చెన్నారావుపేట వెళ్లే రహదారిలో ముగ్దుంపుర వద్ద, నర్సంపేట లోని మాదన్నపేట వద్ద కాజ్ వేలను పరిశీలించారు. కాజ్ వే ల వద్ద ఏర్పాటుచేసిన బారికేడ్లను పరిశీలించి సమర్థ నిర్వహణకు అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వాతావరణ శాఖ జిల్లాకు ఆరెంజ్ అలర్ట్ ప్రకటించి రెడ్ అలర్ట్ గా మారే సూచనలు ఉన్నాయని తెలిపిన నేపథ్యంలో అధికారులు ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. భారీ వర్షాలపై అధికారులు అప్రమత్తంగా ఉండాలని, చెరువులలో నీటిమట్టం ఎప్పటికప్పుడు గమనిస్తూ అవసరమైన మేరకు చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాల్లో భారీ వర్షాలపై టామ్ టామ్ చేసి ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. చెరువులలో, లో లెవెల్ కాజ్వేలపై వరద మీరు ప్రవహిస్తున్నందున ప్రజలకు వెళ్లడానికి అనుమతించవద్దని, చెరువులలో ప్రజలను, చేపలు పట్టే వారిని రైతులను, పశు కాపరులను సందర్శకులను అనుమతించవద్దని అన్నారు. ఇప్పటికే అన్ని శాఖల అధికారులు సిబ్బంది అత్యంత అప్రమత్తంగా ఉన్నారని, విపత్కర పరిస్థితి ఎదురైతే ఎస్ డి ఆర్ ఎఫ్, ఎన్ డి ఆర్ఎఫ్ బృందాలు జిల్లాలో సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు, కాలువల్ని దాటే ప్రయత్నం చేయకుండా హెచ్చరిక బోర్డులు, పోలీసుల నిఘా ఉంచుతూ ప్రజలకు తగు సూచనలు చేయాలన్నారు. జిల్లా రెవెన్యూ అధికారి విజయలక్ష్మి, జిల్లా పరిషత్ సీఈఓ రామిరెడ్డి,ఆర్డీఓ ఉమారాణి డీఎంహెచ్ఓ డాక్టర్ సాంబశివరావు , జిల్లా పంచాయతీ అధికారి కల్పన, తాహసిల్దారులు, ఎంపీడీవోలు, పోలీసు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న మంత్రి వివేక్ వెంకటస్వామి



**మహాదేవపూర్ ఆగస్టు 16, ( నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం బోమ్మాపూర్ గ్రామానికి చెందిన వేమునూరి పద్మ రవీందర్ రెడ్డి కూతురు అశ్విని వివాహ వేడుకల్లో శుక్రవారం మైనింగ్,కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి పాల్గొని నూతన వధువును ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన పెద్దలు సీనియర్ నాయకులు ఇచ్చిన మార్గదర్శకత్వం ఎల్లప్పుడూ కాంగ్రెస్ పార్టీకి బలమై ఉంటుందని, కుటుంబ సభ్యుల సంతోషంలో భాగస్వామ్యం కావడం ఆనందంగా ఉందని అన్నారు. స్థానిక నాయకులు ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకొని ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందేలా కృషి చేస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులతో పాటు కార్యకర్తలు పలువురు పాల్గొన్నారు.

## ఉధృతంగా ప్రవహిస్తున్న గోదావరి



**మహాదేవపూర్ ఆగస్టు 16, ( నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలో గోదావరి నది ఉధృతంగా ప్రవహిస్తుంది. ఎగువన కురుస్తున్న భారీ వర్షాలకు మేడిగడ్డ ( లక్ష్మి ) బ్యారేజ్ వద్ద శనివారం 3,73,500 క్యూసెక్కుల వరద నీరు వస్తుండటంతో బ్యారేజీ లోని 85 గేట్లు ఎత్తి అదే స్థాయిలో నీటిని దిగువకు వదులుతున్నారు. నది ప్రవాహం మరింత పెరిగే అవకాశం ఉందని గోదావరి తీర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఇరిగేషన్ శాఖ అధికారులు తెలిపారు.

## వరదలు పెరగడంతో అధికారులు అప్రమత్తంగా ఉండాలి



మహబూబాబాద్ ఆగస్ట్ 16 (నినాదం): శనివారం జిల్లా (ఇన్చార్జి) కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో గూడూరు మండల కేంద్రంలోని పాకాల వాగు వరద పరిస్థితిని పరిశీలించారు, భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో వాగు వరద పెరగడంతో ప్రజల సౌకర్యార్థం ఎలాంటి ఇబ్బందులు కలగకుండా గూడూరు - నెక్కొండ రహదారి మధ్యలో రాకపోకలను నిలిపివేయడం జరిగింది. పోలీస్ సిబ్బంది భారీకేడ్లు వేసి అటువైపుగా ఎవరిని వెళ్లకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు, అధికారులు కార్యస్థానంలోనే ఉంటూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు తీసుకుని సిద్ధంగా ఉండాలని సూచించారు. జిల్లాలో ఎన్డీఆర్ఎఫ్, ఎస్డిఆర్ఎఫ్ బృందాలు సిద్ధంగా ఉన్నాయని ఎలాంటి విపత్తులను ఐనా ఎదుర్కోవడానికి వారి సేవలు వినియోగించుకోవాలన్నారు.వరద ప్రభావం ఉన్న ప్రాంతాలను గుర్తించి కావలసిన జాగ్రత్తలు స్థానిక యంత్రాంగం తీసుకోవాలని లైఫ్ జాకెట్లు ఇతర సదుపాయాలన్నీ సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు, కంట్రోల్ రూమ్ ద్వారా వచ్చిన ఫిర్యాదులకు వెంటనే స్పందించి సంబంధిత సిబ్బందికి సమాచారం అందజేసి పరిష్కారం చేయాలన్నారు, వాతావరణ శాఖ సూచనల ప్రకారం జిల్లాలో రెడ్ అలర్ట్ ఉన్నందున సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు.ఆయన వెంట స్థానిక తహసిల్దార్ ఎన్.నాగభవాని, ఎంపీడీవో సత్యనారాయణ, ఇరిగేషన్ డి ఈ, రెవెన్యూ, పోలీస్ సంబంధిత సిబ్బంది ఉన్నారు.

## ప్రభుత్వ ఆస్పత్రిని సందర్శించిన డీఎస్పీ



**భూపాలపల్లి ఆగస్టు 16 (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని డీఎస్పీ సంపత్ రావు సందర్శించారు. శనివారం ప్రభుత్వ ఆసుపత్రి, వంద పడకల ఆసుపత్రిని ఆయన సందర్శించారు. ప్రభుత్వ ఆసుపత్రి పోలీస్ ఔట్ పోస్ట్, సెక్యూరిటీ సిబ్బందిని పరిశీలించి, ఎల్లవేళలా ఆసుపత్రిలో ప్రధాన ద్వారం వద్ద ఉండే ఐసియూలో అప్రమత్తంగా ఉండాలని సెక్యూరిటీ సిబ్బందికి సూచించారు. అదేవిధంగా ఇటీవల కురిసిన భారీ వర్షాల వలన పిల్లల వార్డు, ఇతర వార్డులోకి వర్షపు నీరు వచ్చిన విషయమై సంబంధిత ఏఈ రవి కిరణ్ తో మాట్లాడారు. మూడవ అంతస్తు నిర్మాణంలో ఉన్నందున ఎటువంటి ప్రమాదం జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తూ అదే విధంగా వర్షపు నీరు మెట్ల గుండా హాస్పిటల్ లోకి రాకుండా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణ సిఐ నరేష్ కుమార్, ఎస్సై సాంబమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## వర్షాల వల్ల దెబ్బతిన్న రైతాంగాన్ని ఆదుకోవాలి

### -ధనుంజయ నాయుడు విజ్ఞప్తి




**హుజూర్ నగర్ ఆగస్టు 16 (నినాదం):** ఇటీవల కురిసిన వర్షాల వల్ల దెబ్బతిన్న పంటలను స్థానిక అధికారులు సందర్శించి నష్టాన్ని అంచనా వేసి పరిహారం అందించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శనివారం నాడు ఆయన నేరేడుచర్ల మండలంలోని గంట వారి గూడెం గ్రామంలో దెబ్బతిన్న వరి పొలాలను సందర్శించిన అనంతరం మాట్లాడుతూ..... గ్రామానికి చెందిన రావుల సత్యం అనే రైతుకు సంబంధించిన నాటు వేసిన పొలం పూర్తిగా ధ్వంసం అయిపోయిందని, కల్వర్టు తెగిపోయి సుమారు నాలుగు నుంచి ఐదు లారీల కంకర పొలం నిండా కమ్మి వేసిందని అలాగే ఇసుక మేట వేసిందని, కల్వర్టుకు కింది బాగానవున్న అనేక పొలాలు ధ్వంసం కావడం విచారకరామని అందువల్ల వ్యవసాయ అధికారులు నష్ట అంచనావేసి తగిన పరిహారం అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ప్రతీ సంవత్సరం ఆ కల్వర్టు వల్ల రైతాగానికి నష్టం వాటిల్లుతుంది తక్షణమే వంతెనకు ఖానాలు నిర్మించాలని ప్రస్తుతం ఉన్నగూనల వల్ల నష్టం జరిగిందని, పొలంలో పేరుకుపోయిన కంకర మరియు ఇసుక తీసివేస్తానికి వేలాది రూపాయలు ఖర్చవుతుందని ఈ సంవత్సరం పంట పూర్తిగా పోయినట్లేనని అందుకు పెట్టుబడి తో పాటు పంట నష్టాల్ని అంచనా వేయాలని, నేరేడుచర్లకు కల్వాల దీన్న గ్రామానికి రోడ్డు తెగిపోవడం వల్ల రాకపోకలు మూసుకుపోయాయి అని తక్షణమే రోడ్డు నిర్మాణం చేపట్టి రాకపోకలు యధావిధిగా జరిగేటట్లు చూడాలని రైతులు వ్యవసాయం చేసుకొనేందుకు ట్రాక్టర్ కూడా వెళ్ళే పరిస్థితి లేదని సుమారు పది కిలోమీటర్ల చుట్టూ తిరిగి రావాల్సి వస్తుందని వెంటనే రోడ్డు మరమ్మత్తులు చేసి రాకపోకలను పునరుద్ధరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.పొలాలను పరిశీలించిన వారిలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రావుల సత్యం ఉన్నారు.

# రాష్ట్రంలో విద్యావ్యవస్థ గాడి తప్పింది


**కార్పొరేట్ విద్యాసంస్థలకు ప్రభుత్వం పరోక్షంగా మద్దతు**

**మీడియా సమావేశంలో పిడిఎస్యు నేతల మండిపాటు**



**వనపర్తి ప్రతినిధి, ఆగస్టు16 (నినాదం)** రాష్ట్రంలో విద్యా వ్యవస్థ గాడి తప్పిందని, ప్రభుత్వ విద్యా రంగంపై పాలకులు కనీస దృష్టి సారించడం లేదని (ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం) పిడిఎస్యు రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం.వెంకటరెడ్డి, ఏ.సాంబ లు మండిపడ్డారు. శనివారం వనపర్తి జిల్లా కేంద్రంలోని పిడిఎస్యు కార్యాలయంలో రాష్ట్ర కార్యవర్గ సమావేశాన్ని రాష్ట్ర అధ్యక్షుడు ఎం.వెంకటరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వనపర్తి జిల్లా కేంద్రంలో అక్టోబర్ 28, 29, 30 తేదీలలో జరిగే పిడిఎస్యు 4వ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ, నక్సల్బరీ, శ్రీకాకుళ,గోదావరిలోయ రైతాంగా పోరాటాల ప్రేరణతో, సామ్రాజ్యవాద వ్యతిరేక చిహ్నం చేగువేరా స్ఫూర్తితో ఉస్మానియా యూనివర్సిటీ కేంద్రంగా ప్రగతిశీల విద్యార్థి ఉద్యమం పురుడు పోసుకుందన్నారు. శాస్త్రీయ విద్యా సాధనే లక్ష్యంతో, సమసమాజ స్థాపనకై పోరాడుతూ అమరులైన ఎందరో విద్యార్థి అమరవీరుల తెగువతో విద్యార్థి లోకంలో తిరుగులేని శక్తిగా పిడిఎస్యు నిలిచిందని అన్నారు. విద్యారంగ సమస్యలపై రాజీలేని ఉద్యమాలను నిర్వహిస్తూ, సమాజంలో ఉన్న వివక్షతలపై జరిగిన, జరుగుతున్న పోరాటాల్లో భాగస్వామ్యం అవుతూ వస్తుందని అన్నారు. ఇంతటి చరిత్ర కలిగిన పిడిఎస్యు తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభలను వనపర్తి జిల్లా కేంద్రంలో అక్టోబర్ 28, 29, 30 తేదీలలో నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర కార్యవర్గం నిర్ణయించిందన్నారు.అందరికీ ఉచితంగా అందవలసిన విద్య కొందరికి కూడా అందడం లేదని, ప్రభుత్వ విద్యా సంస్థలు సమస్యలకు నిలయాలుగా మారాయని, వీటిని పరిష్కరించే నాథుడే కరువయ్యారని విమర్శించారు. నాణ్యమైన విద్య పేరుతో ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు విద్యను వ్యాపార సరుకుగా చూస్తూ వేలల్లో, లక్షల్లో ఫీజులు, డొనేషన్లు వసూళ్లు చేస్తున్నారని పేర్కొన్నారు. వీటిని నియంత్రణ చేయాల్సిన ప్రభుత్వం చోద్యం చూస్తున్నట్టు వ్యవహరిస్తూ ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థలకు విచ్చలవిడిగా అనుమతులు ఇస్తూ వాటి అభివృద్ధికి పరోక్షంగా మద్దతిస్తున్నారని వివరించారు.

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి



**మిర్యాలగూడ ఆగస్టు 16 (నినాదం)** సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండి తగు జాగ్రత్తలు తీసుకోవాలనీ మిర్యాలగూడ పట్టణ టూ టౌన్ ఏఎస్ఐ మట్టయ్య అన్నారు.శనివారం మిర్యాలగూడలోని ఎన్ఎస్పి క్యాంప్ మహిళా క్యాంటీన్ వద్ద సైబర్ నేరాలు, ప్రజలు సులువుగా మోసం పోవడంపై అవగాహన కల్పించారు.మీ ఫోన్లకు వచ్చే అనవసర మెసేజ్లు పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.సులువుగా డబ్బులు సంపాదించడం, తక్కువ కాలంలో ఎక్కువ డబ్బులు ఇస్తాం అనే వారి పట్ల జాగ్రతగా వుండాలని కోరారు. విద్యార్థులు పెడదోవ పట్టకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.ముఖ్యంగా గంజాయి,డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. హెడ్ కానిస్టేబుల్ బిక్కు నాయక్, కానిస్టేబుల్ సైదులు,రామయ్య పాల్గొన్నారు.

# అర్హులైన జర్నలిస్టులందరికి ఇండ్ల స్థలాలు

**-జర్నలిస్టు జేఏసీకి హామి ఇచ్చిన ఎమ్మెల్యే విజయరమణరావు**



పెద్దపల్లి ప్రతినిధి,ఆగస్టు16(నినాదం): జిల్లా కేంద్రంలోని పెద్దపల్లి ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులుగా పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులందరికి విడుతల వారిగా ఇండ్ల స్థలాలను ఇప్పిస్తామని పెద్దపల్లి ఎమ్మెల్యే సి.హెచ్.విజయరమణ రావు హామీ ఇచ్చారు. పెద్దపల్లి పట్టణం, మండల పరిధిలో పనిచేస్తున్న జర్నలిస్టులందరూ కలిసి జే.ఏ.సీ.గా ఏర్పాటు చేసుకున్నారు. జే.ఏ.సీ ఆధ్వర్యంలో శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేను కలిసి వర్కింగ్ జర్నలిస్టుల జాబితాతో పాటుగా పెద్దపల్లి ప్రాంతంలో ఉన్న ప్రభుత్వ స్థలాలకు సంబంధించిన సర్వే నెంబర్లతో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణరావు జర్నలిస్టుల ఇండ్ల స్థలాల పై సానుకూలంగా స్పందించారు. జిల్లా ఏర్పాటుకు ముందు నుంచి,జిల్లా ఏర్పాటు తరువాత కానీ అనేక సంవత్సరాలుగా జర్నలిస్టులు ఇండ్ల స్థలాల కోసం ప్రభుత్వానికి,ప్రజాప్రతినిధులకు వినతిపత్రాలు అందజేస్తున్నా పట్టాల పంపిణీకి మాత్రం నోచుకోలేదన్నారు. కానీ తమ ప్రజా ప్రభుత్వం, తాము జర్నలిస్టుల పట్ల సానుకూలంగా ఉన్నామన్నారు. పెద్దపల్లి ప్రాంత జర్నలిస్టులకు తప్పకుండా ఇండ్ల స్థలాలను ఇప్పిస్తామన్నారు. వెంటనే పెద్దపల్లి ఆర్డీవో బొద్దుల గంగయ్యకు ఫోన్ చేసి వారం రోజుల్లో పట్టణంలో ప్రభుత్వ భూములు ఎక్కడ ఉన్నాయో సర్వే నిర్వహించి నివేదిక అందజేయాలని ఆదేశించారు. అదేవిధంగా పట్టణంలో భూమి ఉండి ఇండ్లు నిర్మించుకోవాలనుకునే జర్నలిస్టులకు సైతం ఇందిరమ్మ ఇండ్లు కేటాయించడంతో పాటు,ఇంటి నిర్మాణం కోసం తన వంతు సహాయం చేస్తానని హామీ ఇచ్చారు. జర్నలిస్టులందరూ ఐక్యంగా కలిసి జర్నలిస్టుల సంక్షేమం కోసం కలిసిరావటం సంతోషకరమైన విషయన్నారు. ప్రభుత్వానికి ప్రజలకు జర్నలిస్టులు వారధిలా పనిచేస్తున్నారని,అటువంటి జర్నలిస్టుల సంక్షేమానికి తాము కట్టుబడి ఉన్నామన్నారు. ఈకార్యక్రమంలో జర్నలిస్టుల జే.ఏ.సీ సభ్యులు కొట్టె సదానందం, బొల్లబత్తుల రాజేందర్,గుడ్ల శ్రీనివాస్, అంకరి ప్రకాశ్,కేర్రి రమేష్,కాల్వ రమేష్, తిర్రి తిరుపతిరెడ్డి, పంది కుమార్, కొల్లూరి గోపాల్,బానాల రాజమల్లు, జెట్టి నరేష్,ఎర్రోజు వేణుగోపాల్, శిలారపు కిషన్, కేతిరెడ్డి పవన్, జంజిరాల లక్ష్మణ్,తిర్రి శంకర్, కత్తెర్ల తిరుపతి,బీర్ల రంజిత్,మర్రి సతీష్‌రెడ్డి, తూర్పాటి శ్రీనివాస్,తిర్రి సుధాకార్, కత్తెర్ల చందర్, మధు,సాబీర్ పాషా, దుర్గం లక్ష్మణ్,వీరమల్ల విద్యాసాగర్ నాగిశెట్టి శ్రీనివాస్,రాంబాబు,కొయ్యాడ తిరుపతి,వెంటకేష్,అంజి,ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే గుజ్జులను గజమాలతో సత్కరించిన మిట్టపల్లి,కడారి



**సుల్తానాబాద్, ఆగస్ట్ 16(నినాదం):** పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణ రెడ్డి పుట్టిన రోజును పురస్కరించుకొని బిజెపి శ్రేణులు కడారి అశోక్ రావు, మిట్టపల్లి ప్రవీణ్ కుమార్ లు సుల్తానాబాద్ మున్సిపల్ కేంద్రంలో శనివారం బి జెపి నాయకులు,కార్యకర్తలతో కలిసి గజమాల వే సి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సం దర్భంగా వారు మాట్లాడుతూ, వారు నిండు నూరే ళ్లు ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉం డాలని, రాబోయే కాలంలో భారతీయ జనతా పా ర్టీ అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు.

## వీరికి చెలిమే నీరే దిక్కు...!

**-వానాకాలమైన గిరిజనులకు తప్పని తాగునీటి కష్టాలు**

**-రెండు కిలోమీటర్లు కాలినడకన వెళ్లి నీటిని తెచ్చుకున్న దుస్థితి**

**-పట్టించుకోని పాలకులు**



**ఆసిఫాబాద్, ఆగస్టు 16 (నినాదం న్యూస్):** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా తిర్యాణీ మండలంలోని నాయకపు గూడ గ్రామంలోని వానాకాలమైన గిరిజనులను తాగునీటి కష్టాలు వెం టాడుతున్నాయి. రెండు కిలోమీట ర్లు కాలినడకన వెళ్లి..! వాగులో చెలిమే నీటి తెచ్చుకుంటున్నారు. గ్రామంలో 16 గిరిజన కుటుంబాలు ఉండగా. గత నాలుగు నెలలుగా గ్రామంలో ఉన్న మిషన్ భగిరథ మంచినిటి పథకాలు పనిచేయడం లేదు. మంచినీటి పథకాలకు మరమ్మతులు చేయించాలని పలుమార్లు పాలకుల దృష్టికి తీసుకెళ్లిన ఎవరు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో రోజు కాలినడకన రెండు కిలోమీటర్లు దూరంలో వెళ్లి వాగు చెలిమే తోడుకొని నీటి తీసుకోవచ్చి. తాగుతున్నామని చెబుతున్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి మా గ్రామానికి మంచినీటి సౌకర్యం కల్పించాలని కోరుతున్నారు.

## ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షానికి కూలిన ఇల్లు



**ఆసిఫాబాద్ , ఆగస్టు 16 (నినాదం న్యూస్):** కొమ్రంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా చింతలమానేపల్లి మండలం కర్జవెల్లి గ్రామంలోని ఎస్టీ కాలనీకి చెందిన నిరుపేద కుటుంబం అయిన పంగిడి తారక్క- లక్మాజి యొక్క ఇల్లు శనివారం ఉదయం నాలుగు గంటల సమయం లో ఈదురు గాలులతో కూడిన వర్షానికి పూర్తిగా కూలిపోవడం జరిగింది. పంగిడి తారక్క యొక్క భర్త గత కొన్ని నెలలుగా కొన్ని కారణాల వల్ల జైల్లో ఉంటున్నాడు. తమ పిల్లలను పోషించడం కోసం రోజు కూలి పనులు చేస్తే గాని జీవనం సాగిస్తున్నారు. వర్షానికి ఇల్లు కూలిన బాధితురాలు పంగిడి తారక్క మాట్లాడుతూ మళ్లీ కొత్తగా ఇల్లు నిర్మించుకోవాలంటే భర్త జైల్లో ఉన్నాడు. కూలి పనులు చేసే మా దగ్గర డబ్బులు లేవు, మళ్లీ వర్షం వస్తే మా పరిస్థితి అధ్వానంగా తయారైంది ,నిరుపేద కుటుంబంలో ఉన్న మా దీన పరిస్థితికి దయతలిసి మండల తాహసిల్దార్, జిల్లా ఉన్నతాధికారులు స్పందించి కూలిన ఇల్లుకు ఇంట్లో ధ్వంసం అయినా ద్విచక్ర వాహనము, ఇతర సామాగ్రి కి నష్టపరిహారం అందేలా చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

## ప్రధాన చౌరస్తానా.. పశువుల సంతనా



**మంథని, ఆగస్టు 16 (నినాదం):** మంథని ప్రధాన చౌరస్తా పశువుల సంతను తలపిస్తుంది. మున్సిపాలిటీ అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజానీకం తమ అసహనం వ్యక్తం చేస్తున్నారు. రానున్న రోజుల్లో ఇంకేదైనా పెద్ద ప్రమాదం జరిగినప్పుడు దానికి బాధ్యులు మున్సిపాలిటీ అధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుందనే విషయం వారు మరిచినట్లు ఉన్నారని చర్చించుకుంటున్నారు. మంథని పట్టణంలోని ప్రధాన కూడలి అంబేద్కర్ చౌరస్తాలో ఎప్పుడు రద్దీగా నిత్యం భారీ వాహనాలు, ప్రజలు నిత్యం రాకపోకలు సాగిస్తుంటారు. కానీ ఈ ప్రధాన చౌరస్తాను చూస్తుంటే మంథని మున్సిపాలిటీ యంత్రాంగం జవాబుదారు లేనితనం, నిర్వాహన చూస్తుంటే పశువుల సంతాను తలపిస్తుంది. అసలు ఈ ఆవుల మందలు ఎవరివి.? వీటికి యజమానులు ఎవరు.? వీటి పోషణ ఎవరు చూసుకుంటున్నారు.? అనేది మున్సిపల్ యంత్రంగానికి, మంథని ప్రజానీకానికి అంతుచిక్కని సమస్యగా మారింది. ఈ మున్సిపల్ యంత్రాంగం, అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తనట్లు, ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. ఇంతకుముందు ప్రధాన కూడలిలో అనేకమార్లు ప్రమాదం జరిగినప్పటికీ మున్సిపల్ యంత్రాంగం పట్టించుకోకపోవడం పై ప్రజలు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే సమస్యను పరిష్కరించాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

## మంత్రికి గౌరవం దక్కడం ప్రజలకు గర్వకారణం

**-బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి గోటికార్ కిషన్ జీ.**



**మంథని ఆగస్టు 16( నినాదం):** ఇండియాస్ 100 మోస్ట్ ఇన్ఫ్లూయె న్షియల్ పీపుల్ ఇన్ ఏఐ - 2025' జాబితాలో మన మంథని ఎమ్మెల్యే, రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఏడవస్థానంలో నిల్వడం మన మంథని నియోజకవర్గ ప్రజలకు గర్వ కారణమని పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ బీసీ విభాగం ప్రధాన కార్యదర్శి గోటికార్ కిషన్ జీ అన్నారు. తమ సమర్థవంతమైన నాయకత్వం, నూతన ఆవిష్కరణలకు ప్రోత్సాహిమిస్తూ భారత్ ను ఏఐ రంగంలో అగ్రగామిగా తీర్చి దిద్దేందుకు కృషి చేస్తున్న వ్యక్తులకు ఇందులో చోటు కల్పించాగా శ్రీధర్ బాబుకు చోటు దక్కడం అభినందనీయం అన్నారు.రాష్ట్ర పురోభివృద్ధిలో ప్రముఖ పాత్ర పోషిస్తు మన మంథని ఖ్యాతిని దశదిశలా చాటుతున్న మంత్రికి మనమంత అండగా నిల్వడంతోనే అది సాధ్యమయిందన్నారు. మంథని పై ప్రత్యేక దృష్టిసారించి విద్యారంగా న్ని, వైద్య రంగాన్ని, రవాణా రంగాన్ని ముందుకు తీసుకెళ్తున్న మంత్రికి ప్రత్యేక దన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. మంథని ప్రభుత్వ ధవాఖాన అభివృద్ధికి 25 లక్షలు, ఏడు కోట్ల నిధులతో గోదాముల నిర్మించుట, సోలార్ ప్లాంట్. ఐదు కోట్ల నిధులు శంకుస్థాపన చేసినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ రానున్న రోజుల్లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేస్తారని మంథని నియోజకవర్గాన్ని సర్వాంగ సుందరంగా తీర్చి దిద్దుతారని ఆయన అన్నారు.

## జిల్లాలో భారీ వర్షాలతో స్తంభించిన జనజీవనం





**ఆసిఫాబాద్, ఆగస్టు16 (నినాదం న్యూస్):** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో శుక్రవారం రాత్రి నుంచి కురుస్తున్న భారీ వర్షాలతో వాగులు వంకలు ఉప్పొంగి ప్రవహించడంతో పలు గ్రామాల రాకపోకలు నిలిచిపోయి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రెబ్బెన మండలం ఎన్టీఆర్ కాలనీలో పూర్తిగా నీరు చుట్టూ ముట్టడంతో కాలనీవాసులు జలదిగ్బంధంలో చిక్కుకుపోయారు. భారీ వర్షాలకు ప్రజలు బయటకు రాలేని పరిస్థితి నెలకొంది. కెరమెరి మండలంలోని అన్నాల్లి. లక్ష్మి పూర్. ఆసిఫాబాద్ మండలంలోనీ తుంపల్లి, అంకు సాపూర్ గ్రామ పంచాయతీ లో రవిచంద్ర కాలనీ నివాసం ఉంటున్న పార్చుకి చందు ఇంట్లో వర్షం పు నీరు చేరి నిత్య సరుకులు తడిసి ముద్దయింది.తదితర వాగు వంకలు ఉప్పొంగి ప్రవహించడంతో సుమారు 100 పైగా గ్రామాల రాకపోకలు నిలిచిపోయి. జనాలు తీవ్ర అవస్థలు పడ్డారు. అప్రమత్తమై పోలీసులు బ్రిడ్జి వద్ద రక్షణ చర్యలు చేపట్టారు. ప్రవాహం ఉన్న ప్రాంతాల్లో ప్రజలు వెళ్ళొద్దని హెచ్చరించారు.

## ప్రమాదవశాత్తు పశువుల పాక దగ్ధం




**మంథని ఆగస్టు 16 (నినాదం):** ముత్తారం మండలం ఇప్పలపల్లి గ్రామంలో తాని మొగిలి కి చెందిన పశువుల పాక కు గుర్తు తెలియని వ్యక్తులు తెల్లవారుజామున నిప్పు అంటించారు. అగ్నిమాపక శాఖ సిబ్బంది తెలిపిన వివరాల మేరకు శనివారం ఉదయం నాలుగు గంటలకు తమకు సమాచారం అందివ్వగా వెంటనే అప్రమత్తమైన అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకొని మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. ఈ ప్రమాదంలో వ్యవసాయ పనిముట్లు, టేకు కర్ర, ట్రాక్టర్ టైర్లు, నూతన ఇంటికి బిగించవలసిన తలుపులు పూర్తిగా కాలిపోయాయని తెలిపారు. వాటి విలువ సుమారు రెండు లక్షల వరకు ఉంటుందని అన్నారు. అలాగే గుడిసెలో ఉన్న ఎద్దులకు సైతం గాయాలు అయ్యాయి. సకాలంలో స్పందించి మంటలను అదుపులోకి తీసుకువచ్చిన ఫైర్ సిబ్బందికి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. పాత కక్షల తోనే గుడిసెకు నిప్పు అంటించారని గ్రామస్తులు చర్చించికుంటున్నారు.

## కొద్ది రోజులుగా కురిసే భారీ వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**అంతర్గాం తాసిల్దార్ తూము రవీందర్ పటేల్**

**లోతట్టు ప్రాంత ప్రజలు సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లాలి**



**గోదావరిఖని ఆగస్టు 16 (నినాదం):** పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం పెద్దంపేట్ గ్రామం గ్రామంలో పర్యటించిన అంతర్గాం తాసిల్దార్ తుమ్ రవీందర్ పటేల్ ప్రజలకు వివరిస్తూ గత కొద్ది రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు ముంపు గ్రామాలు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలపడం జరిగింది. ఈ సందర్భంగా అంతర్గాం తాసిల్దార్ తూము రవీందర్ పటేల్ మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ,రామగుండం శాసన సభ్యులు రాజ్ ఠాగూర్ ఆదేశానుసారం గత కొద్ది రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు ముంపు గ్రామాలు గ్రామాల పక్కన ఉన్నటువంటి చెరువులు వాగులు పొంగే ప్రమాదం పొంచి ఉంది. ప్రజలు అప్రమత్తంగా ఉండేలా చూడాలని సూచన మేరకు, అంతర్గాం తాసిల్దార్ తూము రవీందర్ పటేల్ పెద్దంపేట గ్రామం రాయదండి శివారు వద్ద ఉన్నటువంటి చెరువు వద్దకు వెళ్లి ఆ పక్కన ఉన్నటువంటి ఇండ్ల వద్ద ఉన్నటువంటి స్థానిక కుటుంబాలకు భారీ వర్షాల కారణంగా, చెరువు పక్కకు ఎవరు కూడా వెళ్ళవద్దని చేపలకు ఈతకుగాని వాగు పై నుండి బైకులు గాని వెళ్ళరాదని ఇలా వెళ్లడం వల్ల ప్రమాదాలకు గురి కావడం జరుగుతుందని అన్నారు. కావున ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకొని ఇబ్బంది కలవకుండా ఆపద రాకుండా చూసుకోవాలని వివరిస్తూ ఆ గ్రామంలోని ఆ పక్కన ఉన్నటువంటి కాలి నివాసుల సమస్యలు తెలుసుకొని వారి సమస్యలను వెంటనే రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాగూర్, పెద్దపల్లి జిల్లా కలెక్టర్ శ్రీ కోయార్షకి చెప్పి వారి సమస్య వెంటనే పరిష్కారం చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రవీందర్ పటేల్, డిప్యూటీ తాసిల్దార్ మల్యాల తిరుపతి ,ఇరిగేషన్ అధికారి శ్రీకాంత్, సతీష్, పంచాయతీ కార్యదర్శి సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా దివంగత ప్రధాని వాజ్ పాయ్ వర్ధంతి వేడుకలు



**పెద్దపల్లి,ప్రతినిధి,ఆగస్టు16(నినాదం) :** దివంగత మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపాయ్ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.వాజ్ పాయ్ వర్ధంతిని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలో శనివారం ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళీ అర్పించారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ, బలమైన, సంపన్నమైన సమాజాన్ని నిర్మించడానికి తన జీవితాంతం పని చేశారని తెలిపారు.అందుకే ఆయన నిజమైన భారతరత్న ఆయ్యారని అభిప్రాయం వ్యక్తం చేశారు.ఆయన అడుగుజాడల్లోనే ప్రస్తుత నరేంద్రమోదీ ప్రభుత్వం అద్భుత విజయాలను సాధిస్తోందని స్పష్టం చేశారు. వాజ్ పాయ్ ఆదర్శాలను యువత ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మండల అధ్యక్షులు రమేష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పర్వతాలు, సీనియర్ నాయకులు పోలసాని సంపత్ రావు,జిల్లా కౌన్సిల్ నెంబర్ కావేటి రాజగోపాల్, పట్టణ ప్రధాన కార్యదర్శి గుడ్ల సతీష్,మోసంపల్లి శ్రీధర్,పడాల శ్రీను,పడాల వీరేశం,నక్క శ్రీనివాస్,పోగుల రాజు,మధుకర్, అంజి,శివ,తదితరులు పాల్గొన్నారు.

## అభయ కృష్ణుని సన్నిధిలో అడ్లూరి



**ధర్మారం ఆగస్టు 16 (నినాదం) :** మండలంలోని నర్సింగాపూర్ గ్రామములో ఉన్న శ్రీ అభయ కృష్ణ ఆలయంలో కృష్ణాష్టమి పురస్కరించుకొని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ మైనారిటీ వికలాంగుల శాఖ మాత్యులు అడ్లురి లక్ష్మణ్ కుమార్ ఈరోజు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఆయనకు ముందుగా శ్రీశ్రీశ్రీ బ్రహ్మచారి ఆధ్వర్యంలో స్వాగతం పలికారు. పత్తిపాక నర్సింగాపూర్ మాజీ ఎంపిటిసి బద్దం అజయ్ పాల్ రెడ్డి మంత్రికి శాలువా కప్పి సన్మానించాడు అనంతరం అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి నా వంతు కృషి చేస్తానని అన్నాడు. అలాగే శ్రీకృష్ణుని ఆశీస్సులు లీలలు ఎల్లవేళలా మన అందరిపై ఉండాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నాను అని అన్నాడు లక్ష్మణ్ కుమార్. ఈ కార్యక్రమంలో మండల మార్కెట్ కమిటీ చైర్మన్ రూపుల నాయక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుపతిరెడ్డి. మాజీ ఎంపిటిసి బద్దం అజయ్పాల్ రెడ్డి మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి ఆలయ కమిటీ చైర్మన్ బద్దం సుధాకర్ రెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్ బద్దం గంగారెడ్డి సింగిల్ విండో డైరెక్టర్ లింగారెడ్డి గోపాల్ రెడ్డి నాగిరెడ్డి గుండా సత్యనారాయణ రెడ్డి గుండా వెంకట్ రెడ్డి స్వర్గం భూమేష్ గౌడుగు లక్ష్మణ్ ఎద్దు అంజయ్య చల్లగంగారెడ్డి కాంపల్లి హనుమంతు మల్లేశం మోహన్ రెడ్డి స్వామి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


## డ్రైనేజీలు అస్తవ్యస్తం.. రోడ్డుపై పారుతున్న మురికి నీరు



మంథని టౌన్ ఆగస్టు 16 (నినాదం): మంథని మునిసిపల్ పరిధిలోని చైతన్యపురి కాలనీలో పారిశుధ్యం అస్తవ్యస్తంగా మారిందని డ్రైనేజీ సరిగా లేక పోవడంతో రోడ్డుపై మురికి నీరు చేరి నిల్వ ఉండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని భారతీయ జనతా పార్టీ మంథని పట్టణ అధ్యక్షుడు సబ్బని సంతోష్ ఆరోపించారు. శనివారం ఆయన స్థానిక బిజెపి నాయకులతో కలిసి చైతన్యపుర కాలనీని సందర్శించి అక్కడి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అధికారులు రోడ్లు మాత్రమే నిర్మించి డ్రైనేజీలు మర్చిపోయారని అన్నారు.ఈ కాలనీలో 90% ఇండ్లకు డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేదని చిన్నపాటి వర్షానికి వర్షపు నీరు ,మురికి నీరు రోడ్డుపైన ప్రవహిస్తున్న దృశ్యాలు ఇక్కడ అడుగడుగునా కనిపిస్తున్నాయని అన్నారు. అంతేకాకుండా ప్రతి ఇంటి చుట్టూ చెరువులను తలపించేలా నీరు చేరడంతో ఈగలు ,దోమలు ,పిచ్చి మొక్కలతో అత్యంత దారుణమైన పరిస్థితి ఇక్కడ నెలకొని ఉందని ఆయన తెలిపారు. మురికి నీరు నిల్వ ఉండడంతో చుట్టుపక్కల నివసిస్తున్న వారు తీవ్ర ఇబ్బందులను పడుతున్నారని అన్నారు.మురికి నీరు నిల్వ ఉండడంతో పరిసరాలు దుర్గంధభరితంగా మారుతు న్నాయని అన్నారు. అసలే వర్షాకాలం సీజన్ ప్రారంభం కావడంతో ప్రజలు సీజనల్ వ్యాధుల బారిన పడే ప్రమాదం పొంచి ఉందని దోమలు, ఈగల బెడదతో మరింత ఇబ్బంది పడే పరిస్థితి ఉందన్నారు. అలాగే పాఠశాలకు వెళ్లే పిల్లల సైతం ఈ మురికి నీరు ప్రవహిస్తున్న రోడ్డుపై నుండే వెళ్తున్నారని ఇంత దారుణమైన పరిస్థితి ఇక్కడ ఉన్న ఏ నాయకుడు గాని, ఏ అధికారి గానీ ఇక్కడ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్న నాదుడే లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు..ఇప్పటికైనా నాయకులు, మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించి పట్టణంలోని మిగతా వార్డుల లాగా ఈ కాలనీలో ప్రతి ఇంటికి డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయాలని, అలాగే దోమల నివారణకు తగిన చర్యలు తీసుకోవాలని మురికి నీరు రోడ్డు పై ప్రవహించకుండా రోడ్డు హైట్ పెంచాలని డిమాండ్ చేశా రు. లేనిపక్షంలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ గెలిచి ఈ సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తుందని ఆయన ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఈసంపల్లి కొమురయ్య, సామల అశోక్, పార్వతి విష్ణు, కాలనీవాసులు పాల్గొన్నారు.


## శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా ప్రత్యేక పూజలు చేసిన కందుల

**-బిజెపి ఇంచార్జ్ కందుల సంధ్యారాణి**



**గోదావరిఖని ఆగస్టు 16 (నినాదం):** శ్రీ కృష్ణ జన్మాష్టమిని పురస్కరించుకొని ఈ రోజు మార్కండేయ కాలనీలోని శ్రీకృష్ణ టెంపుల్ నందు భక్తిశ్రద్ధలతో బిజే పి రామగుండం ఇంచా ర్జి కందుల సంధ్యారాణి - పోచం దంపతులు ప్రత్యేక పూజా కార్యక్ర మాలు నిర్వహించారు.ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసి పోయి, శ్రీకృష్ణుని జన్మోత్సవం వైభవంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా ఆలయానికి విచ్చేసిన బీజేపీ నాయకులు శ్రీమతి కందుల సంధ్యారాణి మరియు పోచం దంపతులను ఆలయ కమిటీ తరపున శాలువాతో ఘనంగా సన్మానించారు. వారి ఆధ్యాత్మిక చైతన్యం, సేవా దృక్పథాన్ని కమిటీ సభ్యులు అభినందించారు.ఆలయ అభివృద్ధిలో వారి సహకారం కోసం కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఎన్టీపీసీ కాజీపల్లి గ్రామంలో నిర్వహించిన బొడ్రాయి ప్రతిష్టాపన కార్యక్రమంలో కందుల సంధ్యారాణి గారు హాజరై పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. గ్రామీణ ప్రజలతో కలిసిమెలిసి ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.

## ప్రాజెక్ట్ 3 గేట్లు ఎత్తివేత -3.029 క్యూసెక్కుల నీటి విడుదల



**ఆసిఫాబాద్, ఆగస్టు 16 (నినాదం న్యూస్):** కొమురం భీం ప్రాజెక్టుకు జలకళ సంతరించుకుంది. నిన్న రాత్రి నుంచి ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలతో కొమురం భీం ప్రాజెక్టుల్లోకి భారీ వరద నీరు వచ్చి చేరింది. దీంతో శనివారం అధికారులు ప్రాజెక్టు లోని 3 గేట్లు ఎత్తి నీటిని కిందికి వదిలారు. ప్రాజెక్టు నీటి మట్టం 243 మీటర్లు కాగా.. ప్రస్తుతం 237.10 మీటర్లకు చేరటంతో అధికారులు ప్రాజెక్టు 0.5 మీటర్లు మేర 3 గేటు ఎత్తి 3.029 క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నారు. దీంతో దిగువ ప్రాంతాల్లో గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రాజెక్టు అధికారులు హెచ్చరికలు జారీ చేశారు.

## రేవంత్ రెడ్డి సర్కారు నిరుపేదలకు పెద్ద దిక్కుగా వ్యవహరిస్తుంది

**ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్**

**ప్రజా శ్రేయస్సు కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం**

**లబ్ధిదారులకు చెక్కులు, తెల్ల రేషన్ కార్డులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే**




**గోదావరిఖని ఆగస్టు 16 (నినాదం):** అంతర్గాం మండలం కుందనపల్లి గ్రామపంచాయతీ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్, వారి సతీమణి మనాలి ఠాగూర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కల్యాణ లక్ష్మి ఐదుగురికి, షాదీ ముబారక్ ఇద్దరికీ, తెల్ల రేషన్ కార్డులు 25 మంది లబ్దిదారులకు ఆయన పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కోట్లాది రూపాయల వ్యయంతో గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారం భించేందుకు శ్రీకారం చుడుతున్నట్లు ఆయన తెలిపారు. ప్రధానంగా గ్రామంలో స్ట్రీట్ లైట్స్, సిసి రోడ్లు, డ్రైనేజీలు నిర్మాణాలు అభివృద్ధి పనుల తో పాటు ఐదు లక్షల నిధులతో గ్రామపంచాయ తీ భవన నిర్మాణాలు చేపడతామని అన్నారు. అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్లతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తున్నామని పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి సర్కారు నిరుపే దలకు పెద్ద దిక్కుగా వ్యవహరిస్తుందని అన్నారు. ఎక్కడ ఎవరికీ ఇబ్బందులు వచ్చిన వెంటనే ప్రభు త్వ అధికారులు, తన దృష్టికి తీసుకువచ్చి సమస్యలను పరిష్కరించుకోవాలని గ్రామస్తులకు సూచించారు.మండల తహసిల్దార్ రవీందర్ పటేల్, అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.పెద్దంపేటలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 32 మంది పేదలకు తెల్ల రేషన్ కార్డులు, కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు

## ఎడ్లబండి ఎక్కిన బైక్



**ఆసిఫాబాద్, ఆగస్టు 16 (నినాదం న్యూస్):** రోడ్డు పై వెళ్లాల్సిన బైక్ ఎడ్లబండి ఎక్కింది. కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా చింతలమానేపల్లి మండలం గూడెం గ్రామ పంచాయతీ పరిధిలోని శివ పెల్లి గ్రామానికి వెళ్లే రోడ్డు అంతా బురద మాయం కావడంతో బైక్ ని ఇలా ఎడ్లబండి ఎక్కించి తీసుకెళ్లారు. నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా జిల్లాలోని చాలా మారుమూల ఇదే పరిస్థితి నెలకొంది.

# అధికారులు అప్రమత్తంగా ఉండాలి

### మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



**ఖమ్మం ప్రతినిధి ఆగస్టు 16 (నినాదం) :** మున్నేటికి ఎగువ ప్రాంతంలో భారీ వర్షాలు కురుస్తుండటంతో మున్నేరుకి వరద ముప్పు పొంచి ఉందని ప్రస్తుతం ఖమ్మం వద్ద మున్నేరు 14.75 అడుగుల మేర ప్రవహిస్తోందిని ఎటువంటి సమస్య రాకుండా అధికార యంత్రాంగం అంతా అప్రమ త్తంగా ఉండాలనీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అదేశించారు. పునరా వాస కేంద్రాలు ఏర్పాటు చేసి ముంపుకు గురి అయ్యే ప్రాంతాలను గుర్తించి ఆయా ప్రాంతాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించా లని, పునరావాస కేంద్రాల వద్ద అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలి. మున్నేరు పరివాహక ప్రాంతంలో ఉన్న 12 డివిజన్ల లో ప్రజలకు అవసరమైన అత్యవసర తక్షణ సహాయం అందించాలనీ తుమ్మల జిల్లా కలెక్టర్, ఉన్నతాధికారులను అదేశించారు

# వర్షపు నీరు నిల్వకుండా చూడాలి


**రానున్న 2 రోజులు అప్రమత్తంగా ఉండాలి**
**నగరంలో పలు ప్రాంతాలు పరిశీలించిన కలెక్టర్ పమేలా సత్పతి**



కరీంనగర్, ఆగస్టు 16(నినాదం) : భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు ఇబ్బంది పడకుండా రోడ్లపై, ఖాళీ స్థలాల వద్ద వర్షపు నీరు నిలవకుండా చర్యలు తీసుకోవాలని, భారీ వర్షాల సూచన నేపథ్యంలో రానున్న రెండు రోజులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ పమేలా సత్పతి.. అధికారులను ఆదేశించారు. వరద నీరు నిలిచే అవకాశం ఉన్న జిలా కేంద్రంలోని కట్టరాంపూర్ పరిధిలోని గౌతమినగర్, అలుగునూర్ చౌరస్తాలను శనివారం నగరపాలిక కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, డీఆర్ఎఫ్(డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్) సిబ్బందితో కలిసి పరిశీలించారు. గౌతమినగర్ లో డ్రైనేజీ లేక రోడ్డుపై, ఖాళీ స్థలాల్లో వరద చేరుతుంది. దీంతో భూముల యజమానులు అభ్యంతరం తెలుపగా.. ప్రజలకు , వాహనదారులకు ఇబ్బంది లేకుండా వరద వెళ్లేలా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. వర్షాల వేళ నిత్యం అప్రమత్తంగా ఉంటూ.. నాలాలు శుభ్రం చేసి రోడ్లపై చెత్తాచెదారం లేకుండా చూడాలని పేర్కొన్నారు. మునిసిపల్, రెవిన్యూ, పోలీస్, ఆర్ అండ్ బి, విద్యుత్, పంచాయతీరాజ్ ఇరిగేషన్ శాఖ అధికారులు రానున్న రెండు రోజుల్లో మరింత అప్రమత్తంగా ఉండాలని అన్నారు. సమన్వయంతో వర్షాల వల్ల ఎదురయ్యే సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. వారి వెంట మున్సిపల్ డీఈ వెంకటేశ్వర్లు, టౌన్ ప్లానింగ్ ఏసీపీ శ్రీధర్, డీఆర్ఎఫ్ సిబ్బంది రెవెన్యూ అధికారులు తదితరులు ఉన్నారు.



# నయాగర బొగత పర్యాటకుల ఫిదా




ములుగు జిల్లా వాజేడు మండలం చీకుపల్లి అటవీ ప్రాంతంలోని తెలంగాణ నయాగర బొగత జల పాతం వద్ద పర్యాటకుల సందడి నెలకొన్నది. ఎగువ అటవీ ప్రాంతాల నుంచి వరద నీరు భారీగా వచ్చి చేరుతు న్నది. దీంతో జలపాతం అందాలకు పర్యాట కులు ఫిదా అవుతున్నారు. శనివారం సెలవు రోజు కావడంతో పర్యాటకులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. దీంతో పరిసర ప్రాంతాలు కోలాహలంగా మారాయి. పట్టణ ప్రాంతాల నుంచి బోగతకు వచ్చిన పర్యాటకులు స్నేహితులు, కుటుంబ సభ్యులతో కలిసి వ్యూ పాయింట్ వద్ద సెల్ఫీలు, ఫొటోలు దిగి ఎంజాయ్ చేశారు.

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో (నినాదం)**

# వైభవంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు

**ఆకట్టుకున్న చిన్నారుల కృష్ణుడు, గోపికల వేషధారణ**
**గ్రామాల్లో ఉట్ల సంబురం**





**హుజూర్ నగర్,ఆగస్టు 16,(నినాదం):** సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల వ్యాప్తంగా కృష్ణాష్టమి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. వేడుకల సందర్భంగా భక్తులు కృష్ణమందిరానికి చేరుకొని ప్రత్యేక దర్శనం చేసుకు న్నారు. శ్రీకృష్ణుడికి డోలారోహ ణము, శ్రీకృష్ణతులాభారం నిర్వహించారు. చిన్నా రులు శ్రీకృష్ణుడి వేషధారణలతో పూజలకు హాజరయ్యారు. నూకల రాంరెడ్డి కుమారుడు గగన్ రెడ్డి,కుమార్తె అనన్య,నూకల గోపిరెడ్డి కుమార్తె ఆరాధ్య చిన్నారులు కృష్ణుడు,గోపికల వేషధారణలు ఆకట్టుకు న్నాయి. సాయంత్రం పల్లెపల్లెనా వీధివీధిన ఉట్లు కొట్టే కార్యక్రమంలో ప్రజలు ఉత్సాహంగా పాలు పంచుకున్నారు.

# పెరుగుతున్న ధర్మపురి గోదావరిని పరిశీలించిన కలెక్టర్

**అధికారులు అప్రమత్తంగా ఉండాలన్న కలెక్టర్**




**జగిత్యాల ప్రతినిధి, ఆగస్టు 16 ( నినాదం) :** భారీ వర్షాలతో గోదావరి నది ప్రవాహం పెరుగు తున్న నేపథ్యంలో అధికారులు అప్రమత్తం ఉండాలని, ముందు జాగ్రత్తలు తీసుకోవాలని జగి త్యాల జిల్లా కలెక్టర్ అన్నారు. శనివారం ధర్మపురి గోదావరి నదితో పాటు వివిధ ప్రాంతాల్లో నీటి ప్రవాహం పెరిగే ప్రాంతాల్లో కలెక్టర్ పరిశీలిం చారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ధర్మపురిలో భక్తులు జాగ్రత్తగా స్నానాలు చేయాలని, వర్షాల వల్ల ఇబ్బందులు పడకుండా చూసుకోవాలని సూచించారు జిల్లాలో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చ రించిన నేపథ్యంలో అధికారులంతా అప్రమత్తంగా ఉండాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఆదేశాలు జారీ చేశారు. మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీఓలు, ఫీల్డ్ ఆఫీసర్లు, సిబ్బందిని అప్రమ త్తంగా చేస్తూ నిత్యం ఫీల్డ్ లోనే ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. 24 గంటలూ అందుబాటులో ఉండాలన్నారు. జగిత్యాల రూర ల్ మండలంలోని అనంతారంలో లెవెల్ వంతెన, నేరెళ్లలోలో లెవన్ వంతెన, సారంగా పూర్ మండలం రెచపల్లి ప్రాంతాలను సందర్శించి పరిస్థితిని సమీక్షించారు. ఈ సందర్భంగా అధికా రులకు కీలక సూచనలు చేశారు. విద్యుత్, రెవె న్యూ, పోలీసు, ఆర్అండ్ బీ, పంచాయితీరాజ్, ఇరిగేషన్ శాఖలను సమన్వయం చేసుకుంటూ ప్రమాదకరంగా ఉండే నాలాలను గుర్తించి ముం దస్తు చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని హెడ్ క్వార్టర్ ప్రాంతాలను వదిలిపెట్టి వెళ్లకూడదని, అప్రమత్తంగా లేకుంటే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పాఠశాలలు, హాస్టల్స్తో పాటు శిథిలావస్థకు చేరిన భవనాలను గుర్తించి ఖాళీ చేయించాలని, పురాతన భవనాల్లోని సాధారణ పౌరులను కూడా సురక్షిత భవనాలకు తరలించాలన్నారు. ప్రమాదరంగా ఉన్న చెరువులు, ప్రాజెక్టులను పరిశీలించి లీకేజీలు ఉంటే గుర్తించి వెంటనే గుర్తించి మరమ్మతులు చేపట్టాలని ఆదేశించారు. షార్ట్ సర్క్యూట్ జరగకుండా విద్యుత్ శాఖ అధికారులను అప్రమత్తం చేయాలన్నారు. రోడ్లపై విరిగిన చెట్లను ఎప్పటికప్పుడు తొలగించాలని, భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు, సిబ్బంది పూర్తి స్థాయిలో ఫీల్డ్ లో ఉండాలని కలెక్టర్ సూచించారు. జగిత్యాల కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని, ప్రమాదకర పరిస్థితి తలెత్తితే టోల్ ఫ్రీ నెంబర్ 966623438 కు సమాచారం అందించాలని పేర్కొన్నారు. ఈ మేరకు ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కంట్రోల్ రూమ్ సేవలు 24 గంటలు అందుబాటులో ఉంటుందని పేర్కొన్నారు. జిల్లా, మండల స్థాయి అధికారులు తమ తమ కార్యాలయాల్లో అందుబాటులో ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల రెవెన్యూ డివిజనల్ అధికారి మధుసూదన్ ధర్మపురి మండల తహసిల్దార్ శ్రీనివాస్, ధర్మపురి సిఐ ఎస్ఐ సంబంధిత అధికారులు పాల్గొన్నారు

NINADAM CINEMA

# చిరంజీవి బర్త్‌డేకు విశ్వంభర టీజర్ విడుదల

### ఆసక్తిగా ఎదురు చూస్తున్న అభిమానులు




మెగాస్టార్ చిరంజీవి ప్రస్తుతం రెండు సినిమాలతో బిజీగా ఉన్నారు. అందులో విశ్వంభర భారీ బడ్జెట్ తో వస్తోంది. వశిష్ట డైరెక్షన్ లో వస్తున్న ఈ సినిమాను సోషియో ఫాంటసీ థ్రిల్లర్ గా తీసుకొస్తున్నారు. జెట్ స్పీడ్ తో షూటింగ్ జరుగుతోంది. త్వరలోనే రిలీజ్ కాబోతున్న ఈ సినిమా నుంచి భారీ అప్డేట్ రాబోతోంది. మూవీ టీజర్ ను ఇప్పటికే కట్ చేసినట్టు- తెలుస్తోంది. ఆగస్టు 22న చిరంజీవి పుట్టినరోజు సందర్భంగా టీజర్‌ను రిలీజ్ చేస్తున్నట్టు- తెలుస్తోంది. త్వరలోనే రిలీజ్ డేట్ ను ప్రకటించబోతున్నారు. ఇప్పటికే ఆర్ ఆర్ కూడా కంప్లీట్ అయిపోయిందంట. గతంలో వచ్చిన ఫస్ట్ గ్లింప్స్ పై కొన్ని విమర్శలు వచ్చాయి. వీఎఫ్ ఎక్స్ వీక్ గా ఉందనే ప్రచారం జరిగింది. అందుకే ఈసారి ఎలాంటి విమర్శలకు తావు లేకుండా చూస్తున్నారంట. వశిష్ట అన్నిరకాల జాగ్రత్తలు తీసుకున్న తర్వాతనే మెగా ఫ్యాన్స్ మెచ్చే విధంగా టీజర్‌ను కట్ చేయించినట్టు తెలుస్తోంది. చిరంజీవి కెరీర్ లోనే భారీ బడ్జెట్ తో వస్తున్న ఈ సినిమాను యూవీ క్రియేషన్స్ నిర్మిస్తోంది. త్రిష, అషికా రంగనాథ్ హీరోయిన్లుగా చేస్తున్నారు. కీరవాణి మ్యూజిక్ అందిస్తున్నారు. ఈ సినిమాలో చిరంజీవి పాత కాలం నాటికి వెళ్లే సీన్స్ కూడా ఉంటయాంటున్నారు. వింటేజ్ చిరు లుక్ గురించి ఇప్పటికే చర్చ జరుగుతోంది. కాబట్టి చిరంజీవి లుక్ ఈ సినిమాలో మరింత ఇం-టె-స్ట్ ను పెంచే అవకాశాలు ఉన్నాయి. ఈ టీజర్ తో మెగా ఫ్యాన్స్ ను సంతృప్తి పరిచేసి మూవీపై భారీగా అంచనాలు పెంచాలని చూస్తున్నారు. సెప్టెంబర్ లోనే మూవీ రిలీజ్ అవుతుందనే టాక్ మొన్నటి వరకు నడిచింది. కానీ ఇప్పుడు అక్టోబర్ కు షిఫ్ట్ అయిందనే వాదనలు వినిపిస్తున్నాయి.

# త్వరలోనే నాగ్ కొత్త సినిమా ప్రకటన



చిరంజీవి, వెంకటేష్, బాలకృష్ణ సరికొత్త రికార్డులు సృష్టిస్తుంటే.. కింగ్ నాగార్జున మాత్రం గట్టి కంబ్యాక్ కోసం కష్టపడుతున్నారు. 2022లో వచ్చిన బంగార్రాజు తర్వాత నాగ్ పెద్దగా హిట్ చూడలేదు. బ్రహ్మాస్త్ర హిట్ అయినప్పటికీ అది రణబీర్, అమితాబ్ బచ్చన్ ఖాతాలోకి చేరిపోయింది. ఆ తర్వాత వచ్చిన ది గోస్ట్ బాక్సాఫీస్ దగ్గర బోల్తా కొట్టగా.. నా సామి రంగా పర్లేదనిపరచింది. కింగ్ హీరోగా కాస్త బ్రేక్ ఇచ్చి.. సపోర్టింగ్ అండ్ స్పెషల్ రోల్స్‌కు షిఫ్టయ్యారు. నాగార్జున ఇటీ-వలే ధనుష్ 'కుబేర'తో ప్రేక్షకుల్ని అలరించారు. ప్రస్తుతం రజనీకాంత్ 'కూలీ'తో థియేటర్లలో సందడి చేస్తున్నారు. ఈ సినిమాలో నాగ్ విలన్‌గా నటించారు. అయితే కింగ్ కొత్త సినిమా విషయంలో మాత్రం క్లారిటీ- రావడం లేదు. కానీ ఇప్పటికే నాగ్ కొత్త సినిమాపై గట్టిగా కసరత్తులు చేస్తున్నారు. ఈసారి ఆయన తమిళ దర్శకుడితో మైల్‌స్టోన్ మూవీ చేయబోతున్నట్టు-గా తెలుస్తోంది. 'రా.కార్తీక్' దర్శకత్వంలో నాగార్జున సినిమా చేయబోతున్నారు. ఈ ప్రాజెక్ట్‌ను 'కింగ్ 100' వర్కింగ్ -టైటిల్‌తో మొదలు పెట్టబోతున్నారు. తాజా అప్డేట్ ప్రకారం.. ఈ చిత్రాన్ని నాగార్జున పుట్టినరోజు సందర్భంగా ఈ నెల 29న ప్రకటించనున్నట్లు సమాచారం. దీనికోసం ఇప్పటికే ఓ లుక్‌ను కూడా సిద్ధం చేసినట్లు- తెలుస్తోంది. అన్నపూర్ణ స్టూడియోను ప్రారంభించి 50 ఏళ్లు అవుతున్న సందర్భంగా ఈ ప్రాజెక్ట్‌ను నాగ్ తమ సంస్థలోనే స్వయంగా నిర్మించనున్నారట. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ వర్క్ జరుపుకుంటు-న్న ఈ సినిమా షూటింగ్ త్వరలోనే మొదలుకానుందని సమాచారం.

# త్వరలో ఆఫ్రికాకు రాజమౌళి

### అక్కడే కీలక సన్నివేశాల చిత్రీకరన



మహేష్ బాబు హీరోగా రాజమౌళి దర్శక త్వంలో రూపొందుతున్న సినిమాపై ఆసక్తికం మైన అప్‌డేట్స్ వచ్చాయి. మహేష్ బాబు పుట్టినరోజు సందర్భంగా రాజమౌళి స్వయం గా ఈ సినిమా గురించి కొన్ని విషయాలు వెల్లడించారు. కేవలం కొన్ని ప్రెస్ మీట్‌లు లేదా అప్‌డేట్స్ ద్వారా సినిమా కథాంశాన్ని పూర్తిగా వివరించలేమని రాజమౌళి స్పష్టం చేశారు. సినిమా గురించి అప్పటికప్పుడు ఏది అప్‌డేట్ ఇవ్వాలో అదే ఇస్తామని తెలిపారు. దక్షిణాఫ్రికాలో ఇటీ వల జరిగిన అల్లర్ల కారణంగా అక్కడ ప్లాన్ చేసిన షూటింగ్ వాయి దా పడింది. సెప్టెంబర్ రెండో వారంలో సౌత్ ఆఫ్రికాలో షూటింగ్ ప్రారంభమయ్యే అవకాశాలు ఉన్నాయి. సౌత్ ఆఫ్రికా షెడ్యూల్ ఆలస్యం కావడంతో, ఈ మధ్య హైదరాబాద్‌లోనే హీరోయిన్‌తో కొన్ని కీలక సన్నివేశాలను షూట్ చేశారు. రాజమౌళి. బాడీ ట్రాన్స్ఫ ర్మేషన్ మీద మహేష్ ఫోకస్ పెట్టాడు. ఈ సినిమా మహేష్ బాబు కెరీర్‌లోనే ఒక మైలురా యిగా నిలిచిపోతుందని, రాజమౌళి స్థాయికి తగ్గట్టుగా భారీ బడ్జెట్‌తో, గ్రాండ్ విజువల్స్‌తో తెరకెక్కుతుందని అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.



# పూజా హెగ్డేను వెంటాడుతున్న బ్యాడ్‌లక్

ఒకప్పుడు తెలుగు చిత్ర పరిశ్రమలో అగ్ర కథానాయికగా వెలిగిన పూజా హెగ్డే, ప్రస్తుతం సరైన హిట్ కోసం కష్టాలు పడుతున్నారు. 'అల వైకుంఠపురములో' వంటి బ్లాక్‌బస్టర్ తర్వాత ఆమె నటించిన చాలా సినిమాలు ఆశించిన స్థాయిలో విజయం సాధించలేకపోయాయి. దీంతో ఆమెకు బ్యాడ్ లక్ వెంటాడుతోందని సినీ వర్గాలు చెబుతున్నాయి. అల వైకుంఠపురములో తర్వాత పూజా నటించిన సినిమాలు వరుసగా నిరాశ పరిచాయి. అఖిల్‌తో చేసిన 'మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్', ప్రభాస్‌తో చేసిన 'రాధే శ్యామ్', విజయ్‌తో చేసిన 'బీస్ట్', రామ్ చరణ్‌తో చేసిన 'ఆచార్య' సినిమాలు బాక్సాఫీస్ వద్ద చతికిలపడ్డాయి. తెలుగులోనే కాకుండా బాలీవుడ్‌లో కూడా ఆమెకు కలిసి రాలేదు. 'సర్కస్' , దేవా, 'కిసీ కా భాయ్ కిసీ కా జాన్' చిత్రాలు కూడా విమర్శకుల నుంచి, ప్రేక్షకుల నుంచి ప్రతికూల స్పందన పొందాయి. అంతేకాకుండా, తమిళ నటుడు సూర్యతో చేసిన 'రెట్రో' కూడా నిరాశనే మిగిల్చింది. తాజాగా, ఆమె స్పెషల్ సాంగ్ చేసిన 'కూలీ' చిత్రం కూడా ఆశించిన స్థాయిలో ప్రేక్షకులను మెప్పించలేకపోయింది. ఈ సినిమాలో 'మోనికా' పాటలో ఆమె డ్యాన్స్ అందరినీ మెప్పించినప్పటికీ, సినిమాలో ఆ పాట ప్లేస్‌మెంట్ సరిగా లేకపోవడంతో ప్రేక్షకులు నిరాశపడ్డారు. దీనిపై సోషల్ మీడియాలో ట్రోలింగ్ కూడా జరిగింది. ఈ వరుస పరాజయాలు పూజా హెగ్డే కెరీర్‌పై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. తిరిగి ఫామ్‌లోకి రావడానికి ఆమెకు ఒక పెద్ద హిట్ ఎంత అవసరమో ఈ పరాజయాలు స్పష్టం చేస్తున్నాయి. ఆమె చేతిలో విజయ్ జన నాయగన్ సినిమా ఒక్కటే ఉంది. మరి భవిష్యత్తులో ఆమె లక్ ఎలా ఉంటుందో చూడాలి.

# బెంగాల్ ఫైల్స్ ట్రైలర్ విడుదల

దీ కశ్మీర్ ఫైల్స్', 'ది తాష్కెంట్ ఫైల్స్' వంటి వివాదాస్పద చిత్రాలతో గుర్తింపు పొందిన దర్శకుడు వివేక్ రంజన్ అగ్నిహోత్రి దర్శకత్వంలో వస్తున్న తాజా చిత్రం ది బెంగాల్ ఫైల్స్. ఈ సినిమాను అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ పతాకంపై అభిషేక్ అగర్వాల్ నిర్మిస్తున్నారు. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం సెప్టెంబర్ 5న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో చిత్రయూనిట్ మూవీ నుంచి ట్రైలర్‌ను విడుదల చేసింది. అభిషేక్ అగర్వాల్, పల్లవి జోషి సహనిర్మాతలుగా వ్యవహరించిన ఈ చిత్రంలో మిథున్ చక్రవర్తి, అనుపమ్ ఖేర్, పల్లవి జోషి, గోవింద్ నామ్‌దేవ్ వంటి ప్రముఖ నటులు కీలక పాత్రల్లో నటించారు.




# రామయాణంలో నాది హనుమత్ పాత్ర

### చాలి చిలిపిగా, అల్లరిగా ఉంటుందన్న సన్నీ డియోల్



బాలీవుడ్ నుంచి మోస్ట్ ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్‌లలో ఒకటి 'రామాయణ' దాదాపు రూ.4000 కోట్ల బడ్జెట్‌తో రాబోతున్న ఈ చిత్రం 45కి పైగా భాషల్లో విడుదల కాబోతుంది. ఇక ఈ సినిమాలో రాముడిగా రణ్‌బీర్ కపూర్ నటించబోతుండగా.. సాయిపల్లవి సీత పాత్రలో నటిస్తుంది. రావణుడిగా కన్నడ స్టార్ హీరో యష్. హనుమంతుడిగా సన్నీ డియోల్, లక్ష్మణుడిగా రవి దూబే తదితరులు నటించబోతున్నారు. అయితే ఈ సినిమాలో తన పాత్రకు సంబంధించి తాజాగా ఆసక్తికర విషయాలను పంచుకున్నాడు నటుడు సన్నీడియోల్. ఈ చిత్రంలో హనుమంతుడి పాత్ర పోషిస్తున్నందుకు చాలా ఆనందంగా ఉంది. ఈ రోల్ చాలా సరదాగా అల్లరిగా ఉండడంతో పాటు ఉత్సాహంగా ఉంటుందని సన్నీ తెలిపాడు. నా పాత్రకు సంబంధించి త్వరలోనే షూటింగ్ ప్రారంభంకానుంది. ఇలాంటి పాత్రలు చాలా సవాలుతో కూడుకున్నవని అందులో పూర్తిగా లీనమై నటించాలని సన్నీ అభిప్రాయపడ్డారు. ప్రేక్షకులకు ఒక గొప్ప సినిమాటిక్ అనుభూతిని పంచడానికి చిత్రబృందం నిరంతరం శ్రమిస్తోందని ఆయన తెలిపారు. హాలీవుడ్ సినిమాల స్థాయికి ఏమాత్రం తగ్గకుండా ఈ సినిమాను రూపొందిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. రామాయణం లాంటి మహాకావ్యాన్ని ఎన్నిసార్లు తెరకెక్కించినా కొత్తగానే ఉంటుందని, ఈ సినిమాతో ప్రపంచమంతా రామాయణం గొప్పతనాన్ని మరోసారి తెలుసుకుంటుందని సన్నీ డియోల్ ధీమా వ్యక్తం చేశారు.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 8333068787